సంచలన వార్తా పత్రిక

లీడర్

SANCHALANA VAARTHA PATRIKA LEADER

సోమవారం • 7 జనవరి 2019 । సంపుటి : 21 సంచిక : 163 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00

Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

Read / Share / Follow

www.leaderepaper.com

www.facebook.com/leaderramanamurthy/

www.twitter.com/leaderramanamurthy/



ఎన్ఐఏ దగ్గర బాబు

పప్పులుడకవు



జగన్‌పై హత్యాయత్నం కేసులో విచారణ ప్రారంభించిన ఎన్ఐఏ

సుప్రీం అప్పీలుకు ఛాన్స్ లేదు ?

(ప్రత్యేక ప్రతినిధి)

హైకోర్టు కూడా తీర్పు ఇచ్చాక, ఎన్ఐఏ విచారణ ప్రారంభించాక చంద్రబాబు గగ్గోలు పెడుతున్నారు. 'రాష్ట్రంపై కేంద్రం పెత్తనం చేయాలనుకుంటోంది.. ఫెడరల్ స్ఫూర్తికి ఇది విరుద్ధం..' అంటూ గుస్సా అవుతున్నారు చంద్రబాబు. అంటే, ఆయన ఉద్దేశ్యమేంటి.? హైకోర్టు తీర్పు ఇచ్చాక కూడా చంద్రబాబు, ఎన్ఐఏ విచారణను తప్పుపట్టడమంటే అంతకన్నా హాస్యాస్పదం ఇంకోటుండదు. కేంద్ర సంస్థల్ని మేనేజ్ చేయడంలో దిట్ట అయిన చంద్రబాబు, ఎన్ఐఏ విచారణని అయినా సజావుగా జరగనిస్తారా అనే అనుమానాలు కొందరిలో ఉన్నప్పటికీ ఈ కేసు విషయంలో బాబు పప్పులుడికే ఛాన్స్ లేదని తెలుస్తోంది. అసలు సుప్రీ అప్పీల్‌నే పరిగణించదని సీనియర్ న్యాయవాదులు చెబుతున్నారు. ఏపీలో పిసరంత ప్లస్ ఉంటే అది చంద్రబాబు ఘనత... కాసింత మైనస్ కనిపిస్తే అది మోడీ ప్లస్ జగన్ కలిపి పన్నిన కుట్ర.. లేదా రాష్ట్రాల హక్కుల్ని హరించే మోడీ మార్కు నియంతృత్వం. అంతే... వేరే వాదప్రతివాదాలకు ఇక చాన్స్ లేదు. అధికార పార్టీ కూడా అదే చెబుతుంది. చంద్రబాబు కూడా నిన్న ఏం మాట్లాడాడో మరిచిపోయి. ఈరోజు ప్లేటు అడ్డంగా తిరగేస్తాడు. సేమ్, జగనపై దాడి

మిగతా 2లో

చదువుల మంత్రి వాకిట్లో.. చిన్నారుల చలి పరుగు



పసివాళ్లకెందుకు గంటా..ఈ 5కే మంట • ఎముకుల కొరికే చలిలో ఏమిటి ఆరోగ్య 'శిక్ష'ణ • జన్మభూమి బాకాలో విద్యాశాఖ



ఆరోగ్యం మహా భాగ్యమే ఎవరూ కాదనరు. కానీ బలవంతంగా ప్రభుత్వ పెద్దల మెహర్బానీ కోసం అభం శుభం తెలియని చిన్నారులను 5కే రన్ పేరిట ఇలా చలి కాలం లో చిత్రవధ చేయడమే ఆక్షేపణీయం. స్వయంగా విద్యాశాఖ మంత్రి నివాస ప్రాంతంలోనే జన్మభూమి పేరిట ప్రభుత్వ పథకాల ప్రచార బాకా కోసం మంచు కురుస్తున్న వేళ సాగర తీరంలో స్కూల్ పిల్లలను ఇలా వేకువఝామనే తరలించడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సాక్షాత్తు రాష్ట్ర విద్యాశాఖా మంత్రి సొంతజిల్లా విశాఖ పట్నంలోనే విద్యాశాఖాధికారుల దాష్టికం కనబడుతోంది.అసలే నరాలు తెంపేసే చలి, ఉష్ణోగ్రతలు 12డిగ్రీల కనిష్టస్థాయికి పడి పోయాయి. యుక్తవయస్సుల వారే చలికి వణికిపోతూ బయటికి రాలేని పరిస్థితి. రాష్ట్రవ్యాప్తంగా శ్వాసకోస వ్యాధులతో చాలా మంది మృత్యువాత కూడా పడ్డారు. ఇవేమీ లెక్కలేకుండా కనీసం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడేందుకు జిల్లాయంత్రాంగం సిద్ధమై పోయింది. జన్మ భూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 6.30గం.లకు 5కె రన్ ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమానికి నగర వ్యాప్తంగా వున్న ఒక్కో ప్రైవేటు స్కూల్ నుంచి యాభైమంది విద్యార్థులను పంపమని జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వరరెడ్డి పాఠశాల యాజమాన్యాలకి, ప్రధానోపాధ్యా యులకు చరవాణి సంక్షిప్త సమాచారం ద్వారా ఆదేశాలు జారీచేశారు.వేరే గత్యం తరంలేక పాఠశాల యాజమాన్యాలు పిల్లలను చలిలో 5కెరన్‌కు పంపించారు. తెల్లవారు ఆరుగంటలకే విద్యార్థులంతా ఆర్కేబీచ్ కాళీమాతా దేవాలయం వద్దకు చేరుకున్నారు. రగ్గులు,స్వెటర్లు కప్పుకుని, చలిలో వణికిపోతూ ఏమీచెయ్యలేని దుర్భర పరిస్థితుల్లో రన్‌లో పాల్గొన్నారు. కాళీమాతా టెంపుల్ నుంచి పామ్‌బీచ్ వరకూ సాగిన రన్‌లో వందలాదిమంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యాశాఖామంత్రి గంటా శ్రీనివాస రావు ప్రాతినిధ్యం వహిస్తున్న విశాఖలోనే ఈదౌర్భాగ్యం దాపరించడం బాధాకరమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమపిల్లలను అల్లారముద్దుగా పెంచుకుంటున్నామని, ప్రభుత్వ కార్యక్రమాల కోసం పిల్లలను బలిపశువులను చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి విద్యార్థితోనూ ఒక పేరెంట్ రావల్సిన పరిస్థితినెలకొంది. విద్యార్థులతో పాటు పేరెంట్స్‌కు కూడా పనిష్‌మెంట్‌లా వుంది. జన్మభూమి కార్య క్రమంద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం తప్ప విద్యార్థులకు అంతగా ఉపయోగంలేదు. ప్రభుత్వం ఆదేశించడం, అధికారులు శిరశా వహించడం పరిపాటిగా మారిపోయింది. జన్మభూమిపేరిట ప్రభుత్వ ఉపాధ్యాయులను ఇప్పటికే బలిపశువుల్నిచేశారు. ఇప్పుడు

మిగతా 2లో

బెంగళూరు సెంట్రల్ నుంచి ప్రకాశ్‌రాజ్ పోటీ

బెంగళూరు : ప్రముఖ దక్షిణాది నటుడు ప్రకాశ్ రాజ్ క్రియాశీల రాజకీయాల్లోకి వస్తున్నట్టు ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బరిలోకి దిగుతానని కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్టు ప్రకాశ్ రాజ్ వెల్లడించారు. ఈ మేరకు ఓ ట్వీట్ చేశారు. తన ఈ కొత్త ప్రయాణానికి మద్దతుగా నిలుస్తున్న వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని అన్ని వివరాలను త్వరలోనే మీడియాకు తెలియజేస్తానని పేర్కొన్నారు. కాగా 'సిటిజన్ వాయిస్' స్వచ్ఛంద సంస్థ ద్వారా సామాజిక దృక్పథాన్ని చాటుతున్న ప్రకాశ్ రాజ్ 'జస్ట్ ఆస్కింగ్' ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఓ పౌరుడిగా ఆయన తరచుగా ప్రశ్నలు సంధిస్తున్న విషయం తెలిసిందే. క్రియాశీల రాజకీయాల్లోకి వస్తున్నట్లు ఆయన ప్రకటించగానే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్న ప్రచారం

మిగతా 2లో



లీటరు పెట్రోల్ రూ. 60

మోదీ ఎలక్షన్ స్టంట్


న్యూఢిల్లీ : చేతులు కాలాక ఇప్పుడు ఆకులు పట్టుకోవడానికి మోడీ రెడీ అయిపోతున్నారు. పెట్రో ధరలు గ్యాస్ ధరలపై సబ్సిడీలు ఎత్తివేసి వాటి ధరలను ఆయా కంపెనీలకు అప్పజెప్పి పట్టపగ్గాలు లేకుండా పెంచేసి జనాలను బాదేసిన మోడీకి ఇప్పుడు తత్త్వం బోధపడింది. మూడు హిందీ రాష్ట్రాల్లో ఓటమితోగానీ ఆయన కిందకు దిగిరాలేదు. ఇప్పుడు ఎన్నికల వేళ జనాలను మరిపించి మురిపించి మరోసారి ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నానికి తెరతీశారు.ఎన్నికల నాటికి పెట్రో ధరలను భారీగా తగ్గించి సామాన్యుల మనసు దోచుకోవాలని మోడీ మాస్టర్ ప్లాన్ వేశారు. పెట్రోల్



ధరలను ఇటీవలే సుమారు రూ.15వరకు తగ్గించిన మోడీ కొంత నియంత్రణ పాటించారు. 2018 అక్టోబర్ రూ.84కు చేరువై ఆల్ టైం హైయ్యెస్ట్ రేటుకు చేరింది.అయితే మోడీ పెట్రోల్ ను రూ.60కే సామాన్యులకు అందుబాటులో తేవడానికి ప్లాన్ చేశారు. ఇందుకోసం పెట్రోల్ లో మిథనాల్ మిశ్రమాన్ని 10 నుంచి 15శాతానికి కలిపి ధరలను

మిగతా 2లో

జగమేమాయ!



సైకిలెక్కిన ఏనుగు

కంగుతిన్న కాంగ్రెస్



(ప్రత్యేక ప్రతినిధి)

టార్గెట్ పార్లమెంటు ఎలక్షన్స్ అనే అజెండాతో సాగుతున్న కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా మహాకూటమి ఏర్పాటు చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. కూటమిలో భాగస్వామ్యం అవుతారని భావించిన ఎస్పీ - బీఎస్పీలు కాంగ్రెస్ కు షాకిచ్చాయి. దేశంలో అత్యధిక లోక్ సభ స్థానాలు ఉత్తరప్రదేశ్ లోనే ఉన్నాయి. ప్రధాన ప్రాంతీయ పార్టీలైన ఎస్పీ - బీఎస్పీ మాత్రమే కూటమిగా ఏర్పడి సార్వత్రిక ఎన్నికల బరిలో నిలిచేందుకు నిర్ణయించాయి. సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ - బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.ఢిల్లీలో సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ - బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా 2019 లోక్సభ ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కొనేందుకు యూపీలో కూటమిగా ఏర్పడాలని నిర్ణయించిన ఇరువురు నేతలు సీట్ల పంపకాలపై చర్చించారు. ఒకప్పుడు ప్రత్యర్థులుగా ఉన్న వీరిద్దరూ యూపీలో బీజేపీ జోరును అడ్డుకోవడానికి వ్యూహాలు రచిస్తున్నారు. కొద్దిరోజులుగా రహస్య

మిగతా 2లో

పబ్లిక్ నోటీసు - టెక్కలి

టెక్కలి, రఘునాధపురం సర్వేనెంబర్ 525/1లోగల 1161.6 చ.గ. అనగా యం.0.24 సెంట్లు అనగా టెక్కలి ఆర్టీసీ కాంప్లెక్స్‌కు ఉత్తర దిశలో యున్న ప్రహరీ గోడకు ఆనించి తూర్పుః సర్వే నెంబర్ 525/2లోగల వల్లభనేని జనార్ధనరావు గారి ఖాళీ స్థలం, దక్షిణః టెక్కలి ఆర్టీసీ బస్టాండ్ యొక్క ప్రహరీగోడ, పశ్చిమః పాత జాతీయ రహదారి, ఉత్తరః అద్దాల సదాశివుడు గారి ఆస్థి(ఇప్పుడు టంకాల వెంకట నరసింహారావు గుప్త వగైరాలచే అక్రమంగా నిర్మింపబడియున్న భవంతి) ఈహద్దుల మధ్యస్థమైన ఆస్థికి నాక్లైంట్లయిన కణితి తిరుమల కుమార్ చౌదరి, పినిమింటి దుర్గారావు వగైరాలు హక్కు అనుభవదారులై యుండి తే 2-12-2016దీన సదరు ఆస్థిని చదునుచేస్తుండగా టెక్కలికి చెందిన దౌర్జన్యపరులైన 1) టంకాల వెంకటనరసింహారావు గుప్త 2) టంకాల రామమోహనరావు, 3) టంకాల సోమనాగేశ్వరరావు 4) టంకాల మన్మధరావు 5) టంకాల వెంకటేశ్వరరావు 6) జామి కుమారస్వామి,7)దుంప రమేష్ 8) దుంప సాయిరాం అనువార్లు తమయొక్క రాజకీయ పలుకుబడి ఉపయోగించి అప్పటి స్థానిక పోలీసులు మరియు రెవెన్యూ అధికారుల అండదండలతో నాక్లైంట్ల యొక్క ఆస్థిలోకి చొరబడి, నా క్లైంట్లపై దాడిచేసి దౌర్జన్యంగా నాక్లైంట్ల యొక్క హక్కు-అనుభవంతో యున్న ఆస్థిపై నుండి వెళ్లగొట్టి అందులో అక్రమంగా షాపులను కట్టడం ప్రారంభించారు. చట్టంపై ఉన్న గౌరవంతో నాక్లైంట్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించి మహారాజశ్రీ సోంపేట 6వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో డిక్లరేషన్ ద్వారా(O.S. 12/2017) వేసి I.A.No.416/2017 ద్వారా తే 22-09-2017దిన Ex-parte Injuction ఉత్తర్వులు పొందియుండి, అదేవిధంగా I.A.No.416/2017 ద్వారా ఇచ్చిన Ex-parte Injuction ఉత్తర్వులను దావా తేలేవరకు కొనసాగించ వలసిందిగా మ॥కోర్టు వారు I.A.No.477/2017 ద్వారా తే 8-11-2017 దిన తదుపరి ఉత్తర్వులు జారీ చేసి యున్నారు. మ॥కోర్టువారి ఉత్తర్వులను ఉల్లంఘించి పైన పేర్కొన్న ఎనిమిది మంది దౌర్జన్యపరులు తే 26-09-2018ది నుండి నాక్లైంట్ల ఆస్థిపై మళ్లీ అక్రమ నిర్మాణాలు కొన సాగిస్తూ, ఆ షాపులను నెలవారీ అద్దెలకు ఇచ్చే నిమిత్తం స్థానిక వ్యాపారుల నుండి అధిక మొత్తం లో అడ్వాన్సులు వసూలుచేసి నెలవారీ అద్దెలకు ఇవ్వడానికి ప్రయత్ని స్తున్నట్టు నాక్లైంట్లకు తెలిసింది.

పైన పేర్కొన్న ఎనిమిది మంది దౌర్జన్యపరులు చేస్తున్న కట్టడాలు అక్రమ కట్టడాలే తప్పా, వారికి ఎటువంటి హక్కులులేవు. టెక్కలి, రఘు నాధపురం లోని సర్వే నెంబర్ 525/1లో పైన పేర్కొన్న హద్దుల మధ్యస్థమైన ఆస్థికి నాక్లైంట్లు మాత్రమే హక్కుదారులైయున్నారని తెలియ జేయుటకు ఎటువంటి సందేహంలేదు.

కావున, వ్యాపారస్తులెవరైనా నాక్లైంట్ల అభీష్టానికి వ్యతిరేకంగా పైన పేర్కొన్న ఎనిమిది మంది దౌర్జన్యపరులకు ఎటువంటి అడ్వాన్సులు, అద్దెలు చెల్లించి షాపులను అద్దెకు తీసుకున్న యెడల, అట్టి వాటికి సదసు వ్యాపా రస్తులే బాధ్యులగుదురనియు, అదేవిధంగా నాక్లైంట్లచే ముమ్ముందు తీసుకో బోయే క్రిమినల్ మరియు సివిల్ చర్యలకు మీరే (షాపులను అద్దెకు తీసు కున్న వ్యాపారస్తులు) బాధ్యులగుదురని ఇందుమూలంగా తెలియ జేయడమైనది.

కర్రి శేషగిరిరావు, అడ్వకేట్ - శ్రీకాకుళం
సెల్ :9440112600, 9542637477

శ్రీకాకుళం, తే 06-01-2019ది

సంచలన వార్తాపత్రిక
లీడర్ క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | సోమవారం 7-1-2019

చైతన్య ప్రవంతి ఒత్తిడిమేరకే పోర్ట్ పొల్యూషన్ తగ్గుదల



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: చైతన్య ప్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ ఒత్తిడి మేరకే పోర్ట్ పొల్యూషన్ తగ్గిందని సంస్థ అధ్యక్షులు డాక్టర్ షిరీన్ రహమాన్ చెప్పారు. ఆదివారం బుధిల్ పార్క్ హోటల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రీన్ ట్రిబ్యూ నాల్ ఆదేశాలు పోర్టు ఎంతో కొంత పాటించడం వల్ల పొల్యూషన్ నియంత్రణ జరిగిందన్నారు పోర్టు గోడ ఎత్తు పెంచడం. మొక్కలు పెద్ద ఎత్తున నాటడం వల్ల ఫలితాలు వస్తున్నాయని తెలిపారు.దీనిని తమ గొప్పదనమని కొందరు నాయకులు చెప్పుకోవటం సిగ్గు చేటని అన్నారు. దుమ్ము ధూళి నియంత్రణకు స్ప్రిక్లింగ్స్ నిరంతరం చేస్తున్నారని వివరించారు. పర్యావరణ పరిరక్షణ కు తాము కృషి చేస్తున్నట్లు చెప్పారు. పొల్యూషన్ నియంత్రణ పై తీసుకున్న చర్యలను పోర్టు తన క్వార్టర్లీ రిపోర్ట్ ను పంపిందన్నారు. ఈ సమావేశం లో విజయశంకర్. విజయ రుఖియభాను పాల్గొన్నారు.

పెట్రోల్ రూ. 60

(మొదటిపేజీ తరువాయి)

నియంత్రించాలని యోచిస్తున్నారు. దీనివల్ల ధరలు తగ్గుతాయి. దీనిపై ఉన్నతస్థాయి సమావేశానికి మోడీ రంగం సిద్ధం చేస్తున్నారు.అయితే మిథనాల్ ఎక్కువగా కలిపిన నయా పెట్రోల్ అమ్మడానికి పెట్రోల్ బంకుల న్నింటిని ఆధునీకరించాల్సి ఉంటుంది. ఈ భారాన్ని చమురు సంస్థలే మోయాల్సి ఉంటుంది. బంకు యజమానులందరూ దీనికి ఒప్పుకుంటారా.. ఆధునీకరిస్తారా అన్నది పెద్ద ప్రశ్నగా ఉంది. అయితే నీతి అయోగ్ మాత్రం 45 రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని ధీమాగా చెబుతోంది. ఒక్కో పెట్రోల్ బంక్‌కు మిథనాల్ పెట్రోల్ ఆధునీకరణ చేసేం దుకు రూ.5 లక్షలు ఖర్చవుతుందట.. ఈ నిధులను చమురు కంపెనీలే భరించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తయితే మిథనాల్ మిశ్రమ పెట్రోల్ రూ.60కే అందుబాటులోకి వస్తుంది. ఎన్నికల వేళ దీన్ని చూపించి ఓట్లు రాబట్టుకు నేందుకు మోడీకి అవకాశం చిక్కుతుంది. మరి ఈ ప్లాన్ వర్కవుట్ అవుతుందో లేదో చూడాలి.

సైకిలెక్కిన ఏనుగు

(మొదటిపేజీ తరువాయి)

మంతనాలు జరుపుతున్న వీరిద్దరి మధ్య తాజాగా సీట్ల పొత్తు కొలిక్కి వచ్చినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. కాంగ్రెస్ నేతృత్వం వహించే కూటమికి దూరంగా ఉండటానికి ఆయా పార్టీల అధినేతలు మొగ్గుచూపారు. 80 ఎంపీ సీట్లున్న యూపీలో ఎస్పీ – బీఎస్పీ కలిసి పోటీ చేయనుండటంతో రాహుల్ గాంధీ సారథ్యంలోని కాంగ్రెస్ కు ఇది భారీ ఎదురుదెబ్బేనని విశ్లేష కులు చెప్తున్నారు.సమారు గంటన్నరకు పైగా జరిగిన సమావేశం న్యూఢిల్లీ లోని మాయావతి నివాసంలో జరిగినట్లు సమాచారం. ఎస్పీ జనరల్ సెక్ర టరీ – అఖిలేష్ యాదవ్ సన్నిహితుడు రామ్ గోపాల్ యాదవ్ చర్చలో పాల్గొ న్నారు. ఉత్తర్ ప్రదేశ్ లో రెండు పార్టీల పొత్తు దాదాపు ఖరారు కాగా సీట్ల పంపకాలపై త్వరలో ఒక ప్రకటన విడుదల చేయనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. రెండు పార్టీలు సమాన సీట్లలో పోటీచేయనుండగా పశ్చిమ యూపీలో బలంగా ఉన్న ఆర్ఎల్డీ లాంటి చిన్న పార్టీలను కలుపుకొని ఎన్నికల బరిలో నిలువనున్నాయి.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జన్మభూమి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్ 1, 2 యూనిట్ల ఆధ్వర్యంలో "జన్మభూమి కార్యక్రమం 5వ రోజు మావూరి జన్మభూమిలో భాగంగా దత్తత గ్రామం భీమ్‌నగర్‌లో 5కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ఎస్ శోభారాణి ప్రారంభించారు. సహజ వనరుల నిర్వహణ, హరిత దృక్పథం నాణ్యతపై చర్చలు సందర్భంగా శోభారాని మొక్కలు నాటారు. ఎన్ఎస్ఎస్ క్యాంప్‌లో భీమ్‌నగర్ అల్లిపురంలో ముగ్గుల పోటీలు, ఆటలపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్లు ఎస్‌వీఎస్ ప్రసాద్, డాక్టర్ కె గీతాంజలి, వివిన్ రాజు, ఎన్ శారద, డీ శ్రీనివాసరావు, ఎండిటిఎస్ గ్రూపు విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

67 మంది విద్యార్థినులకు అస్వస్థత



చేవెళ్ల : కస్తూర్బాగాంధీ వసతి గృహంలో ఉంటున్న 67 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటన రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో ఉంటున్న విద్యార్థినులకు ఆదివారం ఉదయం కడుపునొప్పి, వాంతులు మొదలయ్యాయి. విషయం గమనించిన ఉపాధ్యాయులు వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వసతి గృహం నిర్వాహకులు శనివారం రాత్రి విద్యార్థినులకు ఫ్రూట్ సలాడ్‌ను ఇచ్చారని, అది తాగిన కారణంగానే వారు అస్వస్థతకు గురైనట్లు వైద్యులు అనుమానిస్తున్నారు. 20 మంది విద్యార్థినులకు తీవ్రమైన విరేచనాలు కావడంతో వారిని మెరుగైన చికిత్స అందించడం కోసం హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు. మిగతా విద్యార్థులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న విద్యార్థుల పరిస్థితి నిలకడగానే ఉందని, ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. ఈ ఘటనకు ఫుడ్ పాయిజనే కారణం కావొచ్చని, ఆ దిశగా దర్యాప్తు చేస్తున్నామని చేవెళ్ల సీఐ గురవయ్య గౌడ్ తెలిపారు. ఈ వసతి గృహంలో మొత్తం 200 మంది విద్యార్థులు ఉంటున్నారు.

శంషాబాద్ ఎయిర్ పోర్టులో బంగారం పట్టివేత

హైదరాబాద్: శంషాబాద్ ఎయిర్ పోర్టులో బంగారం పట్టుబడింది. ఎయిర్ పోర్టులో కస్టమ్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఓ ప్రయాణికుడి నుంచి 830 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఓ పార్సిల్ కవర్ లో బంగారం షీట్స్ తరలిస్తుండగా అధికారులకు పట్టుబడ్డాడు. పట్టుబడ్డ ప్రయాణికుడు ఓ దొంగల ముఠాకు చెందిన వ్యక్తిగా కస్టమ్స్ అధికారులు అనుమానిస్తున్నారు.

బెంగళూరు సెంట్రల్ నుంచి ప్రకాశ్‌రాజ్ పోటీ

(మొదటిపేజీ తరువాయి)

ఊపందుకుంది. కానీ ఆయన స్వతంత్రంగా పోటీ చేస్తానని ప్రకటించారు. కాగా ప్రకాశ్ రాజ్ ఎంచుకున్న బెంగళూరు సెంట్రల్ నియోజక వర్గం నుంచి ప్రస్తుతం బీజేపీ నేత పీసీ మోహన్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజన తరువాత 2009 నుంచి ఇక్కడ లోక్ సభ ఎన్నికలు జరగ్గా పీసీ మోహన్ గెలిచారు. 2014లోనూ విజయం ఆయన్నే వరించింది. కాంగ్రెస్ ఇక్కడ రెండో స్థానంలో ఉంటుండగా... జేడీఎస్ ఏమాత్రం ప్రభావవంతంగా లేదు. అయితే.. గత రెండు ఎన్నికల్లోనూ ఈ నియోజకవర్గంలో ఇండిపెండెంట్లు పెద్ద సంఖ్యలో పోటీ పడ్డారు. అర్బన్ నియోజకవర్గం కావడంతో పోటీదారులు ఎక్కువగా ఉంటున్నప్పటికీ ప్రధాన పోటీ మాత్రం బీజేపీ కాంగ్రెస్ మధ్యే ఉంటోంది. ఇలాంటి నియోజకవర్గం ప్రకాశ్ రాజ్ ఎంతవరకు సక్సెస్ అవుతారో చూడాలి.

పప్పులుడకవు

(మొదటిపేజీ తరువాయి)

కేసులో కూడా..! ఏయ్, మోడీ, నువ్వేమిటి, నీ సంగతేమిటి, నీ జులుం ఏమిటి అని ప్రశ్నిస్తున్నాడు చంద్రబాబు... ఎందుకంటే..? జగనపై దాడి కేసును కేంద్రం పరిధిలోని ఎన్ఐఏకు అప్పగిస్తూ కేంద్రం నిర్ణయంతీసుకున్నది కాబట్టి.. సీబీఐని రాష్ట్రంలో అడుగుపెట్టకుండా చేయటానికి తనకు కొన్ని లీగల్ అంశాలు ఉపయోగపడ్డాయి కాబట్టి ఆ నిర్ణయం తీసుకోగలిగాడు. కానీ ఎన్ఐఏను రాకుండా చేసే మార్గం లేదు. కేంద్రమే దర్యాప్తు చేస్తే ఈ కేసులో ఏం తేల్చి, ఎవరిని ముద్దాయిల్ని చేస్తారో తెలియదు... అందుకే ఉలిక్కిపాటు, తత్తరపాటు కనిపిస్తున్నది.

శాంతిభద్రతలు రాష్ట్రం పరిధిలోని అంశం... నువ్వెలా దర్యాప్తును నీ చేతుల్లోకి తీసుకుంటావ్ అని అడుగుతున్నాడు కదా చంద్రబాబు... మరి అరకు ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల హత్య కేసుల పరిశోధనను కూడా కేంద్రం ఎన్ఐఏకు అప్పగించినప్పుడు ఈ హక్కులెక్కడికి పోయినట్టు..? అవి శాంతిభద్రతల పరిధిలోకి రావా..? చాలా సీరియస్ కేసులైతేనే ఎన్ఐఏకి అప్పగించాలని అనే మరో డొల్ల వాదనను కూడా వినిపిస్తున్నారు కొందరు.. ఓ ప్రతిపక్ష నేతపై హత్యాప్రయత్నం అనేది సీరియస్ కేసా కాదా అనే చర్చను వదిలేస్తే, ఎన్ఐఏ ఫలానా కేటగిరీ నేరాల్నే దర్యాప్తు చేయాలని ఏమీ లేదు. మామూలు కేసుల్ని కూడా దానికి అప్పగించవచ్చు.. ఎన్ఐఏకు ఈ కేసు అప్పగించడంపై చంద్రబాబు సుప్రీంను కాదు, అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఆశ్రయించినా ఫలితం సున్నా... కేంద్ర నిర్ణయం తీగల్లీ వేలిడ్..

మరో అంశమూ ఉంది ఇక్కడ... జగన్ పై దాడి జరిగిన తరువాత.. 'మనల్ని బదనాం చేస్తున్నారు. ఎయిరిపోర్టులో భద్రత మన పరిధి కాదు కదా తమ్ముళ్లూ' అంటూ ఇదే చంద్రబాబు తప్పించుకునేందుకు ప్రయత్నించాడు అప్పట్లో... అదంతా కేంద్రం బాధ్యత సుమా అని చెప్పడం తన ఉద్దేశం... ఇప్పుడేమో రాట్, అలా కేంద్రం తన చేతుల్లోకి తీసుకోవడం ఏమిటీ అని దబాయిస్తున్నాడు... ఒక ఎయిర్ పోర్టు పరిధిలో నేరం జరిగితే, గతంలో చంద్రబాబు చెప్పినట్టుగానే కేంద్రం తన చేతుల్లోకి దర్యాప్తును తీసేసుకుంటే.. అదీ హైకోర్టు సూచనల మేరకు తీసుకుంటే... ఇందులో ఆక్షేపించటానికి ఏముంది..? అప్పటికప్పుడు విశాఖ సీపీతో ప్రెస్ మీట్ పెట్టించేసి, మొత్తం కేసును మేం శోధించాం, తేల్చేశాం. అంతా ఉత్తుత్తి డ్రామా అది అని చెప్పించాల్సిన అవసరం ఏముంది..? పోనీ, కేంద్రం ఏం తెలుస్తుందో చూద్దాం చంద్రబాబు గారూ.. మీరు నిప్పు. మీకు ఏ పాపమూ తెలియదు, అది మోడీ నోటి వెంటే చెప్పిద్దాం... నష్టమేముంది..? మీకూ మంచిదేగా.. దీన్ని ఎనఐఏకు అప్పగించాలని హైకోర్టు చెప్పబోతున్నది కాబట్టే కేంద్రం ఆ నిర్ణయం తీసేసుకుంది. ఆర్డర్స్ ఇచ్చింది... ఇప్పుడిక ఎవరెంత గింజుకున్నా, మోకాళ్లు అడ్డుకుపెట్టినా ఎన్ఐఏ వేళ్లు, కాళ్లు పెట్టేస్తుంది... అది ఖాయం ... కానీ ఇక్కడ ఓ సంగతిని హైకోర్టు పరిగణనలోకి తీసుకుంటే బాగుండేది. ఆమధ్య నిందితుడు శ్రీనివాసరావుకు అనారోగ్యం పేరిట హడావుడిగా హాస్పిటల్ తీసుకెళ్లారు పోలీసులు... నాకు ప్రాణహాని ఉంది. నేను ప్రజలకు కొన్ని విషయాలు చెప్పాలి. నన్ను మాట్లాడనివ్వడం లేదంటూ ఆ నిందితుడు టీవీ చానెళ్ల ముందు మొత్తుకున్నాడు. తనకు పోలీసు కస్టడీలో నూ ప్రాణగండం ఉందని ఎందుకు అనుమానించాడు..? నిజాలు బయటికి రాకుండా ఉండేందుకు తనను లేపేస్తారని అనుకుంటున్నాడా..? ఆ సూచనలు కనిపించాయా..? అవే నిజమైతే శ్రీనివాసరావు ప్రాణాలకు ఇప్పుడు ప్రమాదం ఏర్పడినట్టు భావించాలి.. కేసు దర్యాప్తు రాష్ట్రం చేతుల్లో నుంచి కేంద్రం చేతుల్లోకి పోతున్నది కాబట్టి..! అది ఇష్టం లేని శక్తుల వల్ల నిందితుడి ప్రాణాలకు హాని ఉందని ఇప్పుడు సర్కారు వారి మాటలను, స్పందనను బట్టి అర్థమవుతున్నది... ఏపీ జైళ్ల నుంచి నిందితుడిని తప్పించి, మరో తటస్థ రాష్ట్ర జైళ్లలోకి నిందితుడిని మార్చడం మంచిదేమో.. ఏమో, రాజకీయాలు అంటేనే క్రూరమైనవి. పైగా గతంలో మల్లెల బాబీ కేసు అనుభవాలు కూడా తెలుగు రాజకీయాల్లో ఉండనే ఉన్నాయి.

చలి పరుగు

(మొదటిపేజీ తరువాయి)


పిల్లల్నికూడా ప్రచారంకోసం వాడేసుకుంటున్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి.

ఎవ్వర్ని ఫోర్సు చేయలేదు : కలెక్టర్

ఒక్క నగరంలోనే కాకుండా గిరిజన గ్రామీణప్రాంతాల్లో కూడా జన్మభూమి మావూరు కార్యక్రమంలో బాగంగా 5కె రన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు.5కె రన్‌లో ఖచ్చితంగా పాల్గొనలాని మేము ఎవ్వర్ని ఫోర్సు చెయ్యలేదన్నారు.. వాళ్ళ అభిమతం మేరకే రమ్మని చెప్పామన్నారు. పరుగులో పాల్గొనేందుకు వచ్చినవారంతా స్వచ్ఛందంగా వచ్చినవాళ్ళేనన్నారు..సంబంధిత శాఖాధికారులు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత వారిపై వుందని, ఉద్యోగులు వారి బాధ్యత నిర్వర్తించారని తెలిపారు. దీనిపై ప్రవేటుపాఠశాల యాజమాన్య సంఘాల నాయకులతో చర్చించామన్నారు. పరుగులో పాల్గొనడం వలన ఆరోగ్యవంతంగా వుండొచ్చని ప్రజలకు సూచించారు.

ఉల్లాసంగా..ఉత్సాహంగా

ఆదివారం జన్మభూమి మావూరు కార్యక్రమంలో బాగంగా ఆర్కేబీచ్ కాళీమాతా టెంపుల్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో 5కెరన్ కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటు, ఎయిడెడ్, ప్రభుత్వ, స్పోర్ట్సుఅథారిటీ తదితర అన్నివిబాగాల నుంచి రన్‌లో స్వచ్ఛందంగా సాల్గొనడం అభినందనీయమన్నారు.రన్‌లో గెలుపొందిన మొదటి, ద్వితియ,తృతియ బహుమతులుగా నగదు రూ.2000,రూ. 1000,రూ. 500లతో పాటు కన్సోలేషన్ బహుమతులు వుంటాయన్నారు. జోనల్ కమీషనర్ నల్లనయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి తూర్పునియోజకవర్గం ఎంఎల్ఏ వెలగపూడి రామకృష్ణబాబు, జిల్లాకలెక్టర్



కలెక్టర్ ముందు తీన్‌మార్ ఆడుతున్న చిన్నారి

ప్రవీణ్‌కుమార్, పంచాయితీరాజ్‌శాఖ జిల్లా అధికారిణి కృష్ణకుమారి, డిఈవో లింగేశ్వరరెడ్డి ముఖ్యఅతిదులుగా పాల్గొన్నారు. తీన్‌మార్, కోలాటం ఏర్పాటుచేశారు. తీన్‌మార్‌లో చిన్న వయస్సు బాలుడు పాల్గొనడం అందున జిల్లా కలెక్టర్ ముందు ప్రధర్శన ఇవ్వడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. గతంలో దోమల నివారణ, పందులపెంపకం, స్వచ్ఛభారత్,స్వైన్‌ఫ్లూ ల అవగాహనకోసం పాఠశాల ప్రదేశాలలో ర్యాలీలు నిర్వహించి, వాటిపై పూర్తి నివేదిక ఇవ్వాలని డిఈవో ఆదేశాలు చేయడం జరిగింది. ర్యాలీకి పంపమంటే పేరెంట్స్‌కు కోపం, ర్యాలీ నిర్వహించకపోతే విద్యాశాఖాధికా రులతో ఇబ్బందుల మధ్య ఇప్పటికే పాఠశాల ఉపాధ్యాయులు, యాజ మాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఇంత చలిలో రన్‌లో పాల్గొనడానికి పేరెంట్స్ ససేమెరా అనడంతో పాఠశాలల్లో ఒకింత ఘర్షణ వాతావరణం నెలకొంది.నగరంలో వున్న అన్ని ప్రభుత్వపాఠశాలల నుంచి విద్యార్ధులు హాజరవుతున్నారా అంటే అదీలేదు. కేవలం ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలుపై మాత్రమే అధికారులు కొరడా ఘుళిపిస్తున్నారనే విమర్శలు ఎదురవుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వవైఖరి మార్చుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇలాంటి ప్రభుత్వనిర్ణయాలకు, ప్రజల వ్యతిరేకతకు మధ్య జిల్లా యంత్రాగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ

ఘనంగా శ్రీనివాస కల్యాణం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: గాజువాక నియోజకవర్గ పరిధి 50వ వార్డు ఎన్టీఆర్ కూడలిలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ తిరుమల తిరుపతి దేవస్థానం వారి అనుమతిలో అర్బన్ జిల్లా కార్యదర్శి దొడ్డి రమణ దంపతుల ఆధ్వర్యంలో ప్రజలలో భక్తి బావం పెంపొందించే నిమ్మితం, హిందు ధర్మ పరిరక్షనార్ధం శ్రీనివాస కళ్యాణం 9వ సారి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశేషంగా అధిక సంఖ్యలో బక్తులు పాల్గొని స్వామి వారి తీర్ధ ప్రసాదమును ప్రసాదించారు. ముఖ్య అతిధిలుగా మాజీ కోర్పొరేటర్ లేళ్ళ కోటిశ్వరరావు, వైసీపీ సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు.

సీబీసీఎన్‌సీతో రత్నకుమార్‌కు సంబంధం లేదు

తప్పుడు ప్రచారం చేసుకొని సొమ్ములు వసూళ్లు
ఎడ్యుకేషన్ కమిటీ కన్వీనర్గ్ దాసరి యాకోబు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ ది కన్వెన్షన్ ది బాప్టిస్ట్ చర్చెస్ ఆఫ్‌ది నార్ధర్న్ సర్కార్స్ (సీబీసీఎన్‌సీ) ప్రతినిధిగా చెప్పకుంటూ కాకినాడకు చెందిన ముత్తాబత్తుల రత్నకుమార్ అనేక వ్యక్తి మోసాలకు పాల్పడుతున్నారని, ఆయన విషయంలో ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా వుండాలని సీబీసీఎన్‌సీ7 జిల్లాల ఎడ్యుకేషన్ కమిటీ కన్వీనర్గా దాసరి యాకోబు కోరారు. నగరంలోని ద్వారకానగర్‌లోని ఒక హోటల్‌లో ఆదివారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జులై 2వ తేదీ 2018న స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదిత్యనాథ్ దాస్ తనను 7 జిల్లాల కన్వీనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారని ఈమేరకు తాను 2022 వరకు కన్వీనర్గా కొనసాగుతానని ఆ ఉత్తర్వులలో పేర్కొన్నట్టు యాకోబు తెలిపారు.అయితే ముత్తాబత్తుల రత్నకుమార్ తమ పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయిస్తానని చెప్పి కొంతమంది నిరుద్యోగుల నుంచి పెద్ద ఎత్తున సొమ్ములు వసూళ్లు చేశారన్నారు. అయితే ఆయన మాటలతో మోసపోయిన బాధితులు పోలీసులను ఆశ్రయించగా సదరు రత్నకుమార్ 3 నెలలు విశాఖపట్నం జైలులోను, లాండ్ అమ్మిన కేసులోను.మెడికల్ సీట్ ఇప్పిస్తానని మోసం చేసిన కేసులో మరో 2 నెలలు జైలు శిక్షను అనుభవించారని, ఇవే కాక వివిధ జిల్లాల్లో 21 క్రిమినల్ కేసులు నమోదు కాబడాయన్నారు. ప్రస్తుతం ఆయన్ బెయిల్ మీద మాత్రమే బయటతిరుగుతున్నాడని తెలిపారు. ఇదిలావుండగా ఈ నెల 5,6,7 తేదీల్లో సి.బి.సి.ఎన్.సి జనరల్ బాడీ,ఎలక్షన్ సమావేశం నిర్వహించే ప్రయత్నం చేస్తున్నారని తెలియజేసారు. 5 సంవత్సరాలకు ఒక్కసారి మాత్రమే జరిగే ఎలక్షన్ పద్ధతి ప్రకారం 2017 జనవరిలో నిర్వహించగా మరల తదుపరి ఎలక్షన్ 2022 సంవత్సరంలో జరగాలని తెలిపారు. ఈ మధ్యలో జరిగే ఏ ఎలక్షన్ చట్టరీత్య చెల్లదని , అయితే సదరు ముత్తాబత్తుల రత్నకుమార్ తన వ్యక్తిగత స్వార్ధం కోసం సంస్థ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా సంస్థను భ్రష్టుపట్టించాలని ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సంస్థ సీనియర్ కరస్పాండెంట్ చాట్రగడ ప్రసాద్, దార్ల. జయప్రసాద్ అన్నాజీ, కాకర్ల శివప్రసాద్, దాసర్ గోర్, తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

రవీంధ్ర భారతిలో అంబరాన్నితాకిన మాసోత్సవ వేడుకలు



విశాఖపట్నం, న్యూస్ లీడర్ : ద్వారకానగర్ రవీంద్రభారతి పాఠశాలలో ఆచార్య శ్రీనివాస రామానుజం జన్మదినాన్ని పురస్కరించుకుని జరుగుతున్న మాసోత్సవ కార్యక్రమాలను రవీంద్ర భారతి స్కూల్స్ (సీబీఎస్ఈ) ఇంటర్ బ్రాంచ్ క్విజ్ పోటీలను ఏర్పాటు చేశారు. సుజాతనగర్, ఆనందపురం, ద్వారకానగర్ సీబీఎస్ఈ స్కూల్స్ ఉన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రా యూనివర్శిటీ గణిత శాస్త్ర విభాగాధిపతి ఎన్‌వీఈఎస్ మూర్తి ఆధ్వర్యంలో రామానుజం అంకెల గారడీ ప్రశ్నలను విద్యార్థులకు విభిన్న రౌండ్లను సంధించగా విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో సమాధానాలను ఇస్తూ మంచి ప్రతిభను కనభరిచారు. మొదటి స్థానంలో ద్వారకానగర్ నిలవగా రెండవ స్థానంలో ఆనందపురం బ్రాంచ్ నిలిచింది. గెలుపొందిన వారికి ముఖ్య అతిథి చేతులమీదుగా బహుమతి ప్రధానం చేశారు. పాఠశాల డీన్ టి శ్రీదేవి విద్యార్థులనుద్దేశించి భారతీయుని మేధస్సు ప్రపంచానికి రుచి చూపించిన మహా మేధావి మన రామానుజం అని అతని అడుగు జాడల్లో పయనించి జాతికి ఎంతగానో సేవ చేస్తూ దేశ గౌరవాన్ని నిలపాలని సందేశమిచ్చారు. పాఠశాల ప్రధానాచార్యులు మీనా మిశ్రా మాట్లాడుతూ రామానుజం ఆలోచన, అంకెల సంఖ్యలపై సామర్థ్యాన్ని చూపగలిగే మేథ్స్‌ను మంచి పట్టు సాధిస్తే ఇతర సబ్జెక్టులను సులభంగా నేర్వగలుగుతారన్నారు.



తగరపువలస 5,6 వార్డుల్లో జన్మభూమి



తగరపువలస, న్యూస్‌లీడర్: స్థానిక 5, 6 వార్డుల్లో జన్మభూమి సభలు జరిగాయి. టౌన్ పార్టీ అధ్యక్షుడు కొప్పల రమేష్ ఆధ్వర్యంలో కమిషనర్ పీ దుర్గాప్రసాద్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. 6వ వార్డు సభలో మాజీ ఫ్లోర్ లీడర్ బడిగంట నీలకంఠం మంచినీటి సరఫరా వ్యవస్థపై ధ్వజమెత్తారు.2500 కోట్ల అభివృద్ధి చేసిన మంత్రి గంటా మంచినీటి సరఫరా విషయం విస్మరించారని అన్నారు. అనంతరం మహిళలకు సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ అధ్యక్షులు రవ్వ వెంకటరావు, మాజీ కౌన్సిలర్ చిలకా నర్సింగరావు పాల్గొన్నారు.

కంపు కొడుతున్న కొళాయి నీరు

పలు చోట్ల లీకులు
నీటి నిండా చెత్తాచెదారం



విశాఖ పట్నం, న్యూస్‌లీడర్‌మహా విశాఖ నగరపాలక సంస్థ అందిస్తున్న కొళాయి నీరు కంపుకొడుతోంది. స్వచ్ఛ భారత్,ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ అంటూ పిలుపునిస్తున్న జీవీఎంసీ అధికారులు స్వచ్ఛనీటిని అందించడంలో విఫలమౌతున్నారనే చెప్పాలి. సామాన్య రోజుల్లోనే తీవ్ర నీటి కాలుష్యాన్ని ఎదుర్కొంటున్న నగర జనం ఇటీవల పెథాయ్ తుఫాన్, వర్షాలు కారణంగా మరింత కలుషిత నీటిని సేవించక తప్పడం లేదు.నగరంలోని పలు ప్రధాన రహదారులు, వీధుల్లో జీవీఎంసీ నీటి సరఫరా అయ్యే పైపు లైన్లు లీకులు కావడం,పలు పైపులైన్లు మురుగు కాలువల గుండానే ఏర్పాటుచేసి వుండడంతో వర్షం నీరు,చెత్తాచెదారం అంతా కుళాయి పైపుల్లో చేరుకొని నివాసాలకు సరఫరా అయ్యే కొళాయి నీరు కంపు కొట్టే పరిస్థితులకు తీసుకువచ్చాయి. సాధారణంగా కొళాయి ప్రారంభంలో కొంతసేపటి వరకు చెత్తాచెదారం రావడం ఇక్కడి ఆనవాయితీ. అందుకే పలువురు వినియోగదారులు తొలిత కొంత సేపటి వరకు కొళాయి నీటిని వృధాగానే విడిచిపెట్టి, ఆ తరువాత తమ అవసరాలు కోసం మంచినీటిని పట్టుకునేవారు. అయితే ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కొళాయి గుండా నీటిధార వచ్చేంతవరకు పూర్తిగా చెత్తాచెదారం మిళితమై ధార రావడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. కొళాయి నీరు పలు చోట్ల రంగు మారడం,ఫిల్టర్లతో నీటిని ఒడిగొడితే ఫిల్టర్ నిండా చెత్తాచెదారమే వుండడం కాకుండా సూక్ష్మపరిణామాలతో చెత్త ఇంకా నీటిలోనే వుండడం గమనార్హం. దీంతో కొళాయి నీరంతా కలుషితమై జనాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. జీవీఎంసీ నీటిసరఫరా విభాగం అధికారులు జీవీఎంసీ నీటిని కనీసం క్లోరినేషన్ కూడా చేయడం లేదన్న వాదన వినిపిస్తోంది.నీటిని సంవృద్ధిగా సరఫరా చేస్తున్నామంటూ ప్రకటనలు చేస్తున్న అధికారులు మరి సరఫరా అవుతున్న నీటిని ఎంతవరకు శుద్ధిచేస్తున్నారో పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. దీంతో చాలా మంది కొళాయి నీటిని వాడుకోవడం మానేయగా, మరికొందరు తప్పనిపరిస్థితుల్లో ఆ నీటిని వడగట్టి, వేడిచేసి వాడుకోవల్సిన పరిస్థితులు వస్తున్నాయి.ఈ సమస్య చాలా కాలంగానే వున్నప్పటికీ తగు చర్యలు చేపట్టడంలో జీవీఎంసీ వాటర్‌సప్లయ్ విభాగం పట్టనట్టు వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. ఇదిలావుండగా ఇప్పటికే నగరంలో పలు రోగాలు విజృంభిస్తున్నాయి. డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, పలు జ్వరాలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ నేపథ్యంలో వ్యాధులు రావడానికి మూల కారణం నీరు కూడా. అయితే ఈ నీరు నేడు కలుషితం కావడంతో జనం ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా నగరంలోని శివారు ప్రాంతాలు, మురికివాడల్లో పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. పలు పబ్లిక్ కొళాయిల్లో అయితే అపరిశుభ్రవాతావరణంలోనే కలుషిత నీటిని పట్టుకోవల్సిన దుస్థితి. మరో వైపు రహదారులపై వున్న పైపులైన్‌లలీకేజీలు మూలంగా ఆయా ప్రాంతాల్లో అపరిశుభ్రవాతావరణం నెలకొని, మురికికూపంగా మారి స్థానికులను రోగాలు పాలు చేస్తోంది. నగరంలో ప్రతి ఇంటికి జీవీఎంసీ నీటి కొళాయి కనెక్షన్‌లు మంజూరుచేసేందుకు కార్యోన్ముఖులవుతున్న జీవీఎంసీ అధికారులు మరి ఇప్పుడున్న నీటి కనెక్షన్‌లకే మంచినీటి సరఫరా చేయడంలో విఫలమౌతున్న నేపథ్యంలో మరి లక్షలాది కనెక్షన్‌లకు ఏవిధంగా మంచినీరు అందించగలరని పలువురు ప్రశ్నిస్తున్నారు. జనం నుండి పన్నులు రూపంలో జీవీఎంసీ ఆదాయాన్ని పెంచుకోవడంపై వున్న శ్రద్ధ , నగర ప్రజలకు సౌకర్యాలు కల్పించే విషయంలో కూడా చూపాలని పలువురు సూచిస్తున్నారు. మానవాళికి అత్యంత ముఖ్యమైన మంచినీరు, ఆరోగ్యం విషయంలో ప్రకటనలే తప్పా, చిత్తశుద్ధితో జీవీఎంసీ చర్యలు చేపట్టడం లేదంటూ పలువురు పెదవి విరుస్తున్నారు.

జీవీయంసీ సేవాస్థాయి లక్ష్యాల సాధనకు ప్రణాళిక

- ప్రజారోగ్యానికి మరింత పెద్దపీట
- లక్ష్యసాధనకై నడుం కట్టిన పబ్లిక్‌హెల్త్
- పరిగణలోనికి యమ్ఓహెచ్‌యుఏ సిఫార్సులు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: మహా విశాఖనగర పాల క సంస్థ ప్రజారోగ్యానికి మరిన్ని చర్యలు చేపడుతోంది. ఈ సందర్భంగా మంచినీరు, పారిశుధ్య సమస్య, వైద్యం వంటి అంశాల్లో ప్రత్యేక దృష్టిసారించింది. గత ఏడాది నిర్ధేశించిన లక్ష్యాలు, సాధించిన ఫలితాలు, ఎదురైన సమస్యలను దృష్టిలో పెట్టుకొని దాన్ని అధిగమించేం దుకు జీవీఎంసీ ప్రజారోగ్యవిభాగం కసరత్తు చేస్తోంది. ఈమేరకు కేంద్ర ప్రభుత్వ హౌసింగ్, అర్బన్ డవలప్‌మెంట్ మంత్రిత్వశాఖ మున్సిపాల్టీల్లో నీటి సరఫరా, నీటి నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, వరద నీటి కాలువల నిర్వహణకు అనుగుణంగా పలు లక్ష్య ప్రమాణాలను నిర్దేశిస్తూ విడుదల చేసిన " హేండ్ బుక్ ఆఫ్ సర్వీస్ లెవిల్ బెంచ్‌మార్క్" అనే సూచికల పత్రికను అనుసరించి, ఆ సిఫార్సులకు అనుగుణంగా జీవీఎంసీలో పలు లక్ష్యాలు నిర్ధేశించారు. ఈమేరకు 2018-19 సంవత్సరంలో లక్ష్య ప్రమాణాలు నిర్ధేశించుకున్నారు.ఈ మేరకు ఏ ఏ రంగాల్లో ఏమేరకు ప్రగతి సాధించాలన్న అంశమై లక్ష్యాలు నిర్ధేశించినట్టు జీవీఎంసీ చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ ఏ.హేమంత్ వెల్లడించారు.నీటి సరఫరా కనెక్షన్లు 90శాతం, తలసరి నీటి సరఫరా 1151 పీసీడీ, నీటిమీటర్ల కనెక్షన్లు 30 శాతం, ఉచిత నీటి సరఫరా 30 శాతం, నిరంతర నీటిసరఫరా ఒక గంట, నీటిసరఫరా నాణ్యత 100శాతం, ఫిర్యాదుల పరిష్కార సామర్థ్యం 95 శాతం,నీటి సరఫరా ధరల వసూలు శాతం 100శాతం సాధించే విధంగా లక్ష్యంగా నిర్ణయించామని తెలిపారు.నీటి సరఫరా ధరల సేకరణ సామర్థ్యత 90 శాతం, మురుగునీటి నిర్వహణకు సంబంధించి మురుగుదొడ్ల విస్తరణ శాతం 99 శాతం, భూగర్భ, మురుగు కాలువల విస్తరణ శాతం 60శాతం, మురుగు చికిత్స సామర్థ్య సంపూర్ణత 60 శాతం మురుగు చికిత్స నాణ్యత 100 శాతం సాధించేందుకు నిర్ణయం తీసుకున్నారు. మురుగునీటి పునర్ ఉత్పత్తి ,పునర్వినియోగ శాతం 5 శాతం , ఫిర్యాదుల పరిష్కార సామర్థ్యం 95 శాతం, మురుగు నిర్వహణా ధరల వసూళ్ళ శాతం 25 శాతం, మురుగు నిర్వహణ ధరల సేకరణ సామర్థ్యం 15 శాతం, ఘన వ్యర్ధాల నిర్వహణకు సంబంధించి ఇంటింటి ఘన వ్యర్ధాల నిర్వహణ శత శాతం, ఘన వ్యర్ధాల సేకరణ సామర్థ్యం2018-19 సంవత్సరంలో లక్ష్య ప్రమాణాలు నిర్ధేశించినట్టు వివరించారు. శతశాతం, ఘనవ్యర్ధాల వేర్పాటు శాతం 80 శాతం,ఘన వ్యర్ధాల ధరల వసూలు శాతం 80 శాతం,ఫిర్యాదుల పరిష్కార సామర్థ్యం 95 శాతం, ఘన వ్యర్ధాల ధరల వసూలు శాతం శత శాతం, ఘన వ్యర్ధాల ధరల సేకరణ సామర్థ్యం 90 శాతం, వరద నీటి కాలువలకు సంబంధించి వరద నీటి కాలువల విస్తరణ శత శాతం సాధించే విధంగా లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎంఓ తెలిపారు. ఈమేరకు జీవీఎంసీ ప్రజారోగ్యశాఖాధికారులు అవసరమైన కసరత్తు చేస్తున్నారు. స్మార్ట్‌సిటీ, స్వచ్ఛసర్వేక్షణ్ ర్యాంకింగ్ ను కూడా దృష్టిలో పెట్టుకొని, ప్రజా రోగ్య శాఖ పనితీరును మరింత మెరుగుపర్చేం దుకు వీలుగా అధికారులు అవసరమైన చర్యలకు ఉపక్రమిస్తున్నట్టు సీఎంఓ డాక్టర్ ఏ.హేమంత్ తెలిపారు.గత ఏడాది కంటే ఈ ఏడాది గణనీయ మైన ఫలితాలు సాధించాలని, ప్రజారోగ్య శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే ఫలితాలు సాధించవచ్చునని నగర ప్రజలు ఈ సందర్భంగా అధికారులను సూచిస్తున్నారు. ఇప్పటికే పారిశుధ్యం, మంచినీటి సమస్యలపై నగర ప్రజలు నుండి వెల్లువెత్తుతున్న అసంతృప్తి, విమర్శలు నుండి బయటపడేందుకు ప్రజారోగ్య శా ఖ అధికారులు, సిబ్బంది మరింత కృషిచేయా ల్సిన అవసరం వుందని పలువురు పేర్కొంటు న్నారు.

పోటీ ప్రపంచంలో ఆరోగ్యమే ప్రధానం

5కే రన్‌లో ఎమ్మెల్యే గణబాబు



5కే రన్‌లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు

శ్రీహరిపురం, న్యూస్‌లీడర్ ; పోటీ ప్రపంచంలో అందరికీ అత్యంత ప్రధానమైనది, ఆరోగ్యవంతమైన జీవితం అని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే గణబాబు అన్నారు. తెదేపా హయాంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువతీ, యువకులు అలాగే విద్యార్థులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్న ' 5 కే రన్ ' ను ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు జెండా ఊపి ప్రారంభించారు. ఈ 5 కే రన్ శ్రీహరిపురం మీదుగా సింధియా కూడలి వరకూ కొనసాగించారు. అనంతరం అక్కడ ఏర్పాటైనా సమావేశంలో ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతోనే మానసిక ఒత్తిడి తగ్గుతోందని, ఆరోగ్యవంతంమైన జీవితానికి ఎంతగానో దోహదపడుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత చదువుతో పాటు యోగా, ధ్యానం వంటి వ్యాయామలలో విధిగా పాల్గొవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర జీవీఎంసీ కమిషనరు హరినారాయణన్, గీతం వర్సిటీ అధినేత భరత్, సీఐ కేశవరావు, జీవీఎంసీ అధికార యంత్రాంగం, తెదేపా నాయకులు పాండ్రాంగి జయరాజ్, వంశీకిషోర్ యాదవ్, కోరాడ శ్రీనివాసరావు, మజ్జి సోమేష్, పిల్లా అచ్చారావు, కొరిబిల్లి రాము, ప్రభావతి, తోట రత్నం, పెంటకోట అప్పలనాయుడు, నక్కా లక్ష్మణరావు, ఉరుకూటి మహేష్ కార్యకర్తలు పెద్దఎత్తున యువత పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరసన ర్యాలీ



జింక్ కూడలి వద్ద పలు యూనియన్ నాయకుల నిరసనలు

శ్రీహరిపురం, న్యూస్‌లీడర్ ; కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 8, 9వ తేదిలలో చేపపట్టనున్న ' దేశవ్యాప్త సమ్మె 'ను విజయవంతం చేయాలని పలు పరిశ్రమలకు చెందిన యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా శనివారం అన్ని పరిశ్రమలకు చెందిన కార్మికులు నిరసన బైక్ ర్యాలీలను చేపట్టి, జింక్ కూడలి వద్దకు చేరుకున్నారు. అక్కడ నిర్వహించిన కార్మికుల సమావేశంలో సీటొా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగ్‌రావు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిస్కారించుకోవడానికి ఈ నెల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా చేస్తున్న రెండు రోజుల నిరసన సమ్మెలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్‌ఆర్‌టీయూసీ జిల్లా నాయకులు వై మస్తానప్ప, ఐఎన్‌టీయూసీ నాయకులు మంత్రి రాజశేఖర్, భోగవిల్లి నాగభూషణం, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ సన్యాసిరావు, స్టీల్‌ప్లాంట్, షిప్‌యార్డు, నావల్‌డాక్‌యార్డు, బీహెచ్‌పీవీ(బెల్) తదితరులు సంస్థల నుంచి పెద్దఎత్తున కార్మికులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కర్రిఅప్పారావు సేవలు చిరస్మరణీయం

ప్రేమసమాజం ఉపాధ్యక్షుడు బుద్ద శివాజీ



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: దివంగత కర్రి అప్పారావు గవర కమ్యూనిటీకి చేసిన సేవలు చిరస్మరణీయమని ప్రేమసమాజం ఉపాధ్యక్షుడు బుద్ద శివాజీ కొనియాడారు.ఆదివారం తాటిచెట్లపాలెం రైల్వేన్యూకాలనీ కేంద్ర గౌరీ సంఘంలో కర్రి అప్పారావు శతజయంతి సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖాతాలూకా గావున్న సం.1962 సమయంలో అనకాపల్లి గవరపాలెం లో ముందురోజు పేపరు తరువాత రోజు వచ్చేదని, అదే పేపర్ని గంగ పరిదేశమ్మ చెట్టు వద్ద సుమారు మూడు వందల మంది పోటీపడి చదివేవారమన్నారు. ఆరోజుల్లో అనకాపల్లిలో గౌరీ గ్రంథాలయం వ్యవస్థాపనకు ముఖ్యభూమిక కర్రి అప్పా రావు దేవన్నారు.గౌర విద్యార్థులు, యువత రాజకీయంగా, వ్యాపారరంగంలో, విద్యావేత్తలుగా ఎదగాలని ఎంతగానో ఆరాటపడేవారన్నారు. ఆయన స్థాపించిన గ్రంథాలయంలో పఠనం చేసిన ఎంతోమంది విద్యార్థులు వివిద ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడ్డారని ఆనందాన్ని వ్యక్తంచేశారు. కర్రి అప్పారావు ఏకదాటిగా రెండుగంటల పైగా ఉపన్యాసం ఇవ్వగల మేధావన్నారు.శత జయంతిఉత్సవాలలో భాగంగా కర్రి అప్పారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పశ్చిమనియోజకవర్గం ఎమ్మెల్యే పి. గణబాబు, గౌరీ సేవా సంఘం మాజీ సెక్రటరీ ఆళ్ళ అప్పలరాజు, ప్రేమసమాజం జాయిం ట్ సెక్రటరీ శరగడం సత్యన్నారాయణ, గౌరీసేవాసంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీలు వైఎస్ జగన్, ఐతంశెట్టి సురేష్, కోశాధికారి బుద్ద శ్రీనివాసరావు, కంచరపాలెం గ్రామ అభ్యుదయ సంఘం అధ్యక్షుడు పిళ్ళా గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

మామిడి తోటలో ఆత్మీయ వనభోజన మహోత్సవం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ముడసర్లోవ పార్క్ వద్ద గల మామిడి తోటలో ఆదివారం "ఆత్మీయ వన భోజన కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త వంశీ కృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అశేష జనాలతో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సంగం శరత్ థియేటర్ 40వ వార్షికోత్సవ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న థియేటర్ యజమానులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: సంగం శరత్ థియేటర్ 40వ వార్షికోత్సవ వేడుకలు సినిమా అనేది ప్రజల జీతంలో ఓ భాగమైందని విశాఖలో 40 ఏళ్లుగా సంగం శరత్ థియేటర్ 40 వార్షికోత్సవాలు జరపడం ఆనందంగా ఉందని వాటి యజమానులు కోటు మహేంద్రరెడ్డి, కోటు శరత్ కుమార్ రెడ్డి అన్నారు. సంఘం శరత్ థియేటర్ 40వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా థియేటర్ యజమానులు కేక్ కట్ చేసి ఆంద రికీ పంచారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ సొమ్ము ఒకడిది సోకు ఒకడిది అనే చిత్రంతో శరత్, అభియోంకి జరకౌనప్ చిత్రంతో సంగం ఒకే రోజు ప్రారంభమయ్యాయన్నారు. అనంతరం థియేటర్ ప్రారంభం నుండి ప్రాజెక్షన్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఎం. సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో థియేటర్ మేనేజర్లు ప్రసాదరెడ్డి, సుధాకర్ రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా మరుగుదొడ్లకు రంగులు



మరుగుదొడ్లకు నూతన హంగులతో తీర్చిదిద్దుతున్న దృశ్యం

శ్రీహరిపురం, న్యూస్‌లీడర్ ; స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పరిసరాల ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ప్రజా మరుగుదోడ్ల గోడలకు సంబంధిత అధికారుల పర్యవేక్షణలో రంగులతో నూతన హంగులను తీర్చిదిద్దుతున్నారు. బహిరంగ మాలవిసర్జన చేయకూడదని సూచిస్తూ, అందరినీ ఆకట్టుకోనేలా ఈ రంగులతో చక్కగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీంతో పలువురు స్థానికులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
విశాఖపట్నం

పంచాంగం

శ్రీ విళంబి నామ సంవత్సరం,
దక్షిణాయనం,
హేమంత ఋతువు
పుష్య మాసం
శుక్ల పక్షం


పాడ్యమి ప.9-18 వరకు
ఉత్తరాషాఢ రా.8-36 వరకు
వర్జ్యం రా.1-07 నుండి 2-55 వరకు
దు.ము: మ. 12-19 నుండి 1-18 వరకు
పు.దు.ము. మ. 2-31 నుండి 3-33 వరకు
రా.కా: ఉ.7-52 నుండి8-24 వరకు

పల్లె అందాలు

పల్లె గొప్పదా? పట్నం గొప్పదా? అని ఒకప్పుడు ఉపన్యాస పోటీలు పెట్టేవారు. పట్నాల్లో ఉండే పిల్లలు సైతం పల్లె గొప్పదనం గురించి మాటా డేవారు. ఎందుకంటే పల్లెలంటే గౌరవం, మమకారం. గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సాకారం కావాలన్న ఆకాంక్షల్ని వ్యక్తం చేసేవారు. ఇపుడు అలాంటి పోటీలు పెడితే పట్నం గొప్పతనం గురించి చెప్పేవారే అధికులు. పల్లెల గొప్పదనం గురించి కేవలం నాయకుల మాటల్లోనే వింటాం. ఇవాళ పల్లెల్లో ఉండాలని ఎవరూ కోరుకోడం లేదు. ప్రభుత్వాలు పల్లెల అభివృద్ధి గురించి ఎన్ని మాటలు చెప్పినప్పటికీ వాటి విచ్ఛిన్నానికి దారితీసే విధానాలనే అమలు చేస్తు న్నాయి. నగరీకరణకు, పట్టణీకరణకు దారులు సుగమం చేస్తున్నాయి. పల్లెల్నించి వలసలు పెరిగే రీతికి దన్నుగా నిలుస్తున్నాయి. పైకి మాత్రం గ్రామాలు స్వయంపోషకం కావాలన్న గాంధీజీ స్వప్నసాకారం కోసం శ్రమిస్తున్నట్టు పాలకులు తియ్యటి మాటలు చెబుతారు. మాటలకీ చేతలకీ పొంతన లేని తీరు పల్లెల్ని చూస్తే తెలిసిపోతుంది. పల్లెల పచ్చదనం గురించిన వర్ణనలు ఆంధ్ర ప్రాంతపు నవలల్లో ఎక్కువగా కనిపించేవి. వాటిని చదివిన వారు పల్లె పట్టులు అందాల నెలవులుగా భావించే వారు. సంక్రాంతి పద్యాల్లోనూ పల్లెల పచ్చటి అందాలని అతి సుందరంగా వర్ణించేవారు. కానీ వాస్తవంలో పల్లెలు తమ స్వేచ్ఛనీ, సౌంద ర్యాన్నీ కోల్పోతున్నాయి. క్రమక్రమంగా పల్లె దృశ్యం మారింది. పల్లె జీవితం విచ్ఛిన్నమయింది. చెరువులు మాయమయ్యాయి. బావులు ఎండి పోయాయి. వాగులు, ఏర్లు ఎండిపోయి ఏండ్లయింది. ఇసుక తప్ప నీళ్ళు లేవు. ఆ ఇసుకని కూడా కాంక్రీట్ జంగిళ్ళ కోసం తర లించే ఇసుక మాఫియా పెట్రేగిపోతున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే పల్లెల పచ్చదనంలో చిచ్చు పెట్టారు. ఎవరో కాదు బహుళజాతి కంపెనీలు, వారి తాబేదార్లయిన మన ప్రభుత్వాలు, వాటికి ప్రాతినిధ్యం వహించే పాలకులు, సంపన్నదేశాల అడుగులకు మడుగులొత్తే రాజకీయ నాయకులు అంతా కలిసి పల్లెల్ని విధ్వంసం చేశారు. పల్లె జీవితంలోని ప్రశాంతతని కొల్లగొట్టారు. అందుకే పల్లె కన్నీరు పెడుతున్న దృశ్యాల్ని కవులు వినిపిస్తున్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు పదులు దాటినా గ్రామస్వరాజ్యం అనే గాంధీజీ సదాశయం కలగానే మిగిలింది. నిజానికి ఏడుపదుల కిందటితో పోలిస్తే గ్రామీణ జీవితం మరింత ధ్వంసమయింది. వ్యవసాయం దెబ్బతిన్నది. వృత్తులు నాశనమయ్యాయి. వాటిని అంటిపెట్టుకొని వున్న శ్రమైక జీవన సంస్కృతి తన ప్రాభవాన్ని కోల్పోయింది. పల్లె బతుకుని హీనంగా భావించే పరిస్థితి ఏర్పడింది. అందుకే ఇవాళ్టి పల్లెల సంవేదనని 'మట్టిపాట'గా వినిపించారు ఏనుగు నరసింహారెడ్డి. పల్లెల విలాపాన్ని వినిపిస్తూ రాసిన ఈ శతకంలో ప్రతి పద్యాన్నీ 'పల్లె బతుకు మాది పాడుగాను' అనే మకుటంతో ముగించారు. ఇది నిష్ఠూరం, నిరసన స్వరం. పల్లెల్లో బతకడం ఆదర్శంగా భావించే స్థితి ఇవాళ కనిపించదు. ఎందుకంటే బతకాలంటే పని దొరకాలి. భుక్తి గడవాలి. ఏ మనాది లేకుండా మనగలగాలి. తను బతకటం కోసం, నలుగుర్ని బతికించటం కోసం పుట్టిన పల్లె బతకలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నది. తను పనిచేస్తూ పదుగురికి తిండిపెట్టే పల్లె రైతు జీవితపు ఔన్నత్యాన్ని 'కాపుబిడ్డ' కావ్యంలో గానం చేశారు గంగుల శాయిరెడ్డి. ఒకరి కింద పని చేయడం నామోషీగా భావించే వారు కాపు బిడ్డలు. వ్యవసాయం మేలివృత్తిగా తలపోసేవారు. వీధి భాగోతాలు, బుర్రకథలు, వృత్తి పురాణాలు, పటం కథలు కాన రాకుండా పోయాయి. పిందాలు పిట్టముట్టని స్థితిని అర్థంగా చెప్పారు నందిని సిధారెడ్డి ఓ కవితలో. మొబైల్స్ టవర్ల ధాటికి పిట్టల, పక్షుల రెక్కలు తెగిపడ్డవైనాన్ని ప్రతీకాత్మకంగా సూచించారు. ప్రపంచీకరణ గ్రామాల్ని ముట్టడించి బతుకునీ, బతుకులోని సకల సంబంధాల్నీ పరాస్తం చేసిన దృశ్యాన్ని ప్రబలంగా చెబుతున్నారు కవులు.

ఈ విపరీత ధోరణి ఆఖరుకు ఎంత వరకూ వెళ్ళిందంటే మంత్రులు, ముఖ్యమంత్రులు సైతం సహనం కోల్పోయి ఓటేసిన వారినే నిందిస్తున్నారు. తామే గొప్ప అనుకుంటున్నారు. అంతు చూస్తాం, , మీ పని ఫినిష్ అంటూ బాధ్యత గలిగిన వారు మాట్లాడుతూంటే మనం నియంతల పాలనలో ఉన్నామా అనిపిస్తోంది. కాకినాడలో జన్మభూమి కార్యక్రమానికి వచ్చిన చంద్రబాబు తన బస్సుని అడ్డగించారన్న కోపంతో అక్కడ బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి అనరాని మాటలు అన్నారు. మహిళా నేత అని కూడా చూడకుండ ఫినిష్ అయిపోతావు అని తర్జని తో బాబు బెదిరించడం చూసాక ప్రజాస్వామ్యం ఇలా ఉంటుందా అని అనిపించకమా నదు. చంద్రబాబు ఇంతలా మాటలను వాడడానికి కారణం ఆ బీజేపీకి చెందిన మహిళ బాబు పాలనలో అవినీతి గురించి ప్రశ్నించడమే. అంతే కట్టలు తెంచుకున్న కోపంతో బాబు రెచ్చిపోయారు. మహిళ అని కూడా చూడకుండా ఆగ్రహం ప్రదర్శించారు. అలా తనలోని అసలు మనిషిని బయటకు తెచ్చేశారు. ఇలా ఒక ముఖ్యమంత్రే వ్యవహరిస్తే ఆయన యావత్తు రాష్ట్రానికి ఏమి సందేశం ఇస్తున్నట్టు. ఆయన అంతటి వారే ఫినిష్ చేస్తామని అన్నాక శాంతి భద్రతలు సంగతి ఎవరు పట్టించు కుంటారు. బాబు పాలనలో అవినీతిని ప్రశ్నించ కూడదా.. ఒకవేళ ఎవరైన అలా ప్రశ్నిస్తే ఇలాగే బెదిరిస్తారా.. ఇపుడు ఏపీలో ఇదే చర్చ సాగుతోంది. బాబు ఎందుకిలా సహనాన్ని కోల్పోతున్నారన్నదాని పైనా కూడా చర్చ సాగుతోంది. ఇక ఇక్కడ ముఖ్య మంత్రి ఇలా వీరంగం వేశారు, సరే, ఆయన గారి కొలువులో సీనియర్ మంత్రి ఒకాయన తీరు కూడా ఇదే విధంగా ఉండడం విశేషం. జన్మభూమి సభలో వితంతు పింఛను అడిగిన పాపానికి మహిళ అని చూడకుండా అయ్యన్న నానా మాటలు అన్నారు. దుక్కలా ఉండి పింఛన్లు అడిగితే ఎలా ఇస్తామంటూ మంత్రి దుర్భాషలాడారు. కించపరచడం, అవమానించడం ఎంతవరకూ సమంజసమన్న చర్చ సాగుతోంది.

ప్రభువులనే ధిక్కరిస్తారా...!?



మనది ప్రజల చేత, ప్రజల కోసం ఎన్నుకోబడిన పాలన. కానీ ఇది నేతి బీరకాయ చందం తీరు. అసలైన ప్రభువులు ప్రజలు అని చెబుతారు, కానీ మొత్తం అధికారాలు మాత్రం ఏలికలు తమ గుప్పిట్లో పెట్టుకుని ఓటేసిన పాపానికి జనాన్ని బానిసలుగా చేస్తున్నారు. చూస్తున్నారు. ఈ విపరీత ధోరణి ఆఖరుకు ఎంత వరకూ వెళ్ళిందంటే మంత్రులు, ముఖ్యమంత్రులు సైతం సహనం కోల్పోయి ఓటేసిన వారినే నిందిస్తున్నారు. తామే గొప్ప అనుకుంటున్నారు. అంతు చూస్తాం, , మీ పని ఫినిష్ అంటూ బాధ్యత గలిగిన వారు మాట్లాడుతూంటే మనం నియంతల పాలనలో ఉన్నామా అనిపిస్తోంది. కాకినాడలో జన్మభూమి కార్యక్రమానికి వచ్చిన చంద్రబాబు తన బస్సుని అడ్డగించారన్న కోపంతో అక్కడ బీజేపీ కార్యకర్తలను ఉద్దేశించి అనరాని మాటలు అన్నారు. మహిళా నేత అని కూడా చూడకుండ ఫినిష్ అయిపోతావు అని తర్జనితో బాబు బెదిరించడం చూసాక ప్రజాస్వామ్యం ఇలా ఉంటుందా అని అనిపించక మానదు. చంద్రబాబు ఇంతలా మాటలను వాడడానికి కారణం ఆ బీజేపీకి చెందిన మహిళ బాబు పాలనలో అవినీతి గురించి ప్రశ్నించడమే. అంతే కట్టలు తెంచుకున్న కోపంతో బాబు రెచ్చిపోయారు. మహిళ అని కూడా చూడకుండా ఆగ్రహం ప్రదర్శించారు. అలా తనలోని అసలు మనిషిని బయటకు తెచ్చేశారు. ఇలా ఒక ముఖ్యమంత్రే వ్యవహరిస్తే ఆయన యావత్తు రాష్ట్రానికి ఏమి సందేశం ఇస్తున్నట్టు. ఆయన అంతటి వారే ఫినిష్ చేస్తామని అన్నాక శాంతి భద్రతలు సంగతి ఎవరు పట్టించుకుంటారు. బాబు పాలనలో అవినీతిని ప్రశ్నించకూడదా.. ఒకవేళ ఎవరైన అలా ప్రశ్నిస్తే ఇలాగే బెదిరిస్తారా.. ఇపుడు ఏపీలో ఇదే చర్చ సాగుతోంది. బాబు ఎందుకిలా సహనాన్ని కోల్పోతున్నారన్న దానిపైనా కూడా చర్చ సాగుతోంది. ఇక ఇక్కడ ముఖ్యమంత్రి ఇలా వీరంగం వేశారు, సరే, ఆయన గారి కొలువులో సీనియర్ మంత్రి ఒకాయన తీరు కూడా ఇదే విధంగా ఉండడం విశేషం. జన్మభూమి సభలో వితంతు పింఛను అడిగిన పాపానికి మహిళ అని చూడకుండా అయ్యన్న నానా మాటలు అన్నారు. దుక్కలా ఉండి పింఛన్లు అడిగితే ఎలా ఇస్తామంటూ మంత్రి దుర్భాషలాడారు. భర్త చనిపోయిన వారికి పెన్షన్లు ఇవ్వ దానికి అభ్యంతరం లేదు. కానీ దుక్కలా ఉండి పెన్షన్ కావాలంటే ఎలా.? ఊళ్లో భర్తలేదని కొంతమంది పెన్షన్లు అడుగుతున్నారు. ఉన్నాడా పోయాడా చెప్పరు. పదేళ్లుగా జాడాలేదంటున్నారు. అలాంటి వారికి పెన్షన్ ఎందుకిస్తాం.. ఎక్కడి నుంచి ఇస్తాం. మీ భర్తలను రాచి రంపాన పెట్టి తరిమేస్తే మేము పింఛన్ ఇయ్యాలా' అని మహిళలను కించపరిచేలా మాట్లాడారు.మంత్రి మహిళలపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. సమావేశానికి వచ్చిన మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతగల పదవిలో ఉండి ఇంత నీచంగా మాట్లాడతారా అని మండిపడ్డారు. ఇదే విధంగా జన్మభూమి సభల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరికి తోచిన విధంగా వారు ప్రవర్తిస్తున్నారు. గత జన్మభూమి సమయంలో తమకు ఇచ్చిన హామీల సంగతేంటి, అప్పట్లో తాము పెట్టుకున్న అర్జీల అతీగతీ ఏంటన్న దానిపై సభకు వచ్చిన ప్రజలు అడుగుతూంటే ప్రజా ప్రతినిధులకు మండుకొస్తోంది. మీరెవరు మమ్మల్ని అడగడానికి అన్నట్లుగా పోలీసులను పెట్టించి మరీ నెట్టిస్తున్న సన్నివేశాలు కొన్ని చోట్ల కనిపిస్తూంటే, మరికొన్ని చోట్ల సభలోనే వేదిక మీద నుంచి పరుష పదజాలంతో దూషిస్తున్న ప్రజా ప్రతినిధులూ కనిపిస్తున్నారు. ఇవన్నీ ఇలా ఉంటే, ప్రజాస్వామ్యంలో రాజులుగా భావించే ప్రజలను నాయకులమని భావిస్తున్నవారు కించపరచడం, అవమానించడం ఎంతవరకూ సమంజసమన్న చర్చ సాగుతోంది. ప్రజలు నచ్చి మెచ్చి ఓట్లు వేస్తే మంత్రులు, ముఖ్యమంత్రులు అవుతున్నారు కానీ వారు కూడా ఈ దేశంలో పౌరులేనని ఎందుకు మరచిపోతున్నారు. అధికారం చేతిలో పడ్డాక ఓటేసిన జనంపైనే కారు పోనీయడమేనా ప్రజాసేవ అంటే. తాము అన్నిటినీ అతీతులమని, దైవాంశ సంభూతులమని ఏలిన వారు అనుకుంటున్నారా అనిపిస్తోంది. ఈ దేశంలో అంతా ఒక్కటే, అందరూ కలసి తమ పనులు చేసిపెట్టడానికి ఎవరో ఒకరు ఉండాలి కాబట్టి నాయకున్ని ఎన్నుకుంటారు. అంత మాత్రం చేత జనం తీసిపోయినట్లా. నిజానికి జనం కట్టే పన్నులతో సోకులు చెస్తున్న వారు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు. వారి విలాసమంతా జనం సొమ్మేనని గుర్తు పెట్టుకుంటే ఇన్ని మాటలు అనరు. కానీ తామే గొప్ప వారమని, తమను ఎవరూ ప్రశ్నిచకూడదన్న అహంకారమే నయా ప్రజాస్వామ్య వాదులను తయారుచేస్తోందనిపిస్తోంది. నాయకుడన్న తరువాత సమస్యలను వినే ఓపికతో ఉండాలి, సహనం, సంయమనం కూడా ఉండాలి.

అదే విధంగా, ఓటు వేసిన ప్రజలను గౌరవించడం నేర్చుకోవాలి. అంతే తప్ప తనకు హోదాను అప్పగించిన ప్రజలపైనే తిరగబడతానన్న నైజం ఎంతమాత్రం మంచిది కాద న్నది పెద్దలు, మేధావుల మాటగా ఉంది. వెనకటి రోజులలో నాయకులు ఇలాగే ఉండేవారు, ప్రజల కోసం పనిచేసేవారు, వారి బాగోగులు పట్టించుకు నేవారు, అంతే కాదు, వారికి ఎంతో మర్యాద ఇచ్చే వారు, తమ చాంబర్‌కు ప్రజలు వస్తున్నారంటే ఎదురేగి వెళ్లి మరీ వారి సమస్యలను శ్రద్ధగా ఆలకించిన మంత్రులు, ముఖ్యమంత్రులు కూడా స్వాతంత్ర్య భారత దేశంలో ఎందరో ఉన్నారు. మరి, అలా కాకుండా ఇపుడు నాయకుడే గొప్ప అన్న రోజులు తీసుకు వచ్చారు. ఇది మంచి విధానం కాదు, ఇకనైనా ప్రజా స్వామ్యయుతంగా పెద్దలు, పాలకులు వ్యవహిస్తే భావి తరాలకు స్ఫూర్తిని ఇచ్చినట్లుగా ఉంటుంది.

విలువలే ముఖ్యం

ఓసారి గొల్ల పడచులందరూ కాత్యాయనీ వ్రతం చేసుకొందామని అనుకొన్నారు. శుభవారనక్షత్రాలను చూసుకొన్నారు. వ్రతం ఆరంభించేరోజు వచ్చేసింది. వారంతా కలసి యమునానదీతీరానికి వెళ్లారు.

చల్లగా మెల్లగా ప్రవహించే యమునను చూసి అచ్చెరువొందారు. వెంటనే వారి వలువలను దూరంగా ఓ చెట్టుకింద ఉంచి వారంతా ఆ యమునానదీప్రవాహంలోకి జొరబడ్డారు. చల్లని నీరు ఒంటికి తాకగానే మైమరిచి కృష్ణుని గుర్తు తెచ్చుకుని ఆ మురళీరవాన్ని స్మరిస్తూ ఆటపాటలతో కేరింతలు కొట్టటం ఆరంభించారు. వారంతా ఎంతో సంతోషంతో ఒకరిమీద ఒకరు నీరుచల్లుకుంటూ సరస సల్లాపాలు చేస్తున్నారు. ఆ సమయంలో వారి మనసులు తెలుసున్న కృష్ణుడు తన చెలికాండ్రతో అక్కడకు వచ్చాడు. మెల్లగా ఆ గొల్లయువతలకు తెలియకుండా గోపాలుడు వారి వలువలన్నీ తీసేసుకొన్నాడు. వాటిని దాచాడు. ఆ కన్నయ్య మాటలనే మాట్లాడుకుంటూ తమ కోరికలు ఈడేరేలా చేయమని మొక్కుతూ స్నానాలు చేస్తున్న పడతులకీవిషయం తెలియదు. వారంతా ఏదో చప్పుడవుతున్నదని అటు ఇటు చూస్తున్నారు. ఇంతలో కృష్ణయ్య కడిమి చెట్టు ఎక్కాడు. అక్కడనుంచి మురళీరవాన్ని ప్రసరింపచేస్తున్నాడు. ఆ మురళీరవాన్ని విన్న గొల్లపడచుల ఆనందం అంతా ఇంతాకాదు. ఆహా! అదుగో ఆ మురళీధరుడు వచ్చేశాడు అనుకున్నారు. ఆయన దగ్గరకు వెళ్దామని తమ వలువలున్న చోటికి రాబోయారు. అంతలోనే 'ఓ వనితల్లారా! మీరు వలువల్ని వదిలి ఏ విలువలున్న వ్రతాలను చేయబోతున్నారు? నదీస్నానం చేసేటపుడు వలువలు ధరించాలన్న నియమమేదీ అందులో లేదా మీకు వ్రత భంగం కాలేదా'అని అడిగాడు. అప్పుడు తమ తప్పు తెలుసుకున్న ఆ పడతులందరూ 'ఓయశోదానందనా నీవే మమ్ము అన్ని అవస్థల్లోను, అన్ని వేళల్లోను కాపాడే దేవునివి. నీవుండగా మాకు ఇంకేమి కావాలి. నీ అంతటివాడు మరొకడు ఈ భూమి ఉండునా'అని కీర్తించారు. వారి కీర్తనలు విని 'ఆహాహా నాకు మీకు నైజం తెలిసింది. ఇప్పుడు మీకు నా అవసరం ఉంది కనుక నన్ను పొగుడుతున్నారులే. మీ అవసరం తీరిపోతే నన్ను మరిచిపోతారుకదా'అంటూ వారిని ఎగతాళి చేశాడు. వారున్నూ ఏ మాత్రం జంకకుండా 'నంద నందనా! నీ మహనీయత్వం మేము ఎరుగమా ఏమి? అయినా నీవేమన్నా చిన్నవాడివా.. ఈ చిల్లర పనులేమైనా నీకు తగునా. నీవు కావాలంటే ఎవరైనా ఉద్ధరించడానికి పూనుకోవయ్య. ఓరిమితో ఉండి పగవారిని సైతం తనవారిగా చేసుకోవడం నీకే తగును. పసివాడిగా ఉంటూనే విచిత్రాలు చేయదగును నీకే. కానీ ఇప్పుడు నీవు చేస్తున్న పని నీకేమైనా మంచి పేరుతేగలదా ఇక నీ అల్లరి మాని మాకు వస్త్రాలు ఇచ్చి మమ్ము కాపాడుదేవాదిదేవా!' అని వేడుకున్నారు.

వారు అలా వేడుకున్నతరువాత కృష్ణుడు కూడా 'మనసా వాచా కర్మణా కూడా నన్ను నమ్ముకున్నవారికి నేను ఎల్లవేళలా చేదోడుగానే ఉంటాను .వారిని నీడలా నేను కనిపెట్టుకుని ఉంటాను. కానీ పైకి నన్ను స్మరణ చేస్తున్నామనుకొంటూనే లోలోపల ఎగ్గులు తలపెడితే నాకు తెలియకుండా పోతుందా? ' ఏమిటిఅన్నాడు. నా కన్ను గప్పి ఏవేవో చేద్దామంటే చేతనగునా మీకు అని కృష్ణుడు చిరుకోపంతో అన్నాడు.

ఆమాటలకు వారుత్రొటు పడి 'ఓ దేవకీనందనా! ఓ పరమపురుషా! అంతటా నీవే ఉండగా నీ కనులు కప్పి మేము చేయునది ఏమి? మా మనసుల్లోను వెలుపలా ఉన్నది నీవే. ఆ సంగతి నీకును తెలియును.మాకే అప్పుడప్పుడు నీవుకనబడక కలత రేగుతుంటుంది. అప్పుడే మేము నీ స్మరణ మానక చేస్తుంటాము. నీవు మాకు కనిపివ్వకుండా ఒక్కక్షణమైనా ఉండకుము' అని ముగుదలందరూ ముక్తకంఠంతో అన్నారు.

దిన ఫలాలు

సోమవారం -7-1-2019

మేషం: బంధువులతో ఏర్పడిన విభేదాలను పరిష్కరించుకుంటారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు తగదు. అనుకోని విధంగా లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటారు.

వృషభం: ఉద్యోగయత్నాలు అనుకూలిస్తాయి. చిన్ననాటి మిత్రులతో కలిసి ఆనందంగా గడుపుతారు. తండ్రి నుంచి ఆస్తి లాభం పొందుతారు. నూతన ఒప్పందాలు కుదురుతాయి.

మిథునం : బంధువులతో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు. కుటుంబసభ్యుల నుంచి కీలక సమాచారం అందుతుంది. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి.

కర్కాటకం: చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి. శుభవార్తలు అందుకుంటారు.

సింహం: నూతన పరిచయాలు పెరుగుతాయి. దూరప్రాంతాల నుంచి ఆసక్తికరమైన సమాచారం అందుతుంది. విం దువినోదాలలో పాల్గొంటారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

కన్య: దూరపు బంధువులతో కలిసి ఉల్లాసంగా గడుపు తారు. వివాదాల నుంచి బయటపడతారు. శ్రమకు తగిన ఫలితం కనిపిస్తుంది. ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు.

తుల: చేపట్టిన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. దీర్ఘకాలిక సమస్యల నుంచి బయటపడతారు. బాధ్యతలు మరింత పెరుగుతాయి. ఒడిదొడుకులు సమసిపోతాయి.

వృశ్చికం: ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. ప్రయాణాలలో నూతన మిత్రులు పరిచయమవుతారు. అనారోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఉద్యోగాలలో స్వల్ప మార్పులు

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం అందుతుంది. విందువినోదాలలో పాల్గొంటారు. ఆప్తులతో కలిసి ఆనందంగా గడుపుతారు. వాహన సౌఖ్యం పొందుతారు.

మకరం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. మీ ప్రతిభ వెలుగులోకి వస్తుంది. విలువైన వస్తువులు, వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

కుంభం: మిత్రుల నుంచి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. సన్నిహితుల నుంచి ధనలాభం పొందుతారు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

మీనం: సభలు సమావేశాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఆప్తుల నుంచి శుభవార్తలు వింటారు.

మరో శిఖరమెక్కిన అరుణిమ!

కావాల్సినంత గుర్తింపు వచ్చిన తర్వాత చాలా మంది ఆగిపోతారు. ఇక చాల్లే అనుకుంటారు. కానీ.. కొందరు మాత్రం మరో విజయం కోసం అగ్నిపర్వతంలా రగులుతూనే ఉంటారు. ఆ కోవకు చెందినదే అరుణిమ సినా. ఖండాలు దాటి, శిఖరాలు అధిరోహించి మరో రికార్డు సృష్టించింది.

ఎవరెస్ట్ శిఖరం అధిరోహించిన మొదటి దివ్యాంగురాలిగా 2013లో రికార్డు సృష్టించి ప్రపంచాన్ని నివ్వెరపరిచింది అరుణిమ. ఇప్పుడు మరో శిఖరం అధిరోహించి సరికొత్త రికార్డు తన పేరిట రాసుకున్నది. అంటార్కిటికాలోని అత్యంత ఎత్తైన పర్వతం మౌంట్ విన్సన్‌ను అధిరోహించింది అరుణిమ. 4897 మీటర్ల ఎత్తున్న ఈ శిఖరంపైకి మైనస్ జీరో డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో ఎక్కి మువ్వన్నెల జెండా ఎగురవేసింది. తన వైకల్యాన్ని ధిక్కరించి ఆత్మవిశ్వాసంతో శిఖరం అంచులకు చేరింది. ఉత్తరప్రదేశ్‌లోని అంబేద్కర్ జిల్లాలో జన్మించిన అరుణిమ జాతీయ స్థాయిలో ఫుట్‌బాల్, వాలీబాల్ క్రీడాకారిణి. అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతున్న క్రమంలో ఓ ప్రమాదంలో కాలును కోల్పోయింది. ఆ ప్రమాదం ఆమెను ఆటకు దూరం చేసింది. కానీ ఆమె మనసు మాత్రం ఏదో



చేయాలనే తహతహలాడేది. దేశం నా గురించి చర్చించుకోవాలి అని ఆలోచించింది. అంతే ఎవరెస్ట్ పర్వతాధిరోహణ గురించి తెలుసుకున్నది. అప్పటి వరకు వైకల్యంతో బాధపడుతున్న ఎవరూ ఎవరెస్ట్ ఎక్కలేదని తెలుసుకున్నది. అంతే.. తొలిసారి ఎవరెస్ట్ ఎక్కిన మహిళ అయిన బిచేంద్రిపాల్ దగ్గర ట్రైనింగ్ తీసుకున్నది. ఏడాది కాలం పాటు కఠిన శిక్షణ తర్వాత ఎవరెస్ట్ ఎక్కి రికార్డు సృష్టించింది. మళ్లీ ఇప్పుడు మౌంట్ విన్సన్ పర్వతం ఎక్కి దేశ ఖ్యాతిని మరోసారి ఖండాలు దాటించింది.

చరిత్రలో – జనవరి 7

1927 : కృత్రిమ పాదం జైపూర్ ఫూట్ సృష్టికర్త ప్రమోద్ కరణ్ సేథీ జననం.

1935: భారత జాతీయ సైన్సు అకాడమీని కలకత్తాలో నెలకొల్పారు.

1937 : ప్రముఖ రాజకీయవేత్త మరియు మంత్రివర్యులు దొడ్డపనేని ఇందిర జననం.

1950 : సామాజిక సేవికురాలు, సంఘ సంస్కర్త. బాల కార్మికులపై చేసిన కృషికి రామన్ మెగస్సే అవార్డు గ్రహీత శాంతా సిన్హా జననం.

1964 : అమెరికన్ నటుడు నికోలస్ కేజ్ జననం.

ఆచార్యిణి శాంతా సిన్హా, సామాజిక సేవికురాలు, సంఘ సంస్కర్త. బాల కార్మికులపై చేసిన కృషికి రామన్ మెగస్సే అవార్డు గ్రహీత. నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్‌కు చైర్ పర్సన్. పద్మశ్రీ అవార్డు గ్రహీత శాంతాసిన్హా. ఎంవీ ఫౌండేషన్ స్థాపకురాలు. శాంతాసిన్హా ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాకు చెందినవారు. జనవరి 7వ తేదీ 1950 సంవత్సరంలో పుట్టారు. బాల్యంలో సికింద్రాబాద్ సెయింట్ ఆన్స్ హైస్కూలులోనూ, కీస్ హైస్కూల్లోనూ విద్యా భ్యాసం చేశారు. 1972 సంవత్సరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రాజనీతి శాస్త్రంలో పీజీ చేసారు. 1976లో ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం లో ప్రొఫెసర్‌గా చేరారు.




1981 సంవత్సరంలో ఎంవీ ఫౌండేషన్ (మామిడిపూడి వెంకటరంగయ్య ఫౌండేషన్) స్థాపించారు. మొదట్లో సామాజిక మార్పుకోసం, పేదలకు విద్యనందించే దృక్పథంతో ఆరంభించిన ఈ ఫౌండేషన్ 1991 తర్వాత బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం వీధిబాలలకు విద్యాబుద్ధులు చెప్పించింది.

ఈ సంస్థలో 80 వేలకు పైగా స్వచ్ఛందసేవకులు ఉన్నారు. శాంతా సిన్హా విద్యావంతులైన బ్రాహ్మణ కుటుంబంలో జన్మించింది. ఈమె పితామహుడు మామిడిపూడి వెంకటరంగయ్య గొప్ప విద్యావేత్త, సమాజవాది, చరిత్ర ఆచార్యుడు. మద్రాసు విశ్వవిద్యాలయంలో వినూత్న విద్యావిధానానికి కృషిచేసిన సంస్కర్త. తండ్రి మామిడిపూడి ఆనందం చార్టెడ్ ఎకౌంటెంట్. ఆయన రెండుసార్లు రాజ్యసభ సభ్యుడుగా ఎంపికయ్యారు. శాంత సోదరుడు నాగార్జున ఐఏయస్ అధికారిగా పదవిలో ఉండగానే 47వ ఏట మృతి చెందాడు.

మహాభారతం

"నువ్వు అన్నంత పనీ చేయగలవన్న నమ్మకం నాకుంది" అన్నాడు దుర్యోధనుడు."కౌరవాధీశ్వరా! ఇదే నా ఘోర ప్రతిజ్ఞ! శ్రీకృష్ణునితో పాటు ఆ పాండవేయులందర్నీ నా శరాగ్ని కీలల్లో దహించి వేస్తాను. వారి రథ గజ తురంగమ పదాతి దళాలను మట్టి కరిపిస్తాను. ఆ దేవతలే వచ్చి నన్ను ఎదుర్కొన్నా ఆగేది లేదు. అహంకరించి మాట్లాడడం లేదు. బాధతో చెబుతున్నాను. చూడు! ఇందులో ఒక్క మాట కూడా పొల్లు పోనీయను" అన్నాడు అశ్వత్థామ."దుర్యోధనా! నా తండ్రి ద్రోణుడు చాలా కాలం తపస్సు చేసి నారాయణ దేవుని కటాక్షంతో ఒక మహనీయాస్త్రాన్ని సంపాదించాడు. అదే నారాయణాస్త్రం. అది నాకు ప్రసాదించాడతను. ఆ అస్త్రానికి వీరు వధ్యులని, వీరు అవధ్యులని తేడా ఉండదు. శత్రువులందరినీ క్షణంలో తుదముట్టిస్తుంది. ఇదిగో ఇప్పుడే ఆ ఘోరాస్త్ర ప్రయోగంతో పగవారినందరినీ బూడిద కుప్పలు చేసి అఖండ విజయంతో మళ్ళీ నిన్ను కలుస్తాను. వస్తాను" అన్నాడు అశ్వత్థామ. అతని ఘోర ప్రతిజ్ఞ, నారాయణాస్త్ర ప్రయోగం...అదంతా విన్న దుశ్శాసన శకునాది వీరులంతా శంఖాలు పూరించి మహోత్సాహంతో సింహనాదాలు చేశారు. దాంతో శంఖ మృదంగ భేరీ కాహళ భైరవ నాదాలు మిన్ను ముట్టాయి. గజ తరంగమ పదాతి దళాలతో ధరణీతలి వణ వణా వణికింది. కౌరవ సైన్యం పట్టలేని ఉత్సాహంతో పాండవేయుల్ని ఎదుర్కొంది. అర్జునుని ధర్మరాజు సమీపించాడు. ఇలా అన్నాడు."ఇదేమిటి అర్జునా! పలాయనం చిత్తగించిన కౌరవ బలం మహోగ్ర సింహనాదాలతో విరుచుకు పడుతోంది? దీనికి కారణం ఏమయి ఉంటుంది"సమాధానం చెప్పడం ఇష్టం లేనట్టుగా పూరుకున్నాడు అర్జునుడు.

ద్రోణుణ్ణి అన్యాయంగా చంపారని అతనికి కోపంగా ఉంది. ఆ కోపాన్ని అణచుకోలేకపోతున్నాదతను."నిన్నే అర్జునా! ఏమిటిదంతా" రెట్టించాడు ధర్మరాజు."తెలీదా? తన తండ్రిని



అశ్వత్థామ ప్రతిజ్ఞ

అన్యాయంగా సంహరించారన్న విషయం అశ్వత్థామకు తెలిసి పోయి ఉంటుంది. దాని ప్రభావమే ఇది. అశ్వత్థామ సామాన్యుడా? మహా యోధుడు. అద్భుత శౌర్యశాలి. అపూర్వ శస్త్రాస్త్ర సంపన్నుడు. అతని విజృంభణే ఇదంతా" చెప్పాడు అర్జునుడు."అతను పుడుతూనే ఇంద్రుని వాహన తురంగం అయిన ఉచ్ఛైశ్రవం కంఠస్వరంతో గొంతెత్తి అరిచాడు. ఆ అరుపుకి భూమండలం అంతా గజ గజా వణికి పోయింది. అప్పుడే అశరీరవాణి అతనికి 'అశ్వత్థామ' అని పేరు పెట్టింది. అతడే విజృంభిస్తున్నాడిప్పుడు. ఎదుర్కొనగలిగిన మగవాడేడి" అన్నాడు మళ్ళీ అర్జునుడు."తప్పు చేశావగ్రజా! చాలా తప్పు చేశావు. గురుదేవులు భీమసేనుని మాట నమ్మలేదు. నిజం చెబుతావని నిన్ను నమ్మాడు. నమ్మినందుకు ఆ మహా యోధుణ్ణి పొట్టన పెట్టుకున్నావు. అన్యాయం చేశావు. ఇది యుద్ధమా? ఇది యుద్ధ ధర్మమా? ఇలాంటి యుద్ధంలో గెలిచిన రాజ్యాన్ని రేపు నువ్వు అనుభవిస్తావా? ఛీ ఛీ" ఛీదరించుకున్నాడు అర్జునుడు."ధర్మపరులు పాండవులని మనకి పేరు. ఇవాళ్టితో ఆ పేరుకి మచ్చ కలిగించావు. చరిత్ర మనల్ని క్షమించదగ్రజా! క్షమించదుగాక క్షమించదు" అని కన్నీళ్ళు పెట్టుకున్నాడు."ఓ పక్క అరుస్తూనే ఉన్నాను. వినలేదు ధృష్టద్యుమ్నుడు. జుత్తు పట్టి మరీ గురుదేవుల్ని సంహరించాడు. ఇది అధర్మమని తలంపే లేకపోయిందతనికి. అశ్వత్థామకు అది తెలియకుండా పోతుందా? తెలిసే ఉంటుంది. పూరుకుంటాడా? ధృష్టద్యుమ్నుని వదులుతాడా? నేను కాదుగదా మీలో ఎవరూ కూడా అశ్వత్థామను ఇప్పుడు అడ్డుకోలేరు. అతని నుండి ధృష్టద్యుమ్నుని కాపాడలేం" అన్నాడు అర్జునుడు. ధర్మరాజుని అర్జునుడలా మందలిస్తోంటే నోట మాట లేక పాండవేయ ప్రముఖులంతా తలలొంచుకున్నారు. భీముడు మాత్రం అర్జునుని అసహ్యించుకున్నాడు. పట్టలేని కోపంతో గదతో నేలన మోదాడు. పెద్దగా కేక పెట్టాడు.

సంచలన వార్తాపత్రిక
లీడర్ అనకాపల్లి
విశాఖపట్నం
సోమవారం 7-1-2019

రోడ్డు విస్తరణకు సహకరించాలి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: రోడ్డు విస్తరణకు సహకారాన్ని అందించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఉదయం చింతవారివీధి రోడ్డులో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి అక్కడ విస్తరణకు సహకరించని భవన యాజమానులతో ఎమ్మెల్యే పీలా మాట్లాడారు. రోడ్డు విస్తరణలో మిగిలిన భవన యజమానులు సహకరిస్తే పూర్తి స్థాయిలో రోడ్డు పనులు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పీలా అన్నారు.

అర్హులందరికి సంక్షేమ పథకాలు

ప్రజల సమస్యలకు పరిష్కారవేదిక జన్మభూమి సభలు

ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ


మినీ గోకులాలకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: సత్యనారాయణపురం పంచాయతీలో అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్న 180 మంది ఇళ్ల స్థలాలతో పాటు ఇంటి నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఉదయం సత్యనారాయణపురం, కూండ్రం, తగరంపూడి తదితర గ్రామాలలో జన్మభూమి - మా ఊరు సభలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పింఛన్లు, రేషన్‌కార్డులు తదితర పథకాలకు సంబంధించి జన్మభూమిలో దరఖాస్తు చేసుకునేవారికి ఫిబ్రవరి మొదటి వారంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. సత్యనారాయణపురంలో కళ్యాణ మండపం నిర్మాణానికి 25లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. సత్యనారాయణపురం గ్రామ ప్రజలు వర్షాలు వచ్చేటపుడు ప్రయాణం ఇబ్బంది కలుగుతున్న కారణంగా గ్రామాన్ని కలుపుకొని రింగురోడ్డును నిర్మించడం జరుగుతుందన్నారు. 25లక్షల రూపాయల నిధులతో దొంగగెడ్డకు శాశ్వత పరిష్కారాన్ని చేపట్టడం జరిగిందన్నారు. గెడ్డను ఆనుకొని సత్యనారాయణపురం పాఠశాల ఇబ్బందులను తెలుసుకొని ప్రహారీగోడ, దొంగగెడ్డ నిర్మాణాన్ని తన సొంత నిధులతో చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. మూలపేటలో గల ప్రాథమిక పాఠశాలను సందర్శించి పచ్చదానికి అక్కడి హైస్కూలు ప్రధానోపాధ్యాయులు కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ తీసుకున్న శ్రద్ధపై సంతృప్తిని వ్యక్తం చేశారు. కూండ్రం గ్రామంలో 21 లక్షల రూపాయలతో నిర్మించనున్న మినీ గోకులం షెడ్లకు ఆయన శంకుస్థాపన, 13కోట్లతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఎంపీటీసీ చొప్పా క్రాంతిలు స్కూలు ప్రహారీగోడ ఎత్తు చేసేందుకు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణను కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బీవీ రాణి, ఎంపీడీవో బీవీ రమణ, ఎంఈవో దివాకర్, ఆర్‌ఈసీఎస్ ఛైర్మన్ మలసాల రమణరావు, మండలపార్టీ అధ్యక్షులు పచ్చికూరరాము, టీడీపీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, గంగుపాం నాగేశ్వరరావు, కోరాడ మహేష్, తాడి శ్రీరాములు, జోగా బాను, మాజీ సర్పంచ్ శానాపతి స్వరూప్, ఎంపీటీసీ నందారపు సూరిబాబు, తగరంపూడి మాజీ సర్పంచ్ ముమ్మిడి రాములమ్మ, టీడీపీ గ్రామ అధ్యక్షులు నక్కా చెల్లయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో.. మండల కేంద్రంలో ఆదివారం సెజ్ దిబ్బపాలెం వెదురువాడ మార్టూరు గ్రామంలో జన్మభూమి- మా ఊరు. కార్యక్రమం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా విశాఖజిల్లా తేదేపా అధ్యక్షులు ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు. హాజరయ్యారు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి టాక్టర్లు సైకిలు కుట్టు మిషన్లు అందించారు. ఈ సభను ఉద్దేశించి మాట్లాడుతూ సెజ్ దిబ్బపాలెం పేద ప్రజల ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందించామని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరు కొత్త రేషన్ కార్డులకు పింఛన్లకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఎంపీపీ రాజాన రమేష్ కుమార్ జడ్పిటిసి సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షులు జనపరెడ్డి నర్సింగ్ రావు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ధూళి రంగనాయకులు చోడపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటరమణ కూని శెట్టి రమణ మాజీ తాజా సర్పంచ్ బైలపూడి భవానీ రామదాసులు రమణ లాలం నాగేశ్వరరావు మండల ప్రత్యేక అధికారి మిల్టన్ ఎంపీడీవో బలరాముడు ఎమ్మార్వో కృష్ణమూర్తి ఇఓఆర్డి వాసుదేవరావు ఎఓ. రంగాచారి ఆర్ఐలు విజయలక్ష్మి సురేష్ రమణ తదితరులు పాల్గొన్నారు.



ఉత్సాహంగా 5కే రన్


5కె రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే పీలా, ఆర్డీవో సూర్యకళ

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం పట్టణంలో రింగురోడ్డు జంక్షన్‌లో 5కె రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, ఆర్డీవో ఎంపీ సూర్యకళ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటయిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వలన మానసిక ఉల్లాసం, ఉత్సాహాలకు దోహదపడతాయన్నారు. రింగురోడ్డు నుంచి పట్టణంలోని నెహ్రూచౌక్ జంక్షన్ వరకు 5కె రన్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ బి.రాము, టీపీఆర్‌వో రమేష్, టీడీపీ నాయకులు మళ్ల సురేంద్ర, డాక్టర్ సత్యవతి, డాక్టర్ విష్ణుమూర్తి, గాంధీనగరం హైస్కూలు ప్రధానోపాధ్యాయులు దువ్వూరు శ్రీనివాసరావు, బ్రహ్మానందం పాల్గొన్నారు.

కశింకోటలో... జన్మభూమి – మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం కశింకోట తహశీల్దార్ కార్యాలయం నుంచి శ్రీనురెడ్డి బంకు వరకు 5కె రన్ తహశీల్దార్ కె.జ్ఞానవేణి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అనకాపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ చేతులమీదుగా పసుపు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 5కె రన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పీలా కూడా పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులు, ఇంటిగ్రేటెడ్ బాలికల హాస్టల్ విద్యార్థినిలు, ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, ఎంపీడీవో బీవీ సత్యనారాయణ, ఎంఈవో మధుసూదనరావు, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు, పెంటకోట రాము, పంచదార్ల సూరిబాబు, వేగి వెంకటరావు, కాండ్రేగుల సతీష్, హాస్టల్ వార్డెన్లు ఆడారి నర్సింగరావు, ఈవోపీఆర్డీ వీరభద్రరావు, డీపీఎన్ హైస్కూలు పీడీ గోపీచంద్, సిదిరెడ్డి సూర్యనారాయణ పాల్గొన్నారు.

పరవాడలో... 6వ విడత జన్మభూమి – మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం 5కె రన్ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో పరవాడ గర్ల్స్ హైస్కూలులో నిర్వహించారు. 5కె రన్ పరుగును గర్ల్స్ హైస్కూల్ నుంచి సినిమా హాల్ మీదుగా పరవాడ సంతబయలు వద్దకు సాగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కేవీవీ శివ, ఎంపీడీవో కె.కరుణకుమారీ, కె.కరుణకుమారి, ఈవోపీఆర్డీ హేమసుందర్, మండల ప్రత్యేక అధికారి విజయ్‌కుమార్, టీడీపీ నాయకులు పైల రామచంద్రరావు, రెడ్డి శ్రీను తదితర నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం వెన్నెలపాలెం గ్రామ పంచాయతీలో జన్మభూమి – మా ఊరు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి ద్వారా పలు సమస్యలు గుర్తించి పలు సంక్షేమ పథకాలను చేరవేసేందుకు ప్రభుత్వం గ్రామ సభలు ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.కరుణకుమారి, తహశీల్దార్ కేవీవీ శివ, ఈవోపీఆర్డీ హేమసుందర్, ప్రత్యేక అధికారి విజయకుమార్, ఎంపీటీసీలు రధాల సన్యాసిరావు తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఎలమంచిలిలో... ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నతిని తగ్గించేందుకు ప్రధాని నరేంద్రమోదీ కేంద్ర నుంచే వచ్చే నిధులను నిలుపుదల చేయడం సమంజసంకాదని, వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన తీర్పు ఇస్తారని ఎలమంచిలి శాసన సభ్యులు పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. ఆదివారం ఉదయం ఎలమంచిలి పట్టణంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 5కె రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, స్థానిక మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారిలు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి మాట్లాడుతూ మున్సిపాలిటీలో 24వార్డుల్లో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందజేయడం జరుగుతుందన్నారు. ఇల్లులేని నిరుపేదలకు ఎన్టీఆర్ గృహ పథకం కింద ఇల్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా ఈ జన్మభూమిలో అర్జీ పెట్టుకుంట తక్షణమే పథకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాకూరి ప్రసాద్‌రాజు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొటారు సాంబ, కౌన్సిలర్లు కొందూరు శ్రీనివాసరావు, యల్లపు గోపీ, బొడ్డేడ చంద్రరావు, పడాల సూరిబాబు, టీడీపీ నాయకులు ఎ.శ్రీధర్, పట్టణ కార్యదర్శి పిట్ట శ్రీను, ఆడారి వెంకట్, మళ్ల కొండబాబు, ఏపీ జగన్నాథం,



5కె రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే పంచకర్ల, ఛైర్‌పర్సన్ రమాకుమారి

నాగిరెడ్డి శ్రీనివాస్, కాసుబాబు, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాడుగులలో.. ప్రతీ ఒక్కరు క్రీడలలో ఆసక్తి కనబర్చాలని, దాని కారణంగా ఆరోగ్యంగా ఉండవచ్చునని ఎంపీపీ ఓంద్రు గంగమ్మ అన్నారు. ఆదివారం ఉదయం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మాడుగుల ట్రైనింగ్ ఎస్ఐ మహ్మద్ సలీమ్ బేగ్, ఈవోపీఆర్డీ కె.అప్పారావు, పంచాయతీ కార్యదర్శి చదరం రామసత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు జగన్నాథరావు, సత్యనారాయణ కలిసి జెండా ఊపి పరుగు పందాలు ప్రారంభించారు. మాడుగుల బస్టాండ్ నుంచి తాచేరు బ్రిడ్జి వరకు ఏర్పాటు చేసిన 5కె రన్ పోటీలలో బీసీ బాలుర హాస్టల్ విద్యార్థులు జనపరెడ్డి కొండలరావు, శేఖర్ రాము, సాయి, నలుగురు విద్యార్థులు పోటీలలో గెలుపొందారు. దీనికి అధికారులు బహుమతులు అందించారు.

అచ్యుతాపురంలో.. జన్మభూమి కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం అచ్యుతాపురం మండల పరిషత్ కార్యాలయం నుండి 5 కె రన్‌ను అధికారులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజాన రమేష్ కుమార్ ప్రత్యేక అధికారి మిల్టన్ ఎంపీడీవో బలరాముడు ఏవో కృష్ణ, ఎంఈఓ దేవరాయలు, హౌసింగ్ ఏఈ ప్రసాద్, ప్రధాన ఉపాధ్యాయురాలు కొత్తపల్లి విజయ కృష్ణానంద పట్నాయక్, ధర్మరెడ్డి, రాజు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేటలో.. జన్మభూమి మాఊరులో భాగంగా ఆదివారం అధికారులు నిర్వహించిన 5కే రన్ మొక్కుబడిగా సాగింది. సుమారు రెండు గంటల ఆలస్యంగా ప్రారంభించి అరగంటలోనే మమ అనిపించారు.నిర్దేశిత సమయం కంటే అధికారులు ఆలస్యంగా రావడంతో విద్యార్థులు కొంత మంది వేచి చూసి వెళ్లిపోయారు. అందుబాటులో ఉన్న విద్యార్థులతో రన్ ప్రారంభించి ముగించారు.వడ్డాదిలోని హైస్కూల్ నుండి చినప్పన్నపాలెం బస్ షెల్టర్‌వరకు వెళ్లి తిరిగి వచ్చారు.ఈ సందర్భంగా తహశీల్దార్ లక్ష్మీదేవి, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎస్ఐ కృష్ణారావు, ఎంఈఓ సత్యనారాయణలు మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించేందుకు 5కే రన్‌ను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. విజేతలను అభినందించారు. స్థానిక హెచ్ఎం బి.త్రినాధరావు, జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి నర్సింహమూర్తి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

చింతపల్లిలో.. చింతపల్లి మండల కేంద్రంలో 5కె రన్ ప్రారంభించిన పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. హనుమాన్ జంక్షన్ నుంచి చింతపల్లి పురవీధుల ఎదురుగా పాత బస్టాండ్‌కి వరకు 5కె రన్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంవివిఎస్ ప్రసాద్, ఎంపిపి మచ్చమ్మ, జన్మభూమి కమిటీ చైర్మన్ చల్లంగి లక్ష్మణరావు, టిడిపి నాయకులు పెద్దిరెడ్ల భేతాళుడు, ఎంపిడిఒ ప్రేమకరరావు పాల్గొన్నారు.

నాతవరంలో.. మండల కేంద్రమైన నాతవరంలో ఆదివారం ఉదయం 6 గంటలకు జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ నుండి 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు ఇతర అధికారులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సింగంపల్లి సన్యాసిదేవుడు, జెడ్పిటీసీ సత్యనారాయణ, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ పారుపల్లి కొండబాబు, స్థానిక ఎంపిటిసి అపిరెడ్డి మాణిక్యం, కో ఆప్షన్ సభ్యుడు చీపురుపల్లి కళ్యాణ్ రాజు, మండల టిడిపి యూత్ ప్రధాన కార్యదర్శి శెట్టి లోవ, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ శెట్టి గోపి, సగరపు జగన్నాథం, ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ యువత, ప్రజలు పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ ప్రారంభం



బస్‌షెల్టర్ ప్రారంభిస్తున్న ఎంపీ ముత్తంశెట్టి

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల బస్టాండ్ ఆవరణలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఐదు లక్షల రూపాయల నిధులతో నిర్మించిన బస్‌షెల్టర్‌ను ఆదివారం ఉదయం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బస్‌షెల్టర్‌లో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ప్రయాణికులకు మరో ఐదు లక్షలతో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బస్‌షెల్టర్ నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణం 12లక్షలతో నిర్మించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయనతో మాడుగుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు, ఎంపీపీ ఓంద్రు గంగమ్మ, టీడీపీ రూరల్ జిల్లా ఉపాధ్యక్షులు పుప్పాల అప్పలరాజు, అద్దేపల్లి జగ్గారావు, టీడీపీ మండల అధ్యక్షుడు మజ్జి రామారావు, సీడీసీ ఛైర్మన్ మజ్జి తాతబాబు, టీడీపీ నాయకులు నందారపు సన్యాసిరావు, లెక్కల కాశిబాబు, మరువాడ ఈశ్వరరావు, వేగి రాంబాబు, పి.సూర్యనారాయణ వర్మ, ఎస్‌వీ కొండలరావు, వేగి రాంబాబు పాల్గొన్నారు.

కేజేపురంలో జంక్షన్‌లో బస్‌షెల్టర్‌కు శంకుస్థాపన... కేజేపురం జంక్షన్‌లో శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం ఎదుట ఐదు లక్షల రూపాయలతో బస్‌షెల్టర్ నిర్మాణానికి ఆదివారం ఉదయం ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాపేటి నారాయణమ్మ, గోవింద, మాజీ సర్పంచ్ పెంటకోట అప్పారావు, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షులు ఆళ్ల శివకుమార్, వేగి గాంధీ, మద్దాల ప్రసాద్, రాపేటి జోగినాయుడు పాల్గొన్నారు.

మైనింగ్ తవ్వకాలకు టీడీపీ ప్రభుత్వం వ్యతిరేకం

పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



చింతపల్లి, న్యూస్‌లీడర్: విశాఖ మన్యంలో మైనింగ్ తవ్వకాలకు టీడీపీ ప్రభుత్వం తాను పూర్తిగా వ్యతిరేకమని పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి స్పష్టం చేశారు. ఆదివారం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఏజెన్సీలో బాక్సైట్ తవ్వకాలకు లేటర్ తవ్వకాలకు పూర్తిగా వ్యతిరేకమని అన్నారు. తాను టీడీపీలో చేరడం వల్ల బాక్సర్ తవ్వకాలు నిలుపుదల జరిగిందని ఆమె స్పష్టం చేశారు. కొంతమంది ప్రతిపక్ష పార్టీ నాయకుడు టీడీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బాక్సైట్ తవ్వకాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికైనా అసత్య ప్రధాన ప్రచారాన్ని మానుకోవాలని లేదంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆమె స్పష్టం చేశారు. దారకొండ రహదారి నిర్మాణానికి రూ.74 కోట్లు విడుదల చేసిందని రహదారి పనులు సాధ్యమైనంత వేగంగా పూర్తి చేయాలని ఆదేశించామని ఎమ్మెల్యే చెప్పారు.

ఎమ్మెల్యే ఆఫీస్ ముందు సీతారాం దీక్షలు



అనకాపల్లి, న్యూస్‌లీడర్: అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన దీక్షలు ఉగ్రరూపం దాల్చాయి. ఇంత వరకు ఆ గ్రామంలో జరిగిన దీక్షలు ఆదివారం అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందు సత్యనారాయణ ఆఫీస్ వద్దకు చేరుకున్నాయి. టి. వెంకుపాలెం రైతులతో కలిసి ఎమ్మెల్యే ఆఫీస్ పక్కన టెంటు వేసి అక్కడ బైఠాయించారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ సంపతిపురం మాజీ సర్పంచ్ నంబారు శ్రీను తన కుటుంబ సభ్యుల పేర్లను నకిలీ లబ్ధిదారులుగా తయారు చేసి ఆ పేర్లతో సుమారు రెండు కోట్ల రూపాయలు కాజేయడానికి ప్రయత్నం చేస్తే దాన్ని జనసేన పార్టీ అడ్డగించిందన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే పీలా ఏం చేశారో గానీ అనకాపల్లి ఆర్డీవో రైతులకు పరిహారం ఇవ్వకుండా భూములు సేకరించడానికి చర్యలు తీసుకోవడంతో దీక్షలకు దిగామన్నారు. 26 రోజుల పాటు దీక్ష చేపట్టినా అధికారులు స్పందించకపోవడంతో విషయాన్ని పెద్దలకు తెలియజేయడం కోసం ఎమ్మెల్యే ఆఫీస్ సమీపంలో దీక్షలు చేపట్టామన్నారు. శాంతియుతంగా జరిగే దీక్షలకు పోలీసులు కూడా సహకరించాలని కోరారు. అనకాపల్లి ఆర్డీవో కు ఎన్ని సార్లు విన్నవించినా ఫలితం లేకపోవడం వల్లే ఇలా నిరసన వ్యక్తం చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికీ అధికారులు దిగి రాకపోతే మరింత ఉధృతంగా ఆందోళన చేస్తామని సీతారాం తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, సురభి హరీష్, గల్లా వినోద్, దాడి పరదేశినాయుడు, కాండ్రేగుల సునీల్, మారిశెట్టి శ్రీను, పాము పైడిరాజు, రైతులు కుండల లోవరాజు, ఉరుకూటి అప్పారావు, బోర రాజు, ఉరుకూటి బాబూరావు, భరణికాన ముత్యాలు, నంబారు రమణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అధికారంలో వస్తే రాష్ట్రం అభివృద్ధి

గుడివాడ అమర్‌నాద్



అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: మండలంలోని వల్లూరు, రాజుపాలెం, ఎరుకవానిపాలెం, గొర్రెలవానిపాలెం గ్రామాలలో రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమాన్ని ఆదివారం వైఎస్సార్ సీపీ నాయకుడు గొర్లి సూరిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుడివాడ అమర్‌నాథ్ పాల్గొని మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో జగన్ ముఖ్యమంత్రిని చేస్తే పేదలందరికి నవరత్నాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గొర్లి సూరిబాబు, భీశెట్టి జగన్, పల్లెల శివ, సమీర్, మర్రిపల్లి శోభ, స్థానిక నాయకులు సింహాద్రి, శ్రీను, సింహాద్రి శ్రీను, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా మళ్ల జగన్నాథం కళ్యాణ మండపంలో చంద్రన్న సంక్రాంతి కానుకలను పట్టణ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ కేకేవీఏ నారాయణరావు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డీలర్లు అసోసియేషన్ అధ్యక్షులు నాయుడు పాల్గొన్నారు.
–న్యూస్‌లీడర్, అనకాపల్లి టౌన్.


ఆడ పిల్లల ఉచిత వైద్య శిబిరం



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: అచ్యుతాపురం మండల కేంద్రం లో ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలల్లో ఆదివారం బ్రాండిక్స్ వారి ఆధ్వర్యంలో 27వ ఉచిత ఆడపిల్ల వైద్య శిబిరంలు ప్రతి నెల మొదటి ఆదివారం మూడు ఆది వారాల్లో ఈ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఆడపిల్లలు మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. వచ్చినవారికి స్త్రీ వైద్య నిపుణుల ఆధ్వ ర్యంలో వైద్య బృందం ఫ్రెంచ్ కంట్రీకి చెందిన నర్సులు వైద్య సలహాలతో ఆడపిల్లలకు వైద్య పరీక్షలు సలహాలు చికిత్సలు వయసుతో పాటు వచ్చే శారీరక మానసిక మార్పులు పై సలహాలు జాగ్రత్తలు ఆహారపు అలవాట్లు వాటి ఉపయోగము నిపుణుల సలహాలు సూచనలు ఇస్తారు ఆరోగ్యంపై అవగాహన రక్తపరీక్షలు నోటి పరీక్ష ఎక్సరే ఎండోస్కోపీ మెమ్మోగ్రఫీ పరీక్షలు రెగ్యులర్ ఆరోగ్య పరీక్షలు జరిపించి బస్సు వద్ద స్కానింగ్ ఎక్స్రే సదుపాయం జరుగుచున్నవి. బ్రాండిక్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మంచి సేవ కార్యక్రమాలు విశాఖ గ్రామప్రజలందరూ వినియోగించుకోవాలని బ్రాండిక్స్ ఇండియన్ పార్టనర్ దొర స్వామి తెలిపారు.

సుజల స్రవంతికి భూములిచ్చేది లేదు

సర్వే పనులను అడ్డుకున్న పంగిడి గ్రామస్తులు


భూముల్లో బైఠాయించిన గ్రామస్తులు


బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు నిర్మాణానికి సర్వే పనుల కోసం వచ్చిన అధికారులను మండలంలోని పెదపూడి శివారు పంగిడి గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా పంగిడి గ్రామం ఖాళీ చేయాల్సి వస్తుంది. ఈ నేపధ్యంలో గ్రామస్తులు సర్వేని అడ్డుకున్నారు. గ్రామాన్ని ఖాళీ చేయబోం, మా భూములిచ్చేది లేదంటూ రోడ్డుపై బైఠాయించి నిరశన తెలిపారు. మమ్మల్ని కాదని మా భూములను సర్వే చేస్తేప్రాణాలైనా వదులుతాం కానీ గ్రామాన్ని ఖాళీ చేయబోమని స్థానికులు హెచ్చరించారు. సర్వే చేయబోయే భూముల్లో పాతడానికి తెచ్చిన జెండాలను లాక్కొని తగులబెట్టారు. అధికారులు గ్రామాన్ని విడిచి వెళ్లకపోతే మంటల్లో దూకేస్తామని మహిళా రైతులు హెచ్చరించారు. చాలా సేపు నిరీక్షించిన అధికారులు చేసేది లేక సర్వేచేయకుండానే వెనుతిరిగారు. సుజల స్రవంతి ప్రాజెక్టులో భాగంగా మండలంలోని పంగిడి, రావికమతం మండలంలోని తోటకూరపాలెంలలో బ్యాలెన్సింగ్ రిజర్వాయరు నిర్మించాల్సి ఉంది. దీనిలో భాగంగా ఈ రెండు గ్రామాలను ఖాళీ చేయించడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం ఇరిగేషన్ డిఈలు తిరుమలరావు, మణి, అనకాపల్లి ఆర్డీవో కార్యాలయ సర్వే అండ్ ల్యాండ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ బాబూరావు, మండల సర్వేయర్ హరీష్ తదితరులు పంగిడిలో భూములు సర్వే చేయడానికి వెళ్లారు. దీంతో గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ వల్ల మాకు కంటి మీద కునుకు లేకుండా పోయిందని గ్రామానికి చెందిన లాలం అప్పలనాయుడు, చనుమూరి శ్రీను, నాగమణి, చొప్పా లోవ, మామిడివాడ చినబ్బాయి, సత్తిబాబు, రుత్తల నూకరాజు, లాలం శ్రీను, కన్నమ్మ , పోలిరెడ్డి సత్యవతి, ఎడ్ల కృష్ణ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

నిధులున్నా అభివృద్ధి సున్నా



డుంబ్రిగుడ న్యూస్‌లీడర్: మండల పరిధిలో ఉన్న ప్రముఖ పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం అభివృద్ధి లేమితో కొట్టిమిట్టాడుతుంది. ప్రభుత్వం దీనిని అభివృద్ధి చేయడానికి నిధులు సమకూర్చినా అభివృద్ధి మాత్రం జరగడం లేదు. చాపరాయి పర్యాటక కేంద్రాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేయడానికి ఏపీ టూరిజం శాఖలో విలీనం చేరుకున్నా స్థానికంగా పాడేరు సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికా రులు ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలో టెండర్లు ద్వా రా నిధులు రాబట్టి వాటి ద్వారా చాపరాయిని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకున్నారు. ఈ కోవలోనే గత ఆరేళ్లుగా సుమారు 60, 70 లక్షల రూపాయలు రాబట్టి కించుమండ భారతీయ స్టేట్‌బ్యాంకులో ఉంచినా వాటిని ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో ఖర్చు చేయలేదని పర్యాటకులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. చాపరాయిని అన్ని విధాలా అభివృద్ధి చేయక పోయినా టికెట్ రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారని పర్యాటకులు ఆందోళన చెందుతున్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే పర్యాటకులకు కనీసం దాహన్ని తీర్చడానికి మంచినీటి సౌకర్యం కూడా కల్పించలేదని పర్యాటకులు వాపోతున్నారు. అలాగే వాహనాలు నిలుపుదలకు సరయిన ప్రదేశాలు చూపకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని ఆందోళన చెందుతున్నారు. అలాగే జలపాతంలో ఉన్న ప్రమాదకరమైన ప్రదేశాల్లో హెచ్చిరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో పర్యాటకులు తమ ప్రాణాలను బలిదానం చేస్తున్నారని వాపోతున్నారు. అలాగే చాపరాయి పర్యాటక కేంద్రం ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలకు ఈ ప్రదేశం నిలయాలుగా మారుతున్నాయని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

భవిత ప్లేస్కూలులో వైద్య శిబిరం


మాట్లాడుతున్న డాక్టర్ శశిధర్

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: పట్టణంలో గవరపాలెంలో భవిత ప్లే స్కూలులో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ హొమియో వైద్యులు డాక్టర్ బి.శశిధర్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించవలసిన అవసరం తల్లిదండ్రులదేనని అన్నారు. చిన్నతనం నుంచి జంక్‌పుడ్లు, డ్రింక్లు తదితర వాటి నుంచి కాపాడవలసిన బాధ్యత ప్రతీ తల్లిదండ్రులపైన ఉందన్నారు. దీనిలో ప్రధానంగా చిన్నారులు వారి నడవడికలపైన కూడా అనుక్షణం బాల్యదశలోనే బాధ్యత తీసుకోవాలన్నారు. రోగ నిర్ధారణ తెలియకుండా చిన్నారులకు మందులను వాడకూడదని అన్నారు. డాక్టర్ బి.హరిప్రియ మాట్లాడుతూ పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని అందించే దిశగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.లీలావతి, కరస్పాండెంట్ శ్రీనివాసరావు, ఇతర ఉపాధ్యాయులు తేజ, విజయ తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్ ఉత్తరాంధ్ర జోన్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: శ్రీస్వామివివేకా **వివేకానంద జయంతోత్సవాలు ప్రారంభం** నంద 156వ జయంతోత్సవాల్లో భాగంగా లలిత భక్త మండలి బృందంవారిచే లలితాపారాయణంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రతిరోజు సాయంత్రం 5గంటలకు విష్ణు సహస్రనామాలు, సేవా కార్యక్రమాలు ఉంటా యన్నా రు. రామ కృష్ణ మఠం నుంచి వైఎంసి వరకు వివేకా నంద వాక్ నిర్వహిస్తారన్నారు. ఈ కార్య క్రమంలో ఎంఎస్ఎన్ పాత్రులు, ఉమాదేవి, లలిత భక్తమండలి బృందం వారు పాల్గొన్నారు



హెల్త్ క్యాంపునకు విశేష స్పందన



రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాల ఎన్ఎస్-ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో 4వ రోజు కార్యక్రమంలో భాగంగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. హెల్త్ క్యాంపులో భాగంగా డాక్టర్ అగర్వాల్ ఆసుపత్రి వారు కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ఇందూస్ ఆసుపత్రి వారు పళ్లకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ ఎస్ శోభారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ హెల్త్ చెకప్‌కు బీమ్‌నగర్, అల్లిపురం వార్డు ప్రజలు హాజరై కంటి , దంత సంబంధ సమస్యలకు అవసరమైన మందులు కూడా రోగులకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్, ఎన్ఎస్ఎస్ 1,2 యూనిట్ కో ఆర్డినేటర్ ఎస్వీ ప్రసాద్, కె గీతాంజలి, ఎన్ శారద, పివి రమణారెడ్డి, కె సుధ, పి పద్మ ప్రియలు పాల్గొన్నారు. జన్మభూమి కార్యక్రమంలో రైతు సంక్షేమం, ఫుడ్ ప్రాసెసింగ్ అంశాలపై ప్రతిజ్ఞ చేయటం జరిగింది. పై అంశాలలో ప్రజలలో అవగాహన తొలగించడం జరిగింది.

7న విద్యుత్ టారిఫ్‌పై ఏపీఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఈ నెల 7న 2019-20 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ సప్లై వ్యాపారాలకు గాను సమగ్ర ఆదాయ ఆవశ్యకత ప్రతిపాదనలు, నాల్గవ నియంత్రణ కాలం మొత్తానికి అనగా 2019-20 నుండి 2023-24 వరకు పంపిణీ వ్యాపారానికి గాను , వ్యాపార ప్రణాళి కకు గాను సమగ్ర ఆదాయ ఆవశ్యకత (ఎఆర్ఆర్) మరియు వీలింగ్ ఛార్జీల టారిఫ్ (ఎఫ్ పిటి), ఏపీట్రాన్స్ కో సమర్పించిన నాల్గవ నియంత్రణ కాల వ్యవధి (2019-20 నుండి 2023-24 వరకు)కు యస్ఎల్ డిసి పనికి మరియు దాని సరఫరా వ్యాపార నిమిత్తము, ప్రతిపాదిత రేట్లు (ఎఫ్‌బిటి) (సరఫరా రేట్లు) వివరాలు దాఖలు చేయుటకు మరియు బహుళ సంవత్సర సరాసరి ఆదాయ అవసరాలు (ఏఆర్ఆర్) ప్రతిపాదనలపై ప్రజా భిప్రాయ సేకరణ ఏపీఈఆర్సీ నిర్వహిస్తుందని తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ (పీపీ,ఆర్ఏ అండ్‌క్యూసీ) వైఎస్ఎన్. ప్రసాద్ తెలిపారు. సోమవారం విశాఖపట్నం కార్పోరేట్ కార్యాలయ ప్రాంగణంలోని ఏటిసి భవనంలో ఉదయం 10 గంటల నుండి సభ ముగి సేవరకు, ఏపీఈఆర్సీ నిర్వహిస్తుందన్నారు. ఏపీ ఈఆర్సీ ఛైర్మన్ జస్టిస్ జి.భవాని ప్రసాద్, సభ్యులు పి.రామ్మోహన్, డా. పి.రఘు విద్యుత్ విని యోగదారుల నుంచి అభిప్రాయాలను సేకరిస్తారు. ప్రతిపాదిత విద్యుత్ ఛా ర్జీలపై విద్యుత్ సంస్థలకు ఇప్పటికే తమ అభ్యం తరాలు, సూచనలు సమ ర్పించిన వారే కాకుండా అన్ని వర్గాల ప్రజలు ఇందులో పాల్గొని వారి అభిప్రాయాలను తెలియచేయవచ్చున్నారు.


11న విజ్ఞాన్ పూర్వ విద్యార్థుల సమావేశం



పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ స్థానిక దువ్వాడలోని విజ్ఞాన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల ఈనెల 11న పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహిస్తున్నట్టు ఒక ప్రకటనలో తెలియజేసింది. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను కళాశాలలో విడుదల చేసారు. ఈ సందర్బంగా కళాశాల రెక్టర్ డాక్టర్ వి మధు సూధన్ రావు మాట్లాడుతూ 2006 నుండి 2018 సంవత్సరం వరకు కళాశాల నుండి పట్టభద్రులైన వారందరికీ ఈ సమావేశం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే అందరికి ఆహ్వానాలు పంపామని, ఆహ్వానాలు అందకున్నాపూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో కలసి సమావేశానికి హాజరు కావాలని కోరారు. వివిధ దేశాలు మరియు రాష్ట్రాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరూ సంక్రాంతి పండగకి స్వస్థలాలకు వస్తారు కాబట్టి వారు కళాశాల ఏర్పాటు చేసే పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి కూడా హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ ,విభాగాధిపతులు కోరారు. కళాశాలలో చదువుకొని ఇక్కడే అధ్యాపకులుగా చేరిన పూర్వ విద్యార్థుల చేతుల మీదుగా ప్రచార పత్రికని విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో డీన్స్ ,బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

37వ వార్డులో జన్మభూమి



ప్రజలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : 35,37వ వార్డులలో ఎంబీసీ చైర్మన్ కాకి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన 6వ విడత జన్మభూమి మన ఊరు కార్యక్రమానికి 37వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ముఖ్య అతిధులు పాల్గొన్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు చంద్రన్న భీమా ,చంద్రన్న పెళ్లి కనుక ,నిరుద్యోగ భృతి ,బీసీలోన్లు ,స్సీలో న్లు ,బీసీ సంక్షేమ పథకాలు,అంగన్వాడీల ద్వారా పిల్లలకు ,గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ , పుట్టి న బిడ్డలకు ఎన్టీఆర్ కిట్లు ,విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు ఇలా 114 సంక్షేమ పథకాలు పెట్టిన ఏకైక ప్రభుత్వం తెలు గుదేశం ప్రభుత్వం వార్డు అధ్యక్షులు గంకల అప్పారావు అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పిల్లలకు వినోదాన్ని అందించడమే వీఎంఆర్డీఏ లక్ష్యం

వీఎంఆర్డీఏ కమిషనర్ బసంత్ కుమార్



బాలనటి జాహ్నవిని సత్కరిస్తున్న బసంతకుమార్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఆహ్లాదకర వాతావరణంలో పిల్లలకు వినోదాన్ని పంచడానికి విఎంఆర్‌డీఏ ద్వారా కృషి చేస్తున్నామని కమిషనర్ బసంత్ కుమార్ అన్నారు. వీఎంఆర్డీఏ బాలల ప్రాంగణంలో ప్రదర్శించిన ముత్యాలు కల్లా ఆప్టిమస్ చలనచిత్రాన్ని సతీసమేతంగా వీక్షించారు. అనంతరం సాలుగా నటించిన బాలనటి జాహ్నవిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలకు సందేశాన్ని అందించే చిత్రాలను ప్రదర్శిస్తున్నామని తల్లిదండ్రులతోపాటు పిల్లలు కూడా పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారని తల్లిదండ్రుల సలహాలను కూడా స్వీకరించి భవిష్యత్తులో పిల్లలకు ఉపకరించే కార్యక్రమాలలో నిర్వహించనున్నామని అందుకు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సహకారం ఎంతైనా అవసరమని అన్నారు. బాలనటి జాహ్నవి లాగానే ఎంతో మంది జాహ్నవిలు పూర్ణలో ఇదే వేదికపై నుండి సన్మానం పొందాలని పిల్లలనుద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో జాహ్నవి తల్లిదండ్రులతో పాటు అనేక మంది ఉపాధ్యాయులు, పిల్లలు, వారి తల్లిదండ్రులు, నరవ ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

హామీలను మరచిన బాబుకు బుద్ధి చెప్పండి

ఉత్తర నియెజక వర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కె.కె.రాజు



సమావేశంలో మాట్లాడుతున్న కె.కె.రాజు

ఎన్‌ఏడీన్యూస్ లీడర్: చంద్రబాబూ నీకో దండం... నువ్వు మాకు వద్దు" అంటూ ఏపీ ప్రజలే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని తిరస్కరిస్తారని ఉత్తర నియెజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయ కర్త కె కె రాజు అన్నారు. ఈ మేరకు 40 వార్డ్ మహారానివీధి లో "నిన్ను నమ్మం బాబు" కార్యక్రమం వార్డ్ వైస్సార్సీపీ అధ్యక్షుడు లో పాల్గొన్నారు .తొలుతగా కాలనీలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం స్థానికులతో మాట్లాడుతూ అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టారు .చంద్రబాబు కారణంగానే ఏపీకి ప్రత్యేక హోదా రాలేదని ఆరోపించారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాత్రమే ఏపీకి ప్రత్యేక హోదా కోసం మొదటినుంచి పోరాడుతున్న ఏకైక నాయకుడని అన్నారు.చంద్రబాబు దుర్మార్గపు పాలనకు రాబోయే ఎన్నికలలో ప్రజలు చరమగీతం పాడతారని జోష్యం చెప్పారు. ఏపీ ప్రజలు చంద్రబాబు చేతిలో రెండోసారి మోసపోవడానికి సిద్ధంగా లేరన్నారు. "ఏపీకి ఏం చేశాడని చంద్రబాబు మళ్లీ రావాలి" అంటూ ప్రశ్నించారు. గడిచిన ఎన్నికల్లో 600 మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను నట్టేట ముంచారని పేర్కొన్నారు .ఈ కార్యక్రములో షేక్ బాబ్జి , ఉత్తర నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు నంబాళ్ల ఈశ్వర రావు, తుళ్ళి చంద్రశేఖర్ ,కోరువాడా చిన్న ,రాయుడు శ్రీను , బూసా రామలక్ష్మి సుశీల ఆదిలక్ష్మి ,దేముడు , పైడి రెడ్డి, ప్రసాద్, బాను సత్య కనక రాజు స్థానికులు మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు .

ఓటరు నమోదు ప్రక్రియ చాల క్లిష్టతరం

ఆడారి కిషోర్ కుమార్



ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ నమూనా కవర్ పేజీని ఆవిష్కరిస్తున్న కిషోర్‌కుమార్

ఎన్‌ఏడీన్యూస్‌లీడర్ :ఉపాధ్యాయుల వృత్తి ప్రవృత్తుల సమాచార వేదికగను, అటుప్రభుత్వం, ఇటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార వారధిగాను, మరోవైపు ఉపాధ్యాయులలో కళాభినివేశాల అభివృద్ధికి సారధిగాను పనిచేసేటట్లు త్వరలో ప్రారంభించనున్న తెలుగు మాస పత్రిక ఉపాధ్యాయ మిత్ర ను అందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నట్లు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటి చేస్తున్న ఆడారి కిషోర్ కుమార్ అన్నారు.ఈ మేరకు ఆదివారం తాటిచెట్ల పాలెం ఉత్తరాంధ్ర ఎమ్మెల్యే అభ్యర్థి కార్యాలములో ఆ పత్రికకు సంబంధించి నమూనా కవర్ పేజీని ఆవిష్కరించారు .ఈ మేరకు అయన మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల వారికీ పత్రికలు ఉన్నాయి కాని ప్రత్యేకంగా ఉపాధ్యాయులకు సంబం ధించిన ఎన్నో విషయాలను ప్రజలకు తెలియపరిచే ఒక మంచి ఆలోచన తో ఈ పత్రిక తన ఆధ్వర్యంలో త్వరలో విడుదల కానుందని కిషోర్ అన్నారు. ఈ పత్రిక నడకలో అటు ఉపాధ్యాయులు , విద్యాశాఖ మరియు ఉపాధ్యాయ సంఘాల సహాయ సహకారాలు కోరుకుతున్న అని ఆయన ఈసందర్బంగా అన్నారు. త్వరలో రానున్న ఈ పత్రికకు ఉపాధ్యాయులంతా రచనతోను, వ్యాసాలవ్యాసాలతోను పరిపుష్టం చేయివలసిందిగాను ఆయన కోరారు. పత్రికకు సంబంధించి అందరి సహకారాన్ని కోరుతూ కేవలం ఉపాధ్యాయుల సంపూర్ణ అభివ ృద్ధికే సహకరిస్తున్న ఉపాధ్యాయ మిత్రాను అందరూ స్వీకరించవలసిందిగా కోరారు. ఉత్తరాంధ్ర ఎం ఎల్ సి ఎన్నికలలో ఓటర్లు అయినా ఉపాధ్యాయుల ఓటర్ల నమోదు ప్రక్రియ చాల క్లిష్టతరము గా ఉందని దానిని సరలీక ృతం చేయాలనీ కిషోర్ కోరారు .అలాకాని పక్షంలో ప్రజాస్వామ్యంలో వోటింగ్ విధానం వృధాకానుందని ఈ సమస్యపై అధి కారులు తక్షణ స్పందించి తగు చర్య తీసుకోవలసిందిగా కిషోర్ కోరారు.ఈ సమావేశంలో డా . చలపతి , రాజు జీవీఎంసీ ప్రైమరీ స్కూల్ మాస్టారు , అర్ రాంబాబు (సీనియర్ ఇన్స్ట్రక్టర్ గవర్న మెంట్ పాలిటెక్నిక్) , మోదు రాజేశ్వరరావు (పత్రిక సంపాదకుడు),భాస్కర్ పాల్గొన్నారు.

బీజేపీకి రానున్నది గడ్డు కాలమే

కలిశెట్టి అప్పలనాయుడు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కలిశెట్టి అప్పలనాయుడు

శ్రీకాకుళం, న్యూస్‌లీడర్ బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు ఏపీలో టీడీపీ వైఫల్యమే అంటూ చేసిన వ్యాఖ్యలను తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మానవ వనరుల అభివ ృద్ధి కమిటీ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు గట్టిగా తిప్పి కొట్టారు. ప్రజా వ్యతిరేక విధానాలతో పాటుగా మోదీ నియత ృత్వ పోకడలతో దేశ ప్రజలు తీవ్రంగా విసిగిపోయారని కలిశెట్టి విశ్లేషించారు. ఎదుటి పార్టీలపై వ్యాఖ్యానించే ముందు తమ పార్టీ పరిస్థితుల్ని గమనిస్తే హుందాగా ఉంటుందని సూచించారు. గత రెండు సంవత్సరాలుగా ఎక్కడ ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీజేపీ ఘోరంగా ఓటమి పాలైన విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు. తెలంగాణతో పాటుగా మరో నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో చావు దెబ్బ తిన్న మోదీ గ్యాంగ్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలిపారు. ఏపీ ప్రజలకు మోదీ చేసిన అన్యాయానికి ప్రతీకారంగా కర్ణాటక ఎన్నికల్లో అక్కడి తెలుగు ప్రజలు బీజేపీకి ఇచ్చిన షాక్ మోదీ మరియు అతని బ్యాచ్ మరచిపోకూడదని జీవిఎల్ కు హితవు పలికారు. దేశ ప్రధాని హోదాలో మోదీ చెబుతోన్న అబద్ధాలను ఏపీ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. 16 వేల కోట్ల రూపాయల లోటు బడ్జెట్ తో రాజధాని కూడా లేకుండా ప్రారంభమైన ఏపీపై మోదీ దాడిని అన్ని వర్గాల వారూ తీవ్రంగా ఖండిస్తున్నారని చెప్పారు. అవరోధాలనే అవకాశాలుగా మార్చుకుంటూ, ఒక్కొక్క ఇటుక పేర్చుకుంటూ ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఏకైక నేత చంద్రబాబే అనే విషయాన్ని యావత్ దేశం గుర్తించిందని అభివర్ణించారు. కేవలం అధికార యావ కోసం మోదీ, కేసీఆర్ మరియు జగన్ కలిసి ముగ్గురు మోదీలుగా తయారైయ్యారని దుయ్యబట్టారు. ఎందరు ఎన్ని కుట్రలు చేసినా రానున్నది చంద్రన్న దార్శనీకతలో రామన్న రాజ్యమే అని కలిశెట్టి జోస్యం చెప్పారు.

సంక్షేమ పథకాలు అందించడమే టీడీపీ ధ్యేయం



జన్మభూమిలో ప్రతిజ్ఞ చేస్తున్న చేస్తున్న ఎంపీడీఓ రేణుక తదితరులు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : మండలంలో తెలుగుదేశం పాలనలోనే పేదలైన అర్హులందరికి సంక్షేమ పథకాలు అందటంతో పాటు గ్రామాలు అభివృద్ధి జరిగిందని మండల పరిషత్ అద్యక్షుడు తర్ర రామక్రిష్ణ అన్నారు. మండలంలో గల కిష్టుపురం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరో 3నెలల్లో కోటబొమ్మాళి మండలంలోని ఏ గ్రామంలోను మట్టిరోడ్డు లేకుండా చేస్తానని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారని, అలాగే కోటబొమ్మాళి మండలాన్ని సర్వాంగ సుందరంగా తీర్చుదిద్దుతానన్నారు. అలాగే ఆగ్రామాల ప్రజలతో మాట్లాడుతూ మీ గ్రామంలో వీధుల్లో ఎక్కడైన సీసీరోడ్ల, డ్రైనేజీల తదితర సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. కుల వృత్తువారికి గ్రూప్‌లుగా సబ్సిడీ రుణాలు, ఇల్లు లేని లబ్ధిదారులకు ఇల్లు మంజూరు, అర్హులైన అందరికి పించన్లు పంపిణీ చేశామని, మరో రెండు నెలల్లో రేషన్ కార్డులు లేనివారికి త్వరలో మంజూరు చేస్తానన్నారు. గతంలో 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్దిని విస్మరించటం వల్లనే గ్రామాల అభివృద్ధి కుంటుపడి ఈ పరిస్థితి దాపురించిందని విమర్శించారు. అనంతరం పేదలకు చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మెన్ వెలమల విజయలక్ష్మీ, జెడ్‌పీటీసీ ప్రతినిధి నంభాళ శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షుడు బోయిన రమేష్, ఎంపీటీసీ వెలమల కామేశ్వరరావు, కోటబొమ్మాళి మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రి, తహశీల్ధార్ వాన శివబ్రహ్మానందం, ఉపాధిహామీ ఏపీఓ జి. హరిప్రసాద్, పలువురు మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కాగా అలాగే కోటబొమ్మాళి మండలం పట్టుపురం గ్రామంలో ఎంపీడీఓ ఎం. రేణుక అద్యక్షృతన జన్మభూమిగ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ మాగ్రామానికి త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని అధనంగా మరో రెండు బోర్లు వేయాలని మహిళలు విజ్ఞప్తి చేశారు. ఎంపీడీఓతోపాటు వ్యవసాయాధికారి ఎన్. శ్రీనివాసరావు, ఉపాధిహామీ ఏపీఓ జి. హరిప్రసాద్, విద్యుత్‌శాఖ ఏఈ ఎం. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అండగా

వన్‌స్టాప్ సెంటర్లు

శృంగవరపుకోట,న్యూస్‌లీడర్: సమాజంలో, బహిరంగ ప్రదేశాల్లో వేధింపులకు గురయ్యే మహిళలు, బాలికలకు, యువతుల రక్షణకు వన్‌స్టాప్ సెంటర్లకు కృషి చేస్తున్నాయని సఖీ కార్యాలయం కేస్ కార్యకర్త టి.అనిత అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సఖి కార్యాలయం విజయనగరంలో ఉందని, బాలికలకు, యువతు లకు, మహిళలకు ఎక్కడైనా ఎలాంటి సమస్యలు ఎదురైనా 181 నెంబరుకు ఫోన్ చేయవచ్చున్నారు. బాధితుల వివరాలు ఎవరికీ తెలియజేయమని, నిజంగా సమస్య ఉంటే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కె.రమాదేవి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

బాబు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసారు : రాజన్న దొర

సాలూరు. న్యూస్‌లీడర్ ఎన్నికల ముందు 600 హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిన గద్దెనె క్కిన బాబు తరువాత హామీలు మరచిన బాబు నిన్ను నమ్మం బాబు అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ డిప్యుటీ ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర అన్నారు. మక్కువలో నిన్ను నమ్మం బాబు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడా రు. ఎన్నికల ముందు బాబు వస్తే జాబు వస్తుంద నే నినాదంతో ప్రచారం చేసి గెలిచిన తరువాత ముఖ్యమంత్రి హామీలను మరచిపోయారన్నారు. ఉద్యోగం చేస్తున్నవారిని కొంతమందిని తొలగిం చారని, ప్రతి ఇంటికి ఒక ఉద్యోగమని ఉద్యోగం రాకపోతే నిరుద్యోగ భృతి రూ2వేలు ఇస్తామని ,నాలుగున్నరేళ్లు అయినా ఇప్పటికి అమలు కాలేదని ఆయన విమర్శించారు.రానున్న ఎన్నికల్లో ప్రజలే బాబుకు తగిన గుణపాటం చెబుతారని ఆయన అన్నారు.

చందులూరులో ప్రశాంతంగా జన్మభూమి

శృంగవరపుకోట, న్యూస్‌లీడర్: రాష్ట్రంలో ఇంకా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందలేని అర్హులను దృష్టిలో పెట్టుకుని ఆరవ విడత జన్మభూమి కార్యక్రమం కొనసాగిస్తున్నట్లు ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. మండలంలోని చందులూరు గ్రామంలో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.గత జన్మభూమిలో వచ్చిన అర్జీలను, సమస్యలను పరిష్కరించడంలో పాటు కొత్తవారికి అర్హులకు అందవలసిన సంక్షేమఫలాలు ఈ జన్మభూమిలో అందించనున్నట్లు తెలిపారు. తెదేపా పేదల ప్రభుత్వమని రైతులు, బడుగు బలహీన వర్గాల వారి కోసం కృషిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీటిసి ఈశ్వరరావు, ఎంపీపీ కోళ్ల రమణమూర్తి, ప్రత్యేకాధికారిణి బ్రమరాంభిక, ఈవోపీఆర్‌డి సాల్మన్‌రాజు ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధిపై టీడీపీది కపట ప్రేమ

వైస్సార్ సీపీ నగర అధ్యక్షుడు మళ్ల విజయ ప్రసాద్



నిన్ను నమ్మం బాబు కార్యక్రమంలో పాల్గొన్న మళ్ల విజయప్రసాద్

మల్కాపురం,న్యూస్‌లీడర్ జీవీఎంసి 48వ వార్డు ఇందిర కాలనీ లో వైస్సార్ సీపీ అధ్వర్యంలో నిన్ను నమ్మంబాబు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్బంగా వైస్సార్ సీపీ నగర అధ్యక్షుడు మళ్ల విజయ ప్రసాద్ మాట్లా డుతు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అబివృద్ధిపై కపట నాటకాలు ప్రజలు నిన్ను నమ్మంబాబు అని మళ్ల విజయ ప్రసాద్ అన్నారు టిడిపి పాలనలో చోటు చేసుకుంటున్న అవినీతి ని ప్రజలు వద్ద కు తీసుకు వెళ్లాలని .నాలుగున్నర సంవత్సరాలలొ పశ్చిమ నియోజక వర్గం అవినీతి తప్ప అబివృద్ధి శున్యం అని అన్నారు ప్రజలు కష్ట లు ప్రజలు కష్టాలు తెలుసుకున్నందుకు 3600 కిలోమీటరు పాదయాత్ర చేసి వారి కి బోరోసా ఇచ్చేందుకు ప్రజా సంకల్ప యాత్ర చేపట్టారు అనిఅన్నారు ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారయణలో48వ వార్డు వైస్సార్ సీపీ అధ్యక్షుడు సత్యనారాయణ రాజు (కేబుల్ వాసు)వైస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్ నాయకులు బద్రీనాథ్. వైస్సార్ నాయకులు 48వ వార్డు మాజీ కార్పొరేటర్ పిల్లా కన్న బాబు వైస్సార్ సీపీ నాయకులు మల్ల ధనలత మధు నూకారెడ్డి శరగడం పత్నీరావు గణేశ మిశ్రా స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గున్నారు

ప్రజా సంకల్ప యాత్ర ముగింపుసభను జయప్రదం చేయండి

వైఎస్సార్‌సీపీ కన్వీనర్ హేమసుందర రాజు



సమావేశంలో మాట్లాడుతున్న హేమసుందరరాజు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : ఈ నెల 9వ తేదీతో జగన్ చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర ముగింపు సందర్భంగా ఇచ్చాపురంలో నిర్వహించే బహిరంగసభను విజయవంతం చేయాలని కోటబొమ్మాళి మండల వైఎస్సార్‌సీపీ కన్వీనీర్ ఎస్. హేమసుందరరాజు పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు 341 రోజుల్లో 3648 కిలో మీటర్లు పాదయాత్ర చేసి ప్రజా సమస్యలు తెలుసుకున్న జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావటం ఖాయమన్నారు. ఈ సందర్భంగా టెక్కలి నియోజకవర్గంలో గల వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులంతా బహిరంగ సభకు భారీ ఎత్తున తరలి రావాలని కోరారు. అలాగే నిరుద్యోగ భృతి పేరుతో యువతను, ప్రజలను వంచిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరును నిరసిస్తూ గ్రామాల్లో నిన్ను నమ్మమం బాబు కార్యక్రమాన్ని ప్రజట్టోకి తీసుకెళ్లాలని కోరారు. అలాగే వైఎస్సార్‌సీపీ ఎన్నికల గుర్తు ఫ్యాను పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నెపు రామారావు, దుంగ శిమ్మన్న మాస్టారు. బోయిన నాగేశ్వరరావు, కాళ్ళ సంజీవరావు, పేడాడ వెంకట్రావు. కె. రామరాజు, కూన దాలెప్పు, ఎస్. వినోద్, పి. బైరాగి నాయుడు, హెచ్. గోవింద తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సోమవారం
రైటర్స్ అకాడమీ
వారం వారం విపుల సాహిత్య విహారం

ఎవరు గొప్ప?


పద్మ దాసరథి

"బాంక్ కి దగ్గరలోనే ఉన్నా మేడమ్!అయిదు నిముషాల్లో బాంక్ లో ఉంటాను"ఆనంద్ రాజ్ సమాధానం విని వసుధ కుదుట పడింది. అమ్మయ్య!బాంక్ కి వస్తున్నాడంటే,డబ్బు సమకూరే ఉంటుంది.రెండు కోట్ల లోను అది! మొండి బకాయిగా మారదు. ఆనంద్ రాజ్ ఒక బిల్డర్.అపార్ట్ మెంట్స్ కట్టి అమ్ముతూ ఉంటాడు.బాంక్ నుండి రెండు కోట్లు అప్పు తీసుకున్నాడు.ఎప్పుడూ సక్రమంగా కట్టడు.ప్రతీ సారీ వెంటపడి,వేధించి రికవర్ చేసుకోవలసిందే!పోనిలే ఇప్పుడు కట్టేస్తే మరో మూడు నెలల వరకూ టెన్షన్ ఉండదు అనుకుంది వసుధ. ఇంతలో కేబిన్ డోర్ తెరుచుకుంది.తెల్లటి మల్లెపూవులాంటి బట్టలలో ఆనంద్ రాజ్ లోపలికి వచ్చాడు.వసుధ మర్యాదగా తన ఎదురు సీట్లో కూర్చోమంది.

"చెప్పండి ఆనంద్ గారూ!ఎంత ఎమౌంట్ తెచ్చారు?"

"ఈ రోజు ఎంత ట్రై చేసినా ఎమౌంట్ అందలేదు మేడమ్!మన లోన్ ఎల్లుండి కట్టేద్దాం లెండి."చావు కబురు చల్లగా చెప్పాడు.వసుధకు కడుపు మండిపోయింది.

"మరి మీలోన్ బేడ్ ఎకౌంట్ కింద మార్చాలి!మీకు అది సమ్మతమేనా?'సూటిగా అడిగింది

"ఏం చేస్తాం మేడమ్?ఎంతో ట్రై చేశాను ఎలాగైనా లోన్ కట్టేద్దామని!బేడ్ ఎకౌంట్ గా మార్చకుండా కాస్త కోపరేట్ చేయండి మేడమ్"చొరవగా అన్నాడు.

"అది నా చేతుల్లో లేని పని మీకూ తెలుసు.అయినా నేను నెలనుంచీ మిమ్మల్ని హెచ్చరిస్తున్నాను.మీరు గట్టిగా ప్రయత్నిస్తే పది లక్షలు మీకు పెద్ద మొత్తం కాదు.అనవసరంగా రెండు కోట్లు బేడ్ అకౌంట్ గా చూపించాలి నేను.మీకూ అలాటి రికార్డ్ మంచిది కాదు"వసుధ బాధగా అంది.

"ఏం ఫరవాలేదులే మేడమ్.మనది పది కోట్ల ఆస్తి బాంక్ కు తనఖా పెట్టాను.పదిరోజుల్లో కట్టేస్తా మొత్తం.ఈ అప్పు నాకు పెద్ద లెక్కేం కాదు"గర్వంగా అన్నాడు ఆనంద రాజ్

వాడి అహంకారానికి వసుధకు ఒళ్ళు మండింది.వాడు విల్ ఫుల్ గా లోన్ డి ఫాల్ట్ చేస్తున్నాడని అర్థం అవుతోంది."సరే ఆనంద్ రాజ్ గారూ!,నేను చెప్పాల్సింది చెప్పాను.తరువాత చర్యలు నా పై అధికారులు ఏం చేయమంటే అది చేస్తాను.ఇక నా బాధ్యత అయిపోయింది."నిష్కర్షగా చెప్పింది.ఆనంద్ రాజ్ మొహం కాస్త మాడింది.

ఇంతలో కేబిన్ డోరు దగ్గర ఒక ముసలామె లోపలకు తొంగిచూడటం వసుధకు కనబడింది. గంట సేపటినుంచీ ఆమె అక్కడే తచ్చట్లాడుతోంది

"లోపలకు రామ్మా"వసుధ ఆదరంగా పిలిచింది.ఆమె బిక్కు బిక్కుమంటూ లోపలకు వచ్చింది.సన్నగా బక్కచిక్కిన రూపం.బాగా పాతబడిన చీర.బోసిగా ఉన్న ముక్కు చెవులు!నుదుట వీబూది.చూడగానే లేమిలో ఉన్న వితంతువని తెలుస్తోంది.

"చెప్పమ్మా!ఏం పని మీద వచ్చావు?"ఆదరంగా అడిగింది వసుధ.

చేతి సంచిలో నుంచి నలిగిపోయిన నోట్లు తీసి వసుధ ముందు టేబుల్ పైన పోగుగా పెట్టింది ఆమె."నా మొగుడు ఈరేశు అమ్మా!మీ బాంకులో అప్పు తీసుకుండాడు.ఇప్పుడు సచ్చిపోయి ఆరునెలలై పోయె.ఆ అప్పు కాత్తన్నా జమేద్దామని వచ్చా తల్లా!ముక్కులవీ చెవులవీ తెగనమ్మి ఈ అయిదేలూ తీసకొచ్చినా తల్లా.కాత్త నా మొగుడి అప్పులో చెల్లగొట్టు'రెండు చేతులూ జోడించి ప్రాధేయ పడింది. వసుధకు గుర్తొచ్చింది.వీరేశు పారిశుద్ధ శ్రామికుడిగా చేసేవాడు.జీతం మీద లక్ష అప్పు తీసుకున్నాడు.జీతం రాగానే కంచనుగా కట్టేసేవాడు.సడెన్ గా చనిపోయాడు.ఇంకా పదిహేను వేలదాకా అప్పు ఉండి పోయింది.అతని కుటుంబ పరిస్థితులు తెలుసు కాబట్టి,వసుధ లోను రికవరీ కోసం పెద్దగా వత్తిడి చేయటం లేదు.పైగా అతనికి కొద్దిపాటి పి.ఎఫ్ మొత్తం ఇంకా రావలసింది ఉంది.తన బాంకు ఎకౌంటుకే వస్తుంది.అప్పు తీర్చమని అడగక పోవటానికి అది కూడా ఒక కారణం.

కానీ భర్త అప్పు తీర్చటం కోసం అంత నిబద్ధతతో ఆమె రావటం చూసి వసుధ కదిలిపోయింది."ముందు నువ్వు కూర్చో అవ్వా"అని ఆనంద రాజ్ పక్క కుర్చీలో కూర్చోబెట్టింది.

"వీరేశు అప్పు ఇంకా కొద్దిగానే ఉంది.అతనికి రావలసిన మొత్తంలో అప్పు జమ చేసుకుంటాను.ఈ డబ్బులు నువ్వు తీసుకెళ్ళమ్మా"మృదువుగా చెప్పింది

"ఆ దబ్బు రావటానికి ఇంకెన్ని నెలలు పట్టిద్దో కదమ్మా.ఉందా లేకపోయినా,తిన్నా తినకపోయినా మాట పడ్డోళ్ళం కాదు తల్లా!మడిసి పోయాక చెడ్డపేరెందుకు రావాల?ఈ డబ్బు లోనులో కట్టేస్తా.ఇట్టాగే ఉన్నప్పుడు తెచ్చిస్తా.ఆ అప్పులో కట్టేసుకుని పున్నెం గట్టుకో తల్లా'రెండు చేతులతో నమస్కారం చేస్తూ ప్రాధేయ పడింది ఆమె.

వసుధ మనసు కదిలి పోయింది.లోకంలో మంచితనం ఇంకా ఉంది అనుకుంది.

ఆ దబ్బులు ఎంచి,స్వయంగా కేష్ స్లిప్ రాసింది.గౌరమ్మను పిలిచి ఆ కేష్,చలాన్ ఇచ్చి కౌంటర్లో కట్టేసి రసీదు తెచ్చి ఇవ్వమంది.ఆ అవ్వకు కూల్ డ్రింక్ తెమ్మంది.విఐపిలకు ఇచ్చే మర్యాద ఆ అవ్వకు ఇవ్వటం చూసిన గౌరమ్మ ఆశ్చర్యపోయినా సరే అని వెళ్ళిపోయింది.

కూల్ డ్రింక్ సీసా రెండు చేతులతో ఆప్యాయంగా పట్టుకుని ఒకో గుటకా చప్పరిస్తూ తాగుతున్న ఆ అవ్వ వసుధ కళ్ళకు పోతపోసిన ధర్మదేవతలా కనిపించింది.

"నీలాంటి వాళ్ళు ఉండబట్టే బాంకులు ఇంకా బతికున్నాయి అవ్వా!ఆస్తులుండటం ముఖ్యం కాదు.తీసుకున్న అప్పు పది రూపాయలు అయినా సరే,అది తీర్చే ప్రయత్నం చేయటం ముఖ్యం.నూటికి పదిమందన్నా నీలాంటి వారున్నారు కనకే మాలాంటి వాళ్ళం పని చేయగలుగుతున్నాం'సూటిగా చెప్పింది వసుధ.

ఆ మాటలు తనకు ఎక్కడో తగలగా తలొంచుకున్న ఆనంద రాజ్ లేచి బయటకు నడిచాడు.!

కవితలు

చావవెందుకో

ఊరి చివరకు విసిరేయబడి
నలుగుతున్న
నలుపురంగు మనసుల
మనోవేదనకు వర్షించకుండా
అధికార వెలుగులో వెలిగిపోతూ ఊరేగే
ఊసరవెల్లుల గూర్చి
వర్షించే
ఊరకుక్కల కలాలు
నల్లత్రాచుల విషంలోకైనా
చావవెందుకో

అసలెందుకో


చేప దొరికితే గానీ
ఆకలి పాపాన్ని కడుక్కోలేని
జాలర్లను
పంట పండితేగానీ
కంటతడిని విదుల్చుకోలేని
రైతులను
కష్టార్జిత చెమట చుక్కల తడితో
మొలిచిన సిరులతో
శ్రమజీవులు నిర్మించుకున్న
మమకారపు రేకుల తాజ్ మహాళ్ళను
వెర్రివేగంతో వెక్కిరించి రాగాల బ్రతుకును
రోగాల దిబ్బగా మార్చిపోతాయి
ఈ తుఫాన్లు
అసలెందుకో
ఈ తుఫాన్లకు
చిన్నకారుల బ్రతుకులపై ఇంత చిన్నచూపు

ఆశించకు

ఎందుకమ్మ
మరమరాలు నమలలేని
వయసులో
మరమరాల బండిని లాగుతున్నావు
నీ మర్మస్థానలపై పురుడుపోసుకున్న
మానవత్వం
కూడు పెట్టనని
కసురుకున్నందుకేనా
అంతే తల్లి పిల్లలను పెంచుకునే
ఈ రాకాసి రెండుకాళ్ళ బల్లులలోకంలో
మనపై మరమరాలు పడేవరకు
మన బ్రతుకులు
ఆవేదన కంపతో నిండిన బీడు భూములే తల్లి
ఎంతటి స్థినైనా ఓర్చుకో తల్లి
జాలిచూపులను దానంచేసి
పుణ్యం పొందాలనుకునే సమాజపు సాయం ఎన్నడు ఆశించకు
దాని చేతులు ఎప్పుడో చచ్చుబడిపోయాయి


-అభిరామ్
7981463065

మిన్నే దాటివచ్చిన వెన్నెల ఆమె పాట



సాధన సర్గమ్ అనే గాయని ఉందని సినీ గీతాల అభిమానులకు చాలా మందికి తెలియకపోవచ్చు. ముఖ్యంగా తెలుగులో. 'మున్నా' చిత్రంలో "మనసా నువ్వుండే చోటే చెప్పమ్మా", 'సంక్రాంతి'లో "ఎలా వచ్చెనమ్మ గులాబీల వాన", 'నాని'లో "పెదవే పలికిన మాటల్లోని తీయని మాటే అమ్మ" లాంటి పాటలు ఆమే పాడారంటే... అవునా! అనుకుంటారు. సాధన కూడా ఈ విషయంలో తనను గుర్తు పెట్టుకోవడం కష్టమేనంటారు. ఎందుకంటే... గతంలో వేళ్ళమీద లెక్కపెట్టగలిగినంతమందే గాయకులు ఉండేవారు. ఇప్పుడు రోజుకొకరు గాయకులుగా వస్తున్నారు. అవకాశాలూ అలాగే ఉన్నాయి. అందుకే ప్రేక్షకులు మాత్రం ఎంతమందిని గుర్తుపెట్టుకుంటారు. ఏ పాట ఎవరు పాడారో కూడా తెలుసుకోలేకపోవడానికి కారణం ఇప్పుడున్న సంగీత వాయిద్యాల హోరు, సంగీతంలో వస్తున్న మార్పు అంటారు సాధన. అది నిజమేనేమో గానీ... కొన్ని పాటలు వింటే మాత్రం 'అబ్బ... ఈ పాట ఎంత బావుంది. ఎవరు పాడారో' అని అనుకోకుండా ఉండరు శ్రోతలు. అలాంటి పాటలు పాడిన వారిలో సాధన ఒకరు. సాధన సర్గమ్ పుట్టుకతో మహారాష్ట్రియన్. ఆమె చిన్నతనంలోనే తల్లి నీలతి ఘనేకర్ దగ్గర, పండిట్ జస్రాజ్ వద్ద భారతీయ శాస్త్రీయ సంగీతంలో శిక్షణ పొందారు. శాస్త్రీయ హిందూస్తానీ సంగీతాన్ని, దక్షిణ భారత కర్ణాటక శాస్త్రీయ సంగీతాన్ని నేర్చుకున్నారు. భక్తి సంగీతం పాడటంలో పండిట్ జస్రాజ్, జగ్జీత్ సింగ్‌లతో పాటు సాధనా సర్గమ్ కూడా ముందున్నారన్న పేరు గడించారు. అనిల్ మోహిలే అనే సంగీత దర్శకునితో పరిచయమవడంతో సినీ సంగీత ప్రపంచంలోకి అడుగు పెట్టడానికి అవకాశం దొరికింది. 1982లో ఆమె 'విధాత' చిత్రానికి మొదటిసారి పాడారు. మాతృభాష మరాఠీ అయినా, సాధన మొదటిసారి పాడింది మాత్రం గుజరాతీ సినిమాకి. ఆ తర్వాత కూడా ఎక్కువ పాటలు ఆ భాషలోనే పాడారు. అందుకేనేమో గుజరాతీ తనకు ప్రత్యేకమైనది అంటారామె. ఎన్నో భాషల్లో పాడిన సాధన అస్సామీ భాషలో అతి కొద్ది పాటలే పాడారు. ఇప్పుడు భాష తెలియకపోయినా ఏ భాషలోనైనా పాడటం సులువు అంటారు సాధన. ఆమె ఎ.ఆర్.రెహ్మాన్ సంగీత దర్శకత్వంలో పాడిన పాటలన్నీ ప్రేక్షకాదరణ పొందినవే. ఎ.ఆర్. రెహమాన్ సంగీత దర్శకత్వం చేసిన 'వాటర్' చిత్రంలోని "ఆయో రే సఖీ", "పియ హో", "నైనా నీర్" పాటల ద్వారా విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ఇప్పుడు ప్రతి సందర్భానికీ ఏదో ఒక పాటల కార్యక్రమం ఏర్పాటు చేయడం పరిపాటి అయింది. అందులో ఎంతోమంది ప్రముఖ గాయకులు పాడుతుంటారు కూడా. అయితే అలాంటి కార్యక్రమాల్లో ఊరికే నించుని పాడితే ప్రేక్షకులు ఆదరించడం లేదు, వాళ్ళకి ఏదో ఒక ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటేనే ఆ కార్యక్రమం విజయవంతమవుతుంది. లేకపోతే ఆ గాయకులకు ఆదరణ దొరకడం లేదు అంటారు సాధన. చిన్న పిల్లల పాటల కార్యక్రమానికి న్యాయనిర్ణేతగా వ్యవహరించిన సాధన ఎంతో ప్రతిభ ఉన్న చాలా మంది పిల్లల్ని కలిసే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా లభించిందంటారు. హిందీ, తమిళం, కన్నడ, తెలుగు, మలయాళం, ఒరియా, పంజాబీ, రాజస్థానీ, మరాఠీ, నేపాలీ, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ... ఇలా పలు భాషల్లో పాడారు. దూరదర్శన్ సీరియల్స్‌కి, ప్రయివేట్ ఆల్బమ్‌లు కూడా చేశారు. బాలీవుడ్ గాయకులందరిలో తమిళంలో చాలా ఎక్కువ పాటలు పాడినవారిలో ఈమె పేరు ముందుంటుంది. గాయనిగా ఆమె తొలి రోజులలో లతా మంగేష్కర్, ఆశా భోస్లేలను అనుకరించినా తర్వాత కాలంలో తన స్వంత శైలిని ఏర్పరచుకున్నారు. తను కూర్చిన పాటలలో తాను ఆశించిన దానికన్నా ఎక్కువగా ఫలితాన్ని ఇచ్చిన ఏకైక భారతీయ గాయనిగా ఎ.ఆర్. రెహ్మాన్‌చే అభినందనలు అందుకున్నారు సాధన.

మహా రచయితలు
మిషిమా యుకియొ ..నవొయా షిగ




రచయితకంటే ఆలోచనాపరుడిగా ఎక్కువగా కనిపిస్తాడు మిషిమా యుకియొ క్రమంగా ఉన్నదాన్ని ఒక క్రమంలోకి తేవడమే కళాకారుడి పనిగా భావించాడు. 'ఎలా ఉన్నదో' కాదు, 'ఎలా ఉండాలో' ముఖ్యం. పదాల మీద మిషిమాకు అమితమైన విశ్వాసం. ఒక చక్రవర్తి తన ఖడ్గంతో ప్రపంచాన్ని జయించినట్టే, ఒక కవీశ్వరుడు తన పదాలతో జయించాలని తలపోశాడు. 'కన్ఫెషన్స్ ఆఫ్ ఎ మాస్క్', 'ద టెంపుల్ ఆఫ్ ద గోల్డెన్ పెవిలియన్', 'ద బ్లూ పీరియడ్', 'ఆఫ్టర్ ద బాంక్వెట్' నవలలూ, 'సన్ అండ్ స్టీల్' ఆత్మకథా వ్యాసం ఆయన రచనల్లో కొన్ని.

20వ శతాబ్దపు జపాన్ ఉత్తమ రచయితల్లో ఒకడిగా నిలిచిన మిషిమా దర్శకుడు, నటుడు, మోడల్‌గానూ కొనసాగాడు.

చిన్నతనంలో నానమ్మ దగ్గర పెరిగాడు మిషిమా. ఒంటరిగా ఉండేవాడు. మనిషి చేతన, బౌద్ధిక జ్ఞానం అందుకోలేని ప్రతిదాని పట్ల ఆయనకు భయం. ప్రతిదీ మాటల్లో చెప్పగలిగినప్పుడే దాని మీద పట్టు ఉంటుందని నమ్మాడు. మాటలకు అతీతమైన సంగీతం అన్నా భయమే. ఏ క్షణమైనా బోనును బద్దలుగొట్టుకుని మీద పడే వన్యమృగంలా అది తోచేది(చిత్రంగా, సంగీతం పట్ల ఒక స్త్రీ భయం ఎలా పోయిందో 'ద మ్యూజిక్'లో రాశాడు. సంగీతం ఇక్కడ జడత్వానికి ప్రతీక).

సమాజం కూడా అలాంటి వన్యమృగంలానే కనబడింది. దాన్ని క్రమంలోకి తేవడానికి సాహిత్యం సరిపోదనిపించింది. శరీరాన్ని ధారపోశాడు. 'మీటరు ధాతి' పెంచాడు. జాతీయవాదిగా మారి తతెనొకాయ్ పేరుతో ప్రైవేటు సేనను స్థాపించాడు. యుద్ధానికి ముందటి చక్రవర్తి అధికారాలను తిరిగి నిలబెట్టే యోచనతో 1970లో తన సహచరులతో తంత్రంతో సైనిక స్థావరం మీద దాడి చేశాడు. అది విఫలమవడంతో జపాన్ సమురాయ్‌లు గౌరవంగా మన్నించే సంప్రదాయ ఆత్మహత్య 'సెప్పుకు'(హరాకిరి)కు పాల్పడ్డాడు, తను రాస్తున్న నవల చివరి భాగం 'ద డికే ఆఫ్ ద ఏంజెల్' పూర్తిచేసి, నిజమైన సమురాయ్ మృత్యువును ఎదుర్కొనేందుకు సదా సిద్ధంగా ఉండాలని నమ్మి.

జపాన్ కథకుడు, నవలా రచయిత నవొయా షిగ ఆయన తాత సమురై. తండ్రి బ్యాంకర్. తాత దగ్గరే ఎక్కువ పెరిగాడు. పదమూడేళ్ళప్పుడు తల్లిని కోల్పోయాడు. తండ్రి వెంటనే పునర్వివాహం చేసుకున్నాడు. అప్పటినుంచీ తండ్రీకొడుకుల మధ్య సంబంధం క్షీణిస్తూ వచ్చింది. షిగ ప్రేమ వ్యవహారం తండ్రికి బాధ్యతారాహిత్యంగా కనబడింది. చదువు కూడా గొప్పగా సాగలేదు, దానికితోడు రచయిత అవుతానని కూర్చున్నాడు. ఇదంతా తండ్రికి చిర్రెత్తుకొచ్చింది. ఒక దశలో తండ్రి వారసత్వాన్ని రద్దు చేసుకుంటున్నట్టుగా ప్రకటించాడు. ఇద్దరూ కలవడమూ, విడిపోవడమూ ఆయన రచనల్లో ప్రతిఫలించింది. తన అనుభవాలు, జ్ఞాపకాలు, అపరాధాంగీకారాలు, వీటన్నింటి కలబోతగా షిగ తనకే ప్రత్యేకమైన 'ఐ-నావెల్' (నేను-నవల) సాహిత్య ప్రక్రియకు పురుడు పోశాడు. ఆత్మకథాత్మకంగా సాగని, రచయిత తనను తాను వ్యక్తం చేసుకోని రచనల మీద షిగకు ఆసక్తి లేదు. రచన వాస్తవికంగా సాగాల్సి అలాగని వివేచనలేని వాస్తవాలు ఏకరువు పెట్టుకుంటూ పోకూడదు. ఈ ధోరణిలోనే జీవితపు మౌలిక స్వభావాన్ని పట్టుకునే ప్రయత్నం చేశాడు. అన్నింటికీమించి అప్రయత్నంగా రాసే ఆయన శైలి వల్ల జపాన్‌లో ఆయన మీద ఒక ప్రత్యేకమైన ఆరాధన మొదలైంది. ఎంతోమంది రచయితలు ఆయన్ని అనుకరించేందుకు విఫలయత్నం చేశారు. చిత్రంగా, తన రచనలు అందరికీ చేరాలనీ, ఎన్నో భాషల్లోకి అనువాదం కావాలనీ షిగ కోరుకోలేదు. సినిమాలకు ఇవ్వడానికి కూడా ఆసక్తి చూపలేదు. అంతెందుకు, సాహిత్యాన్ని జీవితానికి తక్కువరకపు ప్రత్యామ్నాయంగానే చూశాడు.


- నవొయా షిగ

కొలకలూరి విశ్రాంతమ్మ, భాగీరథీ పురస్కారాలు

2019సంవత్సరానికి శ్రీమతి కొలకలూరి విశ్రాంతమ్మ పురస్కారానికి ముద్రిత పరిశోధన గ్రంథాలను, శ్రీమతి కొలకలూరి భాగీరథీ పురస్కారానికి ముద్రిత విమర్శ గ్రంథాలను ఆహ్వానిస్తున్నాం. 2016 డిసెంబరు నుంచి 2018 డిసెంబరు వరకు ముద్రితమైన గ్రంథాలను జనవరి 20, 2019 లోగా పంపాలి. పురస్కారంగా రూ.10వేలు నగదు, శాలు, మెమెంటో ప్రదానం చేస్తాం. పరిశోధన గ్రంథాన్ని- డా. కొలకలూరి సుమకిరణ్, ప్రొఫెసర్, ఆంగ్ల శాఖ, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి 517502, ఆం.ప్ర అనే చిరునామాకు; విమర్శ గ్రంథాన్ని ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, ఆంధ్రా చార్యులు, తెలుగు శాఖ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి 517502 అనే చిరునా మాకు పంపాలి. ఫిబ్రవరి 26, 2019న పురస్కార ప్రదానం ఉంటుంది. వివరాలకు 9963564664.


తానా ఆధ్వర్యంలో మూడు తరాల సాహిత్య సమ్మేళనం

తానా(ఉత్తర అమెరికా తెలుగు సంఘం) ఆధ్వర్యంలో మూడు తరాల సాహిత్య సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడుతరాలకు చెందిన సాహితీవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు రాసిన వివిధ ప్రక్రియలకు సంబంధించిన10 పుస్తకావిష్కరణలు జరిగాయి.

ఈ కార్యక్రమంలో15 సాహితీ సంస్థల అధ్యక్షులు - ప్రధానకార్యదర్శులు..15 మంది తెలుగు అధ్యాపకులు,25 మంది కవులు పాల్గొన్నారు.వారిలో కొంత మంది ప్రముఖులు వివిధ ప్రక్రియలకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

డా.తిరునగరి (భారత భాషాభూషణ్) మూడుతరాల సాహిత్యంలో 'పద్యం - శతకం'ఎల్.బి శ్రీరామ్..మూడుతరాల సాహిత్యంలో 'సినిమా సాహిత్యం'డా.పెద్దింటి అశోక్ కుమార్మూడుతరాల సాహిత్యంలో 'తెలుగు కథ'డా.శరత్‌జ్యోత్స్నారాణిమూడుతరాల సాహిత్యంలో 'రచయిత్రులు - కవయిత్రులు'బోలుగద్దె అనిల్ కుమార్మూడుతరాల కవిత్వంలో అంతర్గత సూత్రం.

ఈ తూరుపు.. ఆ పశ్చిమం


వేటూరి వైభవం

కులం కానివాడిని పెళ్ళి చేసుకుందని కన్న తండ్రే కసాయి తలారిలా మారి కూతుర్ల జీవితాలను తెగనరకుతున్న సంఘటనలు చూసాకా ముప్పైరెండేళ్ళ కిందట పడమటి సంధ్యారాగం సినిమాలో వేటూరి వారు రాసిన ఈ తూరుపు ఆ పశ్చిమం పాట గుర్తుకొచ్చింది.కులం మతం కాదు ప్రేమ ఖండాలు కూడా దాటేస్తుందని ఎల్లలే లేవని ఆనాడే చెప్పారు ఈ పాటలో. సందర్భం ఓ అమెరికన్ ని ప్రేమించి పెళ్ళి చేసుకున్న భారతీయ యువతి పాడే పాట అందుకే పల్లవిలోనే "ఈ తూరుపు ఆ పశ్చిమం సంగమించిన ఈ శుభ వేళ పడమటి సంధ్యారాగాలలోనే పారాణి పూసెనులే" అన్నారు. ఇద్దరిదీ కులమతాలు కాదు ఖండాంతర జాత్యాంతర వివాహం. పెద్దల అనుమతి లేదు అందుకే అమెరికాలో పడమటి సంధ్యాకాంతిలో పచ్చదనమే పసుపుగా మారి ఆ అమ్మాయి కాళ్ళకి పారాణి పూసిందట. ఎంత చక్కని భావుకత. ఇక చరణంలో " ఆకశంలో తార సుడిగాలి కారని దీపం...గుడి లేని దైవం కోసం ఒడి చేరుకున్నదిలే"...అన్నారు. దీపం గాలికి ఆరిపోతుంది. ఆకాశంలో సూర్యుడు చంద్రుడు కూడా మబ్బుల సుడిగాలిలోకొసేపు కనపడక పోవచ్చు కాని నక్షత్రం మిణుకుమంటూ కనపడుతుంది అలాంటి తార గుడి లేని దైవం కోసం ఆ అమ్మాయి తమ ప్రేమదీపాన్ని అర్చేయడానికి కుల మత జాతి దేశ సుడిగాలులు ప్రయత్నించినా ఆరని తారాదీపం వంటిదన్నారు. సరే మరలాంటి తార గుడి లేని దైవం అంటే తాను అమెరికన్ కదా గుళ్ళు గోపురాలుండవు కాని దేవుడు లాంటి వాడు అలాంటి దైవ సన్నిధికి అతని ఒడి చేరుకుని దీపకాంతులను వెదజల్లుతానని అనుకోవచ్చు.

ఆ తరువాత అంటుంది " సాగరంలో కెరటం ఉప్పొంగిన నా హృదయం...అలిసేది కాదు అనురాగం..ఈ జన్మ సంగీతం"

అని సముద్రంలో అలలు అలా నిరంతరంగా ఎగసి పడుతూనే ఉంటాయి. ఉప్పొంగి ఉవ్వెత్తున పైకి లేచి కింద పడి మళ్ళీ లేస్తూనే ఉంటాయి. అలా అలలా ఆ అమ్మాయి హృదయం ఆనంద కెరటాల సంగమం అవుతోందట. తన ప్రేమానురాగాలు కూడా అలుపు లేకుండా నిరంతరం ఈ జన్మ అంతా కెరటాల సవ్వడిలా ఆనంద గీతాల సంగీతమేనట. సూపర్ .

తరువాతంటుంది " గ్రహణాలు లేని ఆ తారలన్నీ గగనాన కలిసిన ఈ వేళలోనే కలిసింది మన బంధం" అని. ఎంత చక్కటి పరిశీలన సూర్యచంద్రులకే గ్రహణాలు వస్తుంటాయి కానీ నక్షత్రాలకో అలాంటి గ్రహణ బాధలు లేవు నిత్య ప్రకాశాలే అలాంటి తారలన్నీ కలిసిన వేళలోనే మన ప్రేమ పెళ్ళి బంధంతో ఒకటైందని. ఎటువంటి ఆటుపోటులు లేకుండా మన సంసార బంధం ఆ తారల్లా వర్ధిల్లాలని. అదిరింది. అందుకే తెలుగు పాట వేటూరి ముందు వేటూరి తరువాతగా విడిపోయింది. తెలుగుపాటను కొత్త పుంతలు తొక్కించిన కలం ఆయనది. తెలుగు మాటను మురిపించి, మైమరిపించిన పద ఝరి వేటూరి. ఆయన లేని లోటు తెలుగు మాటకు, పాటకు, భాషకే తీరనిది. ఆయన కలం బలం అంతటిది. ఆయన భావజాలం అంత గొప్పది. ఆ కలానికి అడ్డులేదు. భాషాపరమైన అవరోధాలూ లేవు. అందుకే ఎలదేటి పాటలా సాఫీగా దశాబ్దాల పాటు అవిశ్రాంతంగా సాగిందా సిరా.

సరే ఇక రెండో చరణం మరీ చమత్కారంగా వినగానే తెలిసిపోతుంది వేటూరి మాటని.

" చైత్ర కోయిలలెన్నో మైత్రి వేణువులూదే...మనసైన పాటల కోసం మౌనాల ఆశలు పూసే"

చైత్రంలోని కోయిలమ్మలన్నీ తమ కిష్టమైన పాటలు పాడుకోవడానికి మైత్రి వేణువులట అంటే స్నేహ రాగాలతో మురళీ కృతులు పాడాయట. అవి విని మనసులోగూడు కట్టుకున్న ఆశలన్నీ మౌనం వీడి వికసించిన పువ్వుల్లా పూసాయట.

"ఏడేడు రంగుల దీపం..ఆ నింగిలో హరిచాపం..అన్నారు ఇంద్రధనస్సుని హరిచాపం అనే పదవిన్యాసం. " అరుణాల



రుధిరంతోనే రుణమైనది ప్రియ బంధం" ప్రేమ కాంతులే రక్తం బంధం కాగా మనం రుణానుబంధ రూపేణా పశు పత్ని అంటాం కదా అలా ప్రియమైన రుణం తీర్చుకోవడానికి ఒకటైనామని.

ఇక ఆఖరులో అంటారు

ఏ దేశమైన ఆకాశం ఒకటే.. ఏ జంటకైన అనురాగం ఒకటే ఈ రెండు లైన్సులో ఎంత బాగా చెప్పారు ప్రేమ గురించి. పదాలందరికీ తెలుస్తాయి. భావ గర్భితంగా, భావస్ఫోరకంగా వాటిని సందర్భాన్ని బట్టి అందించడంలోనే గొప్పతనం ఉంటుంది. ఆ గొప్పతనం వేటూరి సొంతం. అందుకే వేటూరి పాట తెలుగుదనానికి ప్రతీక. తవ్వేకొద్దీ వేటూరి పాటలో కొత్త భావాలు పుట్టుకొస్తాయి. కొత్త అర్థాలు సాక్షాత్కరిస్తాయి. అందుకే ఆయనది తెలుగు పద 'పాట'వం. తెలుగు పాటకు సాహితీ గౌరవాన్ని తెచ్చిన తేజం. తెలుగు మాటకూ ఉత్తేజం. వేటూరికి వందనం

-కొడుకుల శ్రీనివాస్

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
సోమవారం 7-1-2019

భారత్ బౌలర్ల విజృంభణ



ఆసీస్ ఫాలో ఆన్

సిడ్నీ: ఆసీస్‌తో జరుగుతున్న చివరి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా బౌలర్లు విజృంభించారు. దీంతో 300 పరుగులకే ఆసీస్ ఆలౌట్ అయింది. 236/6 ఓవర్ నైట్ స్కోరుతో ఆసీస్ నాలుగో రోజు బ్యాటింగ్ ప్రారంభించింది. అయితే, వర్షం కారణంగా మ్యాచ్ మూడు గంటల ఆలస్యంగా మొదలైంది. నాలుగో రోజు 20 ఓవర్లు ఆడి 64 పరుగులు మాత్రమే జోడించి ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌ను ముగించింది. కుల్‌దీప్ యాదవ్ ఐదు వికెట్లు తీయగా, షమీ, జడేజా చెరో రెండు వికెట్లు తీశారు. బుమ్రా ఖాతాలో ఒక వికెట్ పడింది. భారత్ 322 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఆసీస్ ఫాలోఆన్ ఆడుతోంది.

ఆరు ఓవర్లలో మూడు వికెట్లు..

నాలుగో రోజు ఆసీస్ ఇన్నింగ్స్ త్వరగా ముగించాలన్న టీమిండియా కోరికకు వరుణుడు అడ్డుతగిలాడు. వర్షం కారణంగా మ్యాచ్ మూడు గంటల ఆలస్యంగా ప్రారంభమైన్పటికీ టీమిండియా బౌలర్లు మాత్రం పట్టుదల వదల్లేదు. మ్యాచ్ ప్రారంభమైన ఆరు ఓవర్లలో మూడు వికెట్లు పడగొట్టి టెయిలెండర్లపై ఒత్తిడి పెంచారు. 85వ ఓవర్లో షమీ వేసిన బంతికి పాట్ కమిన్స్(25) బౌల్డ్ అయ్యాడు. తర్వాత హాండ్స్‌కాంబ్ (37)ను బుమ్రా బౌల్డ్ చేసి పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాతి ఓవర్లోనే ఆసీస్ తొమ్మిదో వికెట్ కోల్పోయింది. 91వ ఓవర్లో కుల్‌దీప్ వేసిన బంతికి లైయన్ డకౌట్‌గా వెనుదిరిగాడు. అప్పటికి పైన్ సేన 258 పరుగులు చేసింది.







గత నెల రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో మహాలక్ష్మికి ఎంతో ప్రీతిపాత్రమైన మార్గశిర మాసోత్సవాలు ఘనంగా ముగిసాయి. మహాపూర్ణాహుతితో వేద పండితులు స్థానిక కనకమహాలక్ష్మి ఆలయంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అలాగే కనకమహాలక్ష్మి మండల దీక్ష చేపట్టిన భక్తులు దీక్ష విరమణ చేశారు. నెల రోజులు ఈ ఉత్సవాలు అంగరంగవైభవంగా జరిపించడానికి సహకరించిన వారికి ఆలయ ఈవో జ్యోతి మాధవి కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్సాహంగా వివేకానంద వాక్



ఘనంగా వివేకానంద జయంతోత్సవాలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : శ్రీస్వామివివేకానంద స్వచ్ఛంద సేవాసంస్థలో.. శ్రీస్వామివివేకానంద జయంతోత్సవాలు, జాతీయ యువజనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా "వివేకానంద వాక్"ను నిర్వహించారు. పెద్దసంఖ్యలోయువత, విద్యార్థులు, సంస్థసభ్యులు, ఉత్సాహంగావాక్లో పాల్గొన్నారు. వన్టౌన్ నుంచి వాక్ ప్రారంభమైంది. పాతపోస్టాఫీసు, ఫిషింగ్ హార్బర్, కోస్టల్ బ్యాటరీ, రామకృష్ణ మిషన్‌కు చేరుకొంది. రామకృష్ణ మిషన్ అధ్యక్షులు స్వామి ఆత్య విరాటానంద స్వామిజెండా ఊపి ఆశ్వీరచనాలు అందించారు. వివేకానంద బోధనలు ప్రభోదించారు. అనంతరం ఆర్కేబీచ్, వైఎంసిఏవరకు వాక్ జరిగింది. తిరిగి అక్కడ నుంచి వన్టైన్ లోని వివేకానంద ఆశ్రమం వరకు వాక్ కొనసాగింది. వివేకానందమహనీయుడని, ఆయన బోధనలుసర్వ మానవాళికి ఆచరణీయమని కొనియాడారు. ఎంఎస్ఎన్.పాత్రుడు, డిఎస్.అగర్వాల్, చింతపల్లి పోతరాజు, సూరాడ అప్పారావు, ప్రముఖ న్యాయవాది శ్యాంకుమార్, సిహెచ్.నూకరాజు, రమణ మాస్టారు, సిహెచ్.పైడిరాజు, సంస్థ మహిళాసభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.







కాంగ్రెస్‌పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు

సిరిగిరిశెట్టి సూర్యనారాయణ మృతి



సూర్యనారాయణ మృతదేహం వద్ద రోధిస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు

మాడుగుల, న్యూస్‌లీడర్: కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు, మాడుగుల కాంగ్రెస్‌పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు, మాజీ పంచాయతీ వార్డు సభ్యుడు పిల్ల జమిందార్‌గా గుర్తింపు పొందిన సిరిగిరిశెట్టి సూర్యనారాయణ ఆదివారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందడంతో మాడుగుల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మంచి వ్యక్తిగా, అజాత శత్రువుగా ఆయన మంచి గుర్తింపు పొందారు. మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు, మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు, మాజీ సర్పంచులు దంగేటి సూర్యారావు, వేమవరపు వెంకటరమణ, మంటల ఉపాధ్యక్షులు పెరుమాళ్ల వెంకటరావు, కోట్ని వరహాలరాజు, న్యాయవాది భమిడిపాటి జగన్నాథరావు, శ్రీనాధు ప్రసాదరావు, భీమరశెట్టి గంగాధరరావు, సుబ్రహ్మణ్య శాస్త్రి, భీమరశెట్టి పైడియ్యానాయుడు, సయ్యపురెడ్డి సత్తిబాబు, పొలిమేర చిన్నారావులు సూర్యనారాయణ మృతదేహంపై కాంగ్రెస్‌పార్టీ జెండా కప్పి శ్రద్ధాంజలిఘటించారు. కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడుగా పార్టీని ఎనలేని సేవలు అందించిన సూర్యనారాయణ మృతి పార్టీకి తీరనిలోటని పలువురు విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పెదబాబు, రాఖీ శ్రీను, కనిశెట్టి నగేష్, పడాల అప్పలనాయుడు, పడాల వెంకటరాజు, బొడ్డేడ ఆదినారాయణ, మజ్జి విశ్వనాథ్, అలమండ సూర్యారావు, కోర్నిదేముడు, రొబ్బా మహేష్, జవ్వాది వరహాలు, మానేపల్లి రామకృష్ణ, పల్లేల రాము, వీర్ని సురేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



నయన్ లైఫ్‌లో ఆరుగురు

ఆడ పిల్ల పుడితే తప్పేంటి? పైగా నల్లగా పుడితే నేరమా? అసలు ఆడపిల్ల జీవితంలో కష్టంనష్టం గురించి ఆలోచించే మానవత్వం నీలో లేదా? 21వ శాతబ్ధంలో ఉన్నాం.. ప్రపంచం ఇంత ముందుకు వెళ్లినా గతం ఒక పీడకలలానే వెంటాడుతోంది. ఇప్పటికీ ఆడపిల్ల పుడుతోంది అంటే గొంతు నులిమే లోకం మనది. ఓవైపు అమ్మాయిల శాతం అబ్బాయిల శాతంతో పోలిస్తే గణనీయంగా తగ్గిపోయిందని సర్వేలు చెబుతున్నాయి. పెళ్లికి పిల్ల దొరక్క నానా తంటాలు పడుతున్నారు బ్రహ్మచారులు. అయితే ఇలాంటి సన్నివేశంలో అమ్మాయిలపై పెరుగుతున్న ఆకృత్యాల్ని స్పర్శిస్తూ ఒక పల్లె వాతావరణంలో జరిగిన కథను ఎంచుకుని ఫ్లాష్ బ్యాక్స్ బ్యాక్ డ్రాప్ తో తీసిన సినిమా ఐరా. ఈ సంగతిని తాజాగా రిలీజ్ చేసిన ఐరా టీజర్ చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రంలో తలైవి నయనతార ద్విపాత్రాభినయం చేయడం మరో హైలైట్. ఐరా టీజర్ ఆద్యంతం ఎంతో గ్రిప్పింగ్ గా కనిపిస్తోంది. ట్రైలర్ లో సస్పెన్స్ థ్రిల్ మైమరిపిస్తోంది. ఇక నల్లమ్మాయ్ తెల్లమ్మాయ్ గా నయన్ ఇస్తున్న ట్విస్టులు మామూలుగా లేవు. రెండు కాలాల్లో కథ సాగుతోంది. ఇక ఆ పల్లె పట్టు పడతి జీవితంలో ఆరుగురు ఎవరు? అన్నది సస్పెన్స్ గా ఉంచారు. నాకే తెలియని ఎవరో ఆరుగురు నా తలరాతను తలకిందులుగా రాశారు..! అందరికీ సంతోషంగా బతకడం ఓ కల. కానీ జీవితంలో సంతోషం అంటే ఏంటో తెలియని నాకు బతకడమే ఓ కల!! అంటూ ఆడపిల్ల కష్టాన్ని నయన్ గొంతులో వినిపించారు. శత్రువులపై ప్రతీకారం సస్పెన్స్ ఎలిమెంట్ ఆకట్టుకుంటోంది.

నీతూ నిగనిగలు

సౌత్ టు నార్త్ నీతూ చంద్ర కెరీర్ గురించి తెలిసిందే. తమిళం తెలుగు హిందీ చిత్రాల్లో నటించింది. విష్ణు గోదావరి సత్యమేవ జయతే వంటి తెలుగు చిత్రాల్లో నాయికగా నటించింది. కమ్ముల గోదావరి చిత్రంతో తెలుగు నాటా ఫేమస్ అయ్యింది ఈ అమ్మడు. అక్కినేని కాంపౌండ్ మనం చిత్రంలోనూ అతిథి పాత్రలో తళుక్కుమంది. అయితే టాలీవుడ్ లో మాత్రం ఈ అమ్మడు ఆశించినంత పెద్ద స్థాయికి ఎదగలేకపోయింది. అటు తమిళం హిందీ వరకూ పలు క్రేజీ ప్రాజెక్టుల్లోనూ నటించింది. ఇకపోతే నీతూ చంద్ర కెరీర్ ఇటీవల పూర్తిగా జీరో అయిపోయింది. ఇటు టాలీవుడ్ లో కానీ అటు తమిళంలో కానీ అస్సలు సినిమాలే లేకపోవడంతో ఖాళీగా ఉంటున్న ఈ భామ బాగా వెయిట్ పెరిగి కనిపిస్తోంది. లేటెస్ట్ ఫోటోషూట్ లో నీతూ గరంగరంగా కనిపించినా బొద్దుతనం మాత్రం దాచలేకపోయింది. ఇతర నాయికల్లానే ఈ అమ్మడు కూడా సామాజిక మాధ్యమాల్లో నిరంతరం ఫోటోషూట్లతో టచ్ లో ఉంటున్నా మునుపటి క్రేజు మాత్రం ఇప్పుడు లేనేలేదు. అందుకేనేమో తిరిగి కెరీర్ ని స్ట్రీమ్ లైన్ చేసేందుకు ఇలా వేడెక్కించే ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. 2019లో ప్రవేశిస్తున్న వేళ కొత్త సంవత్సర వేడుకల్ని కుటుంబ సభ్యులతో సెలబ్రేట్ చేసుకున్న నీతూ మునుముందు కెరీర్ పరంగా కొత్త ప్రణాళికలు రచిస్తోందట. అలాగే తనవంతుగా సామాజిక బాధ్యతగా టొబాకో ఫ్రీ ప్రపంచాన్ని చూడాలనుకుంటున్నానని ప్రచారం చేస్తోంది. ఇప్పటికే అందుకు సంబంధించి వాణిజ్య ప్రకటనలోనూ నటించింది. ఇక తాజా ఫోటోషూట్ తో మరోసారి హాట్ గా చర్చల్లోకొచ్చింది.



బ్యూటీ బజార్ పాలు



వివాదాలతో నిరంతరం వేడెక్కించించే ముంబై బ్యూటీ రాధికా ఆప్టే. మనసులో ఏం ఉన్నా దాచుకోవడానికి ఇష్టపడని ఈ హాటీ గత ఏడాది పలు వివాదాలతో అంటకాగింది. పురుషాధిక్య ప్రపంచంలో తనకు జరిగిన అన్యాయాల గురించి పలు వేదికలపై నిరభ్యంతరంగా మాట్లాడింది. మీటూ ఉద్యమంలో పలువురు అబలలకు సపోర్టుని అందించి హాట్ టాపిక్ అయ్యింది. వీలున్నప్పుడు తన వ్యతిరేకుల పైనా విరుచుకుపడే ఈ భామ క్వీన్ కంగనకు వారసురాలిగానూ పేరు తెచ్చుకుంది. అదంతా అటుంచితే రాధిక ఆప్టే లస్ట్ స్టోరీస్(2018) లఘు చిత్రంలో వేడెక్కించే పెర్ఫామెన్స్ ఇప్పటికీ కుర్ర కారులో హాట్ టాపిక్. లఘు చిత్రాలతో వెబ్ సిరీస్ లతో వేడి పెంచుతూ నిరంతరం నెటిజనులకు టచ్ లో ఉంటో ంది. అప్పుడప్పుడు ఫోటో షూట్లు తనని లైమ్ లైట్ లో ఉంచుతున్నాయి. భారీ చిత్రాల్లో అవకాశాలు లేకపోయినా మధ్యస్త బడ్జెట్లతో తెరకెక్కే చిత్రాలకు రాధిక ఒక ఆప్షన్ గా వెలుగొందుతోంది. వేర్ ఈజ్ రాధిక ఆప్టే? అంటూ ఈ భామపై కొత్త సంవత్సరం వేడుకల వేళ ఓ హాట్ డిబేట్ కూడా ఆన్ లైన్ లో రన్ అయ్యింది. తాజాగా బజార్ మ్యాగజైన్ కవర్ పేజీపై కనిపించి వేడి పెంచింది. బ్లాక్ టాప్ నాచురంగు బాటమ్ పరికిణీలో ఈ బ్యూటీ అందాల ఎలివేషన్ హాట్ టాపిక్. రాధికలో సెక్సప్పీల్ ఏమాత్రం తగ్గలేదని ఈ కొత్త లుక్ చెబుతోంది. ప్రస్తుతం ఈ కవర్ ఫోటో వేగంగా వైరల్ అయిపోతోంది. ఇక కొత్త సంవత్సరంలో రాధిక ప్లాన్స్ ఎలా ఉన్నాయి? అంటే కెరీర్ పరంగా చూస్తే బొంబార్డియాన్ చైత్రమ్ పసుతాడి 2 (తమిళం) ది వెడ్డింగ్ గెస్ట్ వంటి చిత్రాలు ఆన్ సెట్స్ ఉన్నాయి. ది ఆశ్రమ్ అనే ఆంగ్ల చిత్రంలోనూ రాధిక ఆప్టే నటిస్తోంది. ఇవన్నీ రిలీజ్ లకు రావాల్సి ఉందింకా.

2019లో టాప్ 25 బయోపిక్స్



2018 ఆద్యంతం బయోపిక్ లు వేడెక్కించాయి. కొన్ని రిలీజై హిట్లు సాధిస్తే - మరికొన్ని ఆన్ సెట్స్ ఉన్నాయి. మరికొన్ని ప్రీప్రొడక్షన్ దశలోనే ఉన్నాయి. కొన్ని ఈనెలలో రిలీజవుతున్నాయి. వీటన్నిటి ప్రచారం ఓ రేంజులో హోరెత్తుతోంది. ఇక 2019లో ఏకంగా 25 బయోపిక్ లు క్యూలైన్ లో ఉన్నాయి. జాతీయ స్థాయిలో ఇవన్నీ ఈ ఏడాది ఆద్యంతం వేడెక్కించబోతున్నాయి. ఎన్టీఆర్ జీవితకథ ఆధారంగా తెరకెక్కిన కథానాయకుడు జనవరి 9న మహానాయకుడు ఫిబ్రవరి 7న రిలీజవుతున్నాయి. వైయస్సార్ జీవితకథ ఆధారంగా తెరకెక్కిన యాత్ర చిత్రం ఫిబ్రవరి 8న రిలీజవుతోంది. ఇవేగాక సౌత్లో మరో అరడజను బయోపిక్ ల గురించి ప్రముఖంగా వినిపిస్తోంది. బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపిచంద్ జీవితకథతో సుధీర్ బాబు టైటిల్ పాత్రలో ప్రవీణ్ సత్తారు ఓ బయోపిక్ ని రూపొందిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగులో కత్తి వీరుడు కాంతారావు జీవితంపై రాకుమారుడు అనే సినిమా తెరకెక్కుతోంది. పీసీ ఆదిత్య ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే దాసరి బయోపిక్ ఈ ఏడాది సెట్స్ పైకి వెళుతుందని తెలుస్తోంది. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి అమ్మ జయలలిత జీవితంపై నిత్యామీనన్ టైటిల్ పాత్రలో ది ఐరన్ లేడి ఫిబ్రవరిలో ప్రారంభం కానుంది. ప్రియదర్శిని ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. తమిళంలో ఎంజీఆర్ బయోపిక్ సెట్స్ పై ఉంది. బ్యాడ్మింటన్ క్రీడాకారిణి ఒలింపిక్ క్వీన్ పివి సింధు జీవితకథలో దీపిక పదుకొనే నటించే అవకాశం ఉంది. సోనూ సూద్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. బ్యాడ్మింటన్ క్వీన్ తెలుగమ్మాయి సైనా నెహ్వాల్ జీవితకథ ఆధారంగా శ్రద్ధా కపూర్ టైటిల్ పాత్రలో ఓ బయోపిక్ తెరకెక్కుతోంది. ఈనెల 25న రెండు బయోపిక్ లు రిలీజవుతున్నాయి. కంగన ప్రధాన పాత్రలో మణికర్ణిక - ది క్వీన్ ఆఫ్ ఝాన్సీ నవాజుద్దీన్ సిద్ధిఖీ టైటిల్ పాత్రలో థాక్రే ఒకేరోజు రిలీజవుతున్నాయి.

మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధినాయకుడు బాల్ థాక్రే జీవితకథ ఆధారంగా రూపొందిన థాక్రే వివాదాల గురించి చర్చ సాగుతోంది. అలాగే గణితశాస్త్రజ్ఞుడు ఆనంద్ కుమార్ జీవితం ఆధారంగా.. హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కిన సూపర్ 30 ఈ ఏడాది రిలీజ్ కానుంది. అక్షయ్ కుమార్ టైటిల్ పాత్రలో హవీల్దార్ ఇషార్ సింగ్ బయోపిక్ కేసరి సెట్స్ పై ఉంది. బ్యాటిల్ ఆఫ్ సరాగరిపై చిత్రమిది. అజయ్ దేవగన్ ప్రధానపాత్రలో ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆస్థానంలో మరాఠా కమాండర్ తానాజీ జీవితకథను తానాజీ పేరుతోనే రూపొందిస్తున్నారు. మల్లూవుడ్ శృంగార తార షకీలా జీవితకథ ఆధారంగా రిచా చద్దా టైటిల్ పాత్రలో ఇంద్రజిత్ లంకేష్ తెరకెక్కిస్తున్న బయోపిక్ ఇప్పటికే హాట్ టాపిక్ అయ్యింది. రణవీర్ సింగ్ టైటిల్ పాత్రలో కపిల్ దేవ్ జీవితకథతో తెరకెక్కుతున్న 83 సెట్స్ పై ఉంది. అలాగే పానిపట్ యుద్ధం బ్యాక్ డ్రాప్ లో పానిపట్ తెరకెక్కుతోంది. అర్జున్ కపూర్ సంజయ్ దత్ ప్రధానపాత్రల్లో అశుతోష్ గోవారికర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. టీ సిరీస్ గుల్షన్ కుమార్ లైఫ్ పై మొఘల్ సెట్స్ పైకి వెళ్లనుంది. అమీర్ -సల్మాన్ ఎవరు నటిస్తారు అన్నదానిపై కన్ఫర్మేషన్ రావాల్సి ఉంది. ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్ షూటర్ అభినవ్ బింద్రా జీవితకథతో తెరకెక్కే బయోపిక్ కి కన్నన్ అయ్యర్ దర్శకుడు. తండ్రి కొడుకులు అనీల్ కపూర్- హర్షవర్ధన్ కపూర్ (టైటల్ పాత్ర) నటించనున్నారు. క్రీడాకారుడు రుద్రాక్ష జేన జీవితం ఆధారంగా- అభయ్ డియోల్ టైటిల్ పాత్రలో జంగిల్ క్రై అనే చిత్రం తెరకెక్కనుంది.

హాకీ ఆటగాడు ధ్యాన్ చంద్ జీవితం ఆధారంగా ధ్యాన్ చంద్ చిత్రాన్ని పూజా శెట్టి ప్రకటించారు. వరుణ్ ధావన్ టైటిల్ పాత్రలో నటించే ఈ సినిమాకి కరణ్ జోహార్ సహనిర్మాత. ఐఏఎఫ్ పైలెట్ గుంజన్ సక్సేనా జీవితకథ ఆధారంగా జాన్వీ కపూర్ ప్రధాన పాత్రలో ధర్మ ప్రొడక్షన్స్ ఓ భారీ చిత్రం తెరకెక్కించనుంది. మహిళల టీమిండియా కెప్టెన్ మిథాలీ రాజ్ పాత్రలో తాప్సీ లేదా పీసీ నటిస్తారని తెలుస్తోంది. స్పేస్ లో ప్రయాణించిన తొలి సైంటిస్ట్ రాకేశ్ శర్మ జీవితకథ ఆధారంగా తెరకెక్కనున్న సారే జహాసె అచ్చా చిత్రం గురించి వాడి వేడిగా చర్చ సాగుతోంది. రాకేష్ శర్మ పాత్రలో కింగ్ ఖాన్ షారూక్ నటించనున్నారు. ఈ ఏడాది టాప్ 25 బయోపిక్ల జాబితా ఇదీ.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909**